


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com




visit us @ http://epaper.suryaa.com

సంపుటి 17 | సంచిక 277

శుక్రవారం | 6 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

**అనుగ్రహం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం శుద్ధ తదియ ఉ.11.54, హస్త ఉ. 7.54, వర్జ్యం సా.4.45 నుంచి 6.31 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.13 నుంచి 9.05 వరకు, తిరిగి మ.12.32 నుంచి 1.24 వరకు




## టెక్నాలజీ పెరుగుతోంది

- ఎన్నికల ముందు డిక్లరేషన్‌లో చెప్పినట్టే ఏఐకి మొదటి ప్రాధాన్యత
- రైల్ ఇంజిన్- ఫోటో కెమెరా మొదలు కొని ఇప్పుడు ఏఐకి వచ్చాము
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అందరికి అవకాశం ఇస్తున్నాం
- గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎన్నికల ముందు డిక్లరేషన్‌లో చెప్పినట్టే ఏఐకి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజుల పాటు జరుగనుంది. ముఖ్యమంత్రి రేవంతడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ సదస్సును ప్రారంభించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. గ్లోబల్ సమ్మిట్‌లో ఏఐ రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సదస్సులో సీఎం మాట్లాడుతూ ఐటీ రంగంలో ప్రపంచంలోని ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



2 లో

## భారత్ లోనూ 'సింగపూర్'లు సృష్టిస్తాం






6 లో

- అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ మోడల్
- సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో మోడీ చర్చలు
- కేవలం భాగస్వామ్య దేశం కాదు..
- లక్ష్యాల సాధనకు సహకరించుకోవడం ఆనందంగా ఉంది: మోడీ

అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ నమూనా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ కూడా స్వయంగా అనేక 'సింగపూర్'లను సృష్టించాలనుకుంటోందన్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్తో చర్చలు జరిపారు. ఇది కేవలం ఇది భాగస్వామ్య దేశం కాదని.. అభివృద్ధి చెందుతోన్న దేశాలకు సింగపూర్ ఓ స్ఫూర్తి అని అభివర్ణించారు.



5 లో

## మరోసారి నష్టాల్లో సూచీలు

- సెన్సెక్స్ 151 పాయింట్లు,
- నిఫ్టీ 53 పాయింట్లు చొప్పున నష్టం



6 లో

## పోలీసులే కొంతమంది అవినీతికి పాల్పడుతున్నారు

- కొంతమంది పోలీసులు నేరాల్లో భాగమయ్యారు
- మరికొంత మంది రాజకీయాలు చేస్తున్నారు
- పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు
- బెంగాల్ గవర్నర్ ఆనందబోస్ ఆరోపణ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## భారీ ఎన్‌కౌంటర్

- మన్యంలో కాల్పుల మోత
- మావోయిస్టు, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు
- ఆరుగురు మావోలు హతం
- ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు

మండలంలోని రఘునాథపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు పోలీసులకు మధ్య గురువారం తెల్లవారుజామున ఎదురు కాల్పులు జరిగాయి. మావోయిస్టుల దళసంచారం గురించి సమాచారం తెలుసుకున్న తెలంగాణ గ్రేహౌండ్స్ దళాలు చేపట్టిన గాలింపు చర్యలలో మావోయిస్టు దళం ఎదురుపడింది.దీంతో తెలంగాణ గ్రేహౌండ్స్ దళాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. అయితే ఇందులో ఒక దళ కమాండర్ కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఎదురు కాల్పులలో ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులకు గాయాలైనట్టుగా చెబుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అక్కడ పరిస్థితిని దగ్గరుండి మరీ పర్యవేక్షించారు.



2 లో

## అగ్నివీర్ సైనికులకు కేంద్రం శుభవార్త

- అగ్నిపథ్‌లో మార్పుల దిశగా కేంద్రం యోచన
- 2022 జూన్‌లో అగ్నిపథ్ పథకాన్నిప్రారంభించిన కేంద్రం
- మార్పులపై కసరత్తు
- కొత్త ప్రతిపాదనలు కేంద్రానికి పంపిన సైన్యం

కొన్ని నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ ఉత్తరాదిన చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ స్కీమ్పై అప్పట్లో పెద్దఎత్తున...



6 లో

## అంతా ఇంతే!




ఇలాగే ఉచితాలు ఇచ్చుకుంటూ పోతే అప్పులు చేయాల్సివస్తుందేమో

## పార్టీ దిశగా బీసీల అడుగులు

- దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచిపోయినా ..రాజ్యాధికారంలో వాటా కరువు
- దేశంలో 70 కోట్లకు పైగా ఉన్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేదు
- పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం లేదు
- దేశ ప్రధాని బీసీ అయినా..బీసీలకు ఒరిగిందేమీ లేదు
- రాజకీయ పార్టీలు, ఇప్పటికీ ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయని బీసీల ఆగ్రహం రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలని తీర్మానం
- కృష్ణయ్య నేతృత్వంలో పార్టీ ఏర్పాటుకు బీసీ సంఘాల డిమాండ్



7 లో

## ఖైరతాబాద్ గణేశునికి 75 అడుగుల కండువా



3 లో

## బాధితురాలికి కార్పొరేట్ వైద్యం అందించాలి

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- దోషులకు మద్దతు పలుకుతున్న స్థానిక డీఎస్పీని సస్పెండ్ చేయాలి
- గిరిజన ప్రాంతంలో చట్ట వ్యతిరేకంగా నివసిస్తున్న ముస్లింలను ఖాళీ చేయించాలి
- రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పాలి
- గిరిజన మహిళలపై దాడిని ఖండిస్తూ.. మానవహక్కులు, మహిళా సంఘాలు స్పందించాలి

3 లో



సూర్య
హైదరాబాద్
శుక్రవారం
6 సెప్టెంబర్ 2024



# నేడు వరద బాధిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రుల పర్యటన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో వరద కారణంగా ముంపు ప్రాంతాలను కేంద్ర మంత్రులు శుక్రవారం పర్యటిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాచం వెంకటేశ్వర్లు ప్రకటనలు తెలిపారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తేది 6, సెప్టెంబరు ,2024న ఉదయం 9 గంటలకు ఖమ్మం జిల్లాలో కేంద్ర ప్రభుత్వం తరవున వరద బాధిత ప్రాంతాలలో పర్యటిస్తారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను సందర్శించడానికి రెండు బృఎందాలను ఏర్పాటు చేసిన రెండు బృఎందాలు 6 సెప్టెంబర్ 2024న వరద బాధిత ప్రాంతాలలో పర్యటిస్తాయి.
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృ ఎత్వంలో ఉదయం 9 గంటలకు ఖమ్మం , సాయంత్రం 4గంటలకు కోదాడ ప్రాంతాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు శ్రీ సంకినేని వెంకటేశ్వరరావు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి తదితరులు పర్యటిస్తారు. జాతీయ కార్యవర్గ సభ్యులు పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నేతృఎత్వంలో , ఉదయం 10 గంటలకు ములుగులో తర్వాత మహబూబాబాద్ ప్రాంతాలలో బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, శాసనసభ్యులు రామారావు పాటిల్ తదితరులు పర్యటిస్తారు.



# టెక్నాలజీ పెరుగుతుతోంది

● ఎన్నికల ముందు డిక్లరేషన్‌లో చెప్పినట్టే ఏఐకి మొదటి ప్రాధాన్యత
● రైల్ ఇంజిన్- ఫోటో కెమెరా మొదలు కొని ఇప్పుడు ఏఐకి వచ్చాము ● తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అందరికి అవకాశం ఇస్తున్నాం ● గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజల పాటు జరుగనుంది. ముఖ్యమంత్రి రేవంతడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు ఈ సదస్సును ప్రారంభించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. గ్లోబల్ సమ్మిట్ లో ఏఐ రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సదస్సులో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగంలో ప్రపంచంలోని ప్రతి ఒక్కరి దృఎష్టిని ఆకర్షించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్లో నిర్మించనున్న నాలుగో నగరంలో 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్టాత్మకంగా ఏఐ సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైల్ ఇంజిన్, ఫోటో కెమెరా మొదలు కొని ఇప్పుడు ఏఐ కి వచ్చామన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోందన్నారు. ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఏఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇతర పరిజ్ఞానం కి చెందిన వారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అందరికి అవకాశం ఇస్తున్నామని తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదన్నారు. మొదటి రైలు, ఇంజిన్ ఆవిష్కరణ తరువాత ప్రపంచం పూర్తిగా మారిందన్నారు. విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయిందన్నారు. ఇదే క్రమంలో కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్ ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ చూడటం మన తరం చేసుకున్న అదృఎష్టం అన్నారు. ఇవాళ ప్రపంచ సాంకేతికరంగంలో వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొంత భయం నెలకొంటుందని తెలిపారు. అది మన జీవితాన్ని ఎలా మెరుగుపరుస్తుంది.. అదే సమయంలో ఉద్యోగాలు పోతాయా భయం ఉండటం సహజం అన్నారు. దేశ చరిత్రను పరిశీలిస్తే.. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయామని తెలిపారు. భారతదేశ భవిష్యత్తు గురించి మనం ఆలోచిస్తే.. హైదరాబాద్ సిటీలా మరీ సిటీ పరిశ్రమల ఏర్పాటుకు సంపూర్ణంగా సిద్ధంగా లేదు. ఇందుకు సంబంధించిన సవాళ్ళను స్వీకరించడమే కాదు భవిష్యత్తును సృఎష్టిస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై మా చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం చాలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ రంగంలో మన భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనుకుంటున్నామన్నారు. తెలంగాణ ఏఐమిషన్, లేదా నాస్కామ్ భాగస్వామ్యంతో టీ-ఏఐఎం తెలంగాణలో ఏఐ ఫ్రేమ్వర్క్ను అమలు చేయడంలో మాకు సహకరిస్తాయన్నారు. ఇండస్ట్రీ నిపుణులతో కలిసి ఆవిష్కరణలను ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. హైదరాబాద్ ను ఏఐ హబ్ గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సు నిదర్శనం అన్నారు. సిటీ ఆఫ్ ది ఫ్యూచర్కి మీ అందరికి స్వాగతం అన్నారు. మనమందరం కలిసి ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప ఏఐ హబ్ గా తీర్చిదిద్దే సంకల్పంతో మీరంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణలో ఐదురోజులు
# భారీ వర్షాలు

● బంగాళాఖాతంలో అల్పపీడనం ● హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని తెలిపింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్గఢ్, రోహ్తక్, ఒరై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని తెలిపింది. తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్టు జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరువులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది.

# నీటమునిగిన పాలమూరు ప్రాజెక్టు పంప్‌హౌస్

● అధికారుల నిర్లక్ష్యం భారీ మూల్యం ● సందర్శించిన మంత్రి ఎమ్మెల్యేలు



నార్కర్నూల్ ప్రతినిధి,మేజర్న్యూస్ : గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మూడవ లిఫ్ట్ అయిన వెంకటాద్రి రిజర్వాయర్ పంప్‌హౌస్‌లో మోటర్లు ప్రాజెక్టు ప్రారంభించకముందే బురద కొట్టుకు పోయాయి. భారీ తుఫాను హెచ్చరికలు ఉన్నా ఎరతెరిపిలేని వానలు కురుస్తూ అతలాకుతలం చేస్తున్నా ప్రాజెక్టు పంప్‌హౌస్ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ముప్పు రాకుండా చూడడంలో సంబంధిత కంట్రాక్టర్‌తోపాటు అధికారులు సైతం విఫలమయ్యారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వట్టెం వెంకటాద్రి రిజర్వాయర్‌లో పంపులు నీటమునిగిన విషయం గోప్యంగా ఉంచినప్పటికి అది వెలుగు చూసింది. విషయం తెల్సిన జర్నలిస్టులు అక్కడికి వెల్లేందుకు సెక్యూరిటీ అనుమ తించలేదు.

వెంకటాద్రి రిజర్వాయర్ పంప్‌హౌస్‌లో 2437కోట్ల వ్యయంతో మెటర్లు బిగించారు. ప్రస్తుతం ఆమోటర్లు బురదనీటిలో మునిగిపోవడంతో వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారాయి. ప్రస్తుతం పంప్ హౌస్‌నుండి నీటిని తోడి వేసిన తర్వాత మోట్లును విప్పి వాటిని డ్రైచేసి తగిన మరమ్మత్తులు చేపట్టిన తర్వాతే వాటిని రన్ చేయాల్సి ఉంటుందని చెపుతున్నారు. ఐతే ఇంతచేసినా వాటి నాణ్యతలో కొంత మేర తగ్గుదల ఉండనున్నట్లు కూడా చెపుతున్నారు.

వరద నీరు వచ్చిందిలా పాలమూరు రంగారెడ్డి టన్నల్ తవకాలకు సంబందించి శ్రీపురం వద్ద మట్టిని బయటకు తీసుకు వచ్చేందుకు ఓ టన్నల్ తవ్వారు. టన్నల్ తవ్వకాల్లో వచ్చిన మట్టిని ప్రణాళికా బద్దంగా పోయడంలో అదికారులు విఫలమయినట్లు తెలుస్తుంది. నాగనూల్ చెర్వులోకి తూడుకుర్తి చెర్వుతోపాటు వరదనీరుకూడా బారీగా వస్తుంది.ఆ వరదనీరు చెర్వులోకి స్వేచ్ఛగా వెల్లకుండా అడ్డంగాపోయడం వల్ల నీరు టన్నల్‌లోకి వచ్చినట్లు చెపుతున్నారు.దీనికి తోడు భారీ వర్షంతో కెఎల్ఐ కాల్వకూడా తెగినీరు టన్నల్ వైపు రావడం ఆనీరంతా సర్జిపూల్ ద్వారా పంప్‌హౌజ్‌లోకి వచ్చి మోటర్లు నీటమునిగినట్లు తెల్సింది.

నేతల సందర్శన
వెంకటాద్రి రిజర్వాయర్ పంప్ హౌస్‌లోకి నీరు చేరి మోటర్లు బురదలో మునిగిపోయినట్లు తెలియగానే రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఘటనా స్థలికి వెల్లి విషయం ఆరాతీసారు.ఇక బుధవారం శ్రీపురం వద్ద టన్నలత్‌పాటు రిజర్వాయర్ వద్దగల పంప్ హౌస్‌ను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డిలు వెల్లారు. టన్నల్‌లోకి నీరు ప్రవేశించడం మోటర్లు బురదనీటిలో మునిగిపోవడంపై వివరాలు తెల్సుకున్నారు. దీనికి కారణాలపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని త్వరితగతిని బురదనీటిని తోడివేసి మొటర్లను వెలికి తీసేందుకు చర్యలు వేగవంతం చేయాలని కూడా నేతలు ఆదేశించారు. ఆడిట్‌టన్నల్‌ను ఇఎన్‌సి అనిల్‌కుమార్, ముఖ్య సలహాదారు పెంటారెడ్డి ,ఎస్ఇ సత్యనారాయణరెడ్డిలు పాల్గొన్నారు.



## రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం వల్లే
# జైనూర్ లాంటి ఘటనలు : కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హోం మంత్రి లేకపోవడం వల్లే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, జైనూర్ లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు జైనూర్ ఘటనపై కేటీఆర్ ట్వీట్ చేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఒక ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచారయత్నం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృఎష్టకరం. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులువుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గం. ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని ముందస్తు సమాచారం ఉన్నా వాటిని నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని కేటీఆర్ మండిపడ్డారు. జైనూర్లో తక్షణమే శాంతి నెలకొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలి. అల్లర్లలో ఇళ్లు, షాపులు కోల్పోయినవారికి సాయంగా నిలవాలి. పూర్తి స్థాయి హోం మంత్రి లేకుండానే తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని నడపడం వల్లనే తరచూ ఇటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.



# అంగన్వాడీ ఉపాధ్యాయులకు సన్మానం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:చిన్నారులకు ఊహ తెలిసి తెలియని వయస్సులోనే వాళ్లకు ఆటపాటలు నేర్పిస్తూ, వాళ్ళ సంరక్షణను అనుక్షణం పరిరక్షిస్తున్న అంగన్వాడీ ఉపాధ్యాయులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి, మెమోటోలు, ప్రశంస పత్రాలను అందించాము. ఈ సందర్భంగా అంగన్వాడీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి వేతనాలు తక్కువగా ఉన్నా చిన్నారులను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నాము. అయినా మా సేవలను ఏ ప్రభుత్వం కూడా గుర్తించలేదు సరైన గుర్తింపు రాలేదు. మొట్టమొదటిసారిగా అంగన్వాడీ ఉపాధ్యాయులు కూడా ఉపాధ్యాయులే అని స్కై ఫౌండేషన్ గుర్తించి సన్మానం చేయడం మాకు మదురమైన అనుభూతిని మిగిలించింది అని తెలువుతూ స్కై ఫౌండేషన్ కు కృఎతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో అవార్డు గ్రహీతలు దణ్ణమ్మా, నర్సవ్వ, ధనలక్ష్మి, బాలసరస్వతి, అంజనకుమారి, ప్రమీల, ప్రతిభ, మంజులత, సావిత్రి, విజయరాణి, రుత్త, జీవనేశ్వరి, సరితా, అనురాధ, ఈశ్వరమ్మ, వి. రమ, శీలాబాయి, నాగమణి, అంజమ్మ, ఎం. అనిత ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవ సభ్యులు ఇఫ్రాన్, అఖిల్ పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ప్రైవేటు ఉపాధ్యాయుల
# సంక్షేమ సంఘం బిల్లు ప్రవేశపెట్టాలి
### ప్లాస్మా మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఉపాధ్యాయులకు 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా, అదేవిధంగా మరో 10 లక్షల రూపాయల జీవిత భీమాని ప్రభుత్వము అందించాలని తెలియజేయడమైనది.ఈ విషయాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో, లోక్ సభలో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్రతను కల్పించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో పెట్టి ఆమోదాన్ని తెలపాలని కోరడమైనది. ఇకమీదటైనా ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులను కూడా అక్కున చేర్చుకొని ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా వారిని గౌరవించాలని సమున్నత తో స్థానం ఇవ్వాలని ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా వారిని పత్రిక ముఖంగా కోరారు. దేశానికి అత్యుత్తమమైన మానవ వనరులను అందిస్తున్న బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఆదుకోకపోతే రేపటి రోజున మేధావులని కోల్పోవాల్సినటువంటి పరిస్థితి మన దేశానికి వస్తుంది. సాధారణమైన ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి భారతదేశ ప్రథమ పౌరుడిగా రాష్ట్రపతిగా ఎదిగిన మహా మనిషి మన సర్వేపల్లి రాధాకృఎష్ణన్ అని పేర్కొన్నారు.
ఆయన జన్మదినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం దేశ వ్యాపంగా ఉపాధ్యాయ దినోత్సవంగా జరువుకుంటున్నాం.ఢిల్లీకి రాజైనా ఓ తల్లికి కొడుకే, ఓ గురువుకి శిష్యుడే.ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే ఎవరు, ఏ రంగంలో ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న అది తల్లితండ్రుల, గురువుల ఆశీర్వాద ఫలమే.పూర్వం రాజవుతలు సైతం గురుకులాలకి వెళ్ళి గురువులకి సపర్యలు చేస్తూ విద్యాభ్యాసం గావించేవారు. రాజులు కూడా గురువులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించే వారు. నేడు విద్యారంగం ప్రభుత్వ, ప్రవేట్ అని రెండు విభాగాలుగా విభిజించబడింది. ప్రభుత్వ ఉపాధ్యాయులకు లక్షలో జీతాలు, సకల సదుపాయాలు, సర్వ సౌకర్యాలు, ఆరోగ్య భీమా, జీవిత భీమా, పదవీవిరమణ తరవాత వేలల్లో పెన్షన్లు ఇలా ఒకటేమిటి సర్వ సదుపాయాలు వారికి ప్రభుత్వం స్వయంగా కలిపిస్తుంది.ఇది తప్పు అని మేము అనడం లేదు.ఇలా అన్ని సౌకర్యాలు పొందుతున్న ఈ ప్రభుత్వ ఉపాధ్యాయల దగ్గర చుదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య 40% లోపే.కాబట్టి 60% పైబడిన మేధావులని దేశానికి అందిస్తున్న బడ్జెట్ ప్రైవేట్ ఉపాధ్యాయులని కాపాడమని మరొక్కసారి పత్రిక ముఖంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మన్యంలో కాల్పుల మోత

● మావోయిస్టు, పోలిసుల మధ్య ఎదురుకాల్పులు...
● ఆరుగురు మావోలు హతం... ● ఇద్దరు పోలీసులకు తీవ్ర గాయాలు



కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని రఘునాథపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు పోలీసులకు మధ్య గురువారం తెల్లవారుజామున ఎదురు కాల్పులు జరిగాయి. మావోయిస్టుల దళసంచారం గురించి సమాచారం తెలుసుకున్న తెలంగాణ గ్రేహౌండ్స్ దళాలు చేపట్టిన గాలింపు చర్యలలో మావోయిస్టు దళం ఎదురుపడింది.దీంతో తెలంగాణ గ్రేహౌండ్స్ దళాలకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. అయితే ఇందులో ఒక దళ కమాండర్ కూడా ఉన్నట్టు తెలుస్తుంది. ఇక ఎదురు కాల్పులలో ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులకు గాయాలైనట్టుగా చెబుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అక్కడ పరిస్థితిని దగ్గరుండి మరీ పర్యవేక్షించారు. గాయపడిన గ్రేహౌండ్స్ పోలీసులను చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు.





-ఘటనా స్థలం నుండి పోలీసు వారు స్వాధీనపరుచుకున్న సామాగ్రి
ఏ కే -47 ఆయుధాలు - 02, ఎస్ ఎల్ ఆర్ ఆయుధం - 01, 303 రైఫిల్ 1పిస్టల్ 1, దాని మ్యాగ్జిన్ తో పాటు లైవ్ రౌండ్లు,కిట్ బ్యాగులు, ఇతర సామాగ్రిని స్వాధీనపరచుకున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.
-లచ్చన్న దళానికి చెందినవారిగా గుర్తింపు ఈ ఘటనలో ఆరుగురు మహిళలతో సహా తొమ్మిది మంది మావోయిస్టులు మృతి చెందారు. వీరు పీపుల్స్ గెరిల్లా లిబరేషన్ గెరిల్లా ఆర్మీ కంపెనీ 2 సౌత్ బస్తర్ కు చెందిన వారిగా గుర్తించారు. ఇక తాజాగా జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన వారు లచ్చన్న దళానికి చెందినవారుగా సమాచారం.

# మార్పు అంటే ఇదేనా?

● రోజుకో అత్యాచారం, గంటకో అఘాయిత్యం, ఇదేనా మార్పు? ● మహిళా భద్రతకు అభయమివ్వని హస్తానికి అధికారమెందుకు ● మంత్రి సీతక్కను అడ్డగించి నిలదీసిన మహిళా మోర్చా ● బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు పోరాటం ● రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ఆసిఫాబాద్ జిల్లాకి సంబంధించిన ఆదివాసీ ఆడబిడ్డపై ఆగష్టు 31 న జరిగినట్వంటి అత్యాచారం మరియు హత్య యత్నం ను ఉద్దేశించి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ధర్నాలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పిలువునిచ్చారు. దానిలో భాగంగా గురువారం గాంధీ హాస్పిటల్ లో ఉన్న బాధిత మహిళను పరామర్శించడానికి వెళ్లిన శిల్పారెడ్డి బాధిత కుటుంబంతో మాట్లాడి వారికి అండగా ఉంటామని భరోసనిచ్చారు. మహిళ పై జరిగింది హత్యాచారమే అని కుటుంబ సభ్యులు మీడియా సాక్షిగా చెప్పినా మంత్రి సీతక్క ఈ కేసుని పక్కతోవ పట్టించే తీరును నిరసిస్తూ మహిళకి న్యాయం జరగాలని గాంధి హాస్పిటల్ ముందు బైటాయించిన శిల్పారెడ్డి గారు బాధిత మహిళా కుటుంబానికి జరిగిన అన్యాయం ని పక్కతొవ్వ పట్టించడానికి వచ్చిన మంత్రి సీతక్క ని నీలదీసి ఈ సంఘటనను అత్యాచారం హత్య యత్నం గానే చూడాలని కమ్యూనల్ ఇష్యూ గా చిత్రికరించవద్దని సూటిగా మంత్రిని హెచ్చరించారు. వెంటనే నిందితుడికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార హత్యయత్నం కేసులు పెట్టి ఉరిశిక్ష విధించి బాధిత మహిళకి న్యాయం చేకూర్చాలని లేనియెడల రాష్ట్ర మహిళా మోర్చా తరువున ముందు ముందు చెప్పట్టబోయే కార్యక్రమాలు తీవ్రంగా ఉంటాయని శిల్పారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఖైరతాబాద్ గణేశునికి 75 అడుగుల కండువా

● 75 అడుగుల జంధ్యం, 75 అడుగుల గరిక గజమాల ● వినాయక చవితి రోజున సమర్పించనున్న ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ప్రతినిధులు ● ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి, కార్యదర్శి సురేంద్రమోహన్





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: విశ్వ ఖ్యాతమైన ఖైరతాబాద్ గణేశుని ప్రతి ఏడాది విధంగానే సాంప్రదాయం, ఆచారంలో భాగంగా ఈ ఏడాది కూడా వినాయక చవితి పర్వదిన సందర్భంగా ఖైరతాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో గణనాథునికి 75 అడుగుల జంధ్యం, 76 అడుగుల కండువా, 75 అడుగుల గజమాల, సమర్పించనున్నట్లు ఖైరతాబాద్ పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రం కొండయ్య, అధ్యక్షులు కడారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఏలే స్వామి లు తెలిపారు. వినాయక చవితి శనివారం రోజున ఉదయం భారీ ఊరేగింపుతో 75 అడుగుల కండువాను 75 అడుగుల జంధ్యాన్ని 75 అడుగుల గరికమాలను దేవుళ్ళకి పట్టువస్త్రాలు సమర్పిస్తామని తెలిపారు. ఖైరతాబాద్ గణనాథునికి సమర్పించే భారీ చేనేత కండువా, జంధ్యం ను మీడియా ప్రతినిధుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వినాయక చవితి రోజున రాజ్ దూత్ హోటల్ చౌరస్తా నుండి గుర్రపు బగ్గిలో పట్టు వస్త్రాలు ఊరేగించి ఊరేగింపుతో ఉగ్గు డోలు, గుస్సాడి నృఎత్యం, కోలాటంల సాంస్కృఎతిక పరిదర్శనతో వందలాదిమంది ఖైరతాబాద్ గణేష్ భక్తుల పద్మశాలి బంధువులతో వెళ్లి జంధ్యం, కండువా, గరిక మాల సమర్పించనున్నట్లు తెలిపారు. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్, ఐఏఎస్ అధికారులు వెంకటేష్ నామాని, హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ విశ్వ ప్రసాద్, హైదరాబాద్ ట్రాఫిక్ డిసిపి రావిలాల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర మాజీ అడ్వకేట్ జనరల్ బండ శివానంద ప్రసాద్ లు పాల్గొంటారని తెలిపారు. విశిష్ట అతిథులుగా కొండా లక్ష్మన్ ఉద్యానవన విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ భోగా నీరజ ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృఎతిక శాఖ డైరెక్టర్ మామిడి హరి కృఎష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ కైరం కొండ సంతోష్ నేత, దక్షిణమత రైల్వే పిఆర్ఓ శ్రీధర్ శంకరయ్య, రేరా మెంబర్ జన్ను లక్ష్మీనారాయణ, తెలంగాణ హౌసింగ్ బోర్డ్ కార్యదర్శి బేతి రాజేశం, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, పౌర సంబంధాల శాఖ మాజీ డైరెక్టర్

## బుడమేరుకు చంద్రబాబు డబ్బులు కేటాయించినా

# జగన్ పట్టించుకోలేదు

### తెదేపా నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జనం ప్రాణాలు పోయినా నాడు హెలికాప్టర్లలో ఏరియల్ సర్వేలు చేసిన జగన్.. నేడు వికటాట్ట హాసాలతో కుట్రలు చేస్తూ విషం చిమ్ముతున్నాడని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపించారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. కష్టాల్లో ఉన్న ప్రజల కోసం అర్ధరాత్రి అపరాత్రి అనికూడా చూడకుండా శ్రమిస్తున్న వ్యక్తి చంద్రబాబు శ్రమిస్తున్నారని ఆయన తెలిపారు. కవులూరు శాంతినగర్ వద్ద యుద్ధప్రాతిపదికన బుడమేరు గండ్లు పూడ్చివేత పనులను మంత్రి నిమ్మల రామానాయుడు తో కలిసి పర్యవేక్షిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రే రంగంలో ఉంటే.. జగన్ రెడ్డి దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మొసలి కన్నీరు కారుస్తున్నాడు. కొన్ని నిమిషాలు ఓదార్పు కార్యక్రమాలు చేపట్టి.. ప్రభుత్వంపై విషం చిమ్మే ప్రయత్నం చేశాడు. ఐదు సంవత్సారాల పాలనలో వ్యవస్థలను నాశనం చేశాడు. నాడే బుడమేరు నుండి 37,555 క్యూసెక్ ల వరద నీటిని కృఎష్ణా నదికి తరలించడానికి రూ. 464 కోట్లతో చంద్రబాబు టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టారని తెలిపారు. దాదావు 150 కోట్లు ఖర్చు పెట్టారని, గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో పనులను నిలిపేశాడని తెలిపారు. ఈ ముంపుకు జగన్ నే ప్రధాన కారణం. బుడమేరు డైవర్స్ ఛానల్ పనులను ఎందుకు ఆపారో వరద బాధితులకు జగన్ రెడ్డే చెప్పాలి అని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి తప్పుడు, అహంకారపూరిత, మూర్ఖపు, రివర్స్ టెండర్ల నిర్ణయాల వలనే నేడు బుడమేరు నుండి బెజవాడ పైకి వరద పోటెత్తిందని తెలిపారు. జగన్ నిర్లక్ష్యం, తెలివితక్కువ తనం, ఆయన పిచ్చి పనుల వలనే ప్రజలకు ఇంతటి వ్యథ మిగిలింది. చంద్రబాబు ఇచ్చిన డబ్బులను ఖర్చు చేసి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. బుడమేరు వరద వలన లక్షల ఎకరాల్లో పంటలు నష్టపోవడమే కాకుండ.. లక్షలాది మంది ప్రజలు రోడ్డున పడ్డారు. అయినా ప్రజలకు సాయం చేయకపోగా విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.

# ఉగ్రరూపం దాల్చిన కొల్లేరు

● వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ● నీట మునిగిన లంక గ్రామాలు ● చుట్టూ జలమయం త్రాగడానికి చుక్క నీరు లేదు ● కలుషితమైన మంచినీటి చెరువులు - జలమయమైన రహదారులు









ఏలూరు, సూర్య బ్యూరో : ఏలూరు జిల్లా పరిధిలోని ఏలూరు రూరల్ మండలం,మండవల్లి మండలం లోని లంక గ్రామాలు కొల్లేరు వరద ప్రవాహానికి జలమయమ య్యాయి. వివరాల్లోకి వెళ్తే లంక గ్రామాలైన పెనుమాకలంక, ఇంగిలిపాకలంక,ఆనందపురం, తకెళ్ళపాడు,నుచ్చిమిల్లి వులపర్రు గ్రామాలు చుట్టూ వరద నీరు చేరింది. ఎగువ నుంచి వచ్చే వరద ప్రవాహంతో కాలువలు, రోడ్లు పూర్తిగా మునిగిపోయాయి. వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు త్రీవర ఇబ్బందులు పడుతున్నారు. చుట్టూ నీరు ఎంత ఉన్న, త్రాగడానికి చుక్క మంచి నీరు మాత్రం కరువు అయ్యింది. పక్క ఊరికి వెళ్లి మంచి నీరు తెచ్చుకుందాం అన్న రహదారులు మొత్తం నీటి తో కప్పబడ్డాయి. ఏది దారో, ఏది పంట బోదో తెలియక ప్రయాణానికి అవస్థలు పడుతున్నారు. వరద ఎంత ఎక్కువ ఉన్నప్పటికీ సొంత ఇల్లు వదిలి రావడానికి సఖ్యత చూపడం లేదు. దీంతో ప్రజలు ఈ వరద ఎప్పటికీ తగ్గుతుందో, నీటి మట్టం ఎప్పటికీ తగ్గుతుంది అని ఎదురు చూస్తున్నారు. కైకలూరు నుండి ఏలూరు వెళ్లే వాహనాలను నిలిపివేసిన అధికారులు బుడమేరు నుండి భారీగా వరద నీరు కొల్లేరు కు చేరుకోవాడంతో కైకలూరు నుండి ఏలూరు వెళ్లే రహదారి పై మూడు అడుగులు మేర ప్రవహిస్తున్న వరద నీరు బస్సు లు భారీ వాహనాలు మినహా అన్ని వాహనాలు ల ను నిలిపివేసిన అధికారులు చిన్న ఎడ్లగాడి, పెదాయెడ్లగాడి వద్ద భారీ గా రహదారి పై ప్రవహిస్తున్న వరద నీరువరద ఉధృఎతి పెరుగుతుండటంతో బయోందోళన లో కొల్లేరు లంక గ్రామాల ప్రజలు ఇప్పటికే మండవల్లి మండలం మణుగూలూరు లంక, పెనుమాకలంక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

## వరద బాధితులకు

# మంత్రి గొట్టిపాటి రూ.కోటి సాయం

● నాలుగు రోజులుగా లక్షమందికి పైగా సాయం ● ఆహార ప్యాకెట్లు, పాల ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ ● బాధితులను ఆదుకునే దిశగా దాతలు ముందుకు రావాలి : మంత్రి గొట్టిపాటి




అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరోసారి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. భారీ వరదల కారణంగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు తన వంతు సహాయం అందించారు. విజయవాడ, బాపట్ల, రేపల్లె వంటి ప్రాంతాల్లో సాయం కోసం ఎదురు చూస్తున్న వరద బాధితుల కోసం సుమారు కోటి రూపాయలకు పైగా ప్రత్యక్ష సాయాన్ని అందించారు. వరద బాధితులకు అండగా నిలబడేందుకు తొలి రోజు నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అద్దంకి నియోజకవర్గం నుంచి ఆహార ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు, పాలును అందించారు. తొలి రోజు సుమారు 40 వేలకు పైగా ఆహార ప్యాకెట్లును విజయవాడలోని సింగ్ నగర్ చుట్టు పక్కల ప్రాంతాల్లో పంపిణీ చేశారు. ప్రతీ ఒక్క ఆహార ప్యాకెట్ తో పాటు వాటర్ బాటిల్ కూడా ఉంచారు. అంతేగాక అదే రోజు మరో 25 వేల వాటర్ బాటిళ్లను బాధితుల కోసం పంపించారు. రెండో రోజూ కూడా అరవై వేల ఆహార ప్యాకెట్లను, వాటర్ బాటిళ్లను విజయవాడలోని రాజరాజేశ్వరి నగర్, సింగ్ నగర్ ప్రాంతాలతో పాటు సొంత జిల్లా బాపట్లలోని పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు పంపిణీ చేశారు. మూడవ రోజు వరదల్లో చిక్కుకున్న చిన్నపిల్లలు, వృద్ధుల కోసం 15 వేల పాల ప్యాకెట్ల, 30 వేల వాటర్ బాటిళ్లను సేకరించి విజయవాడలోని ఓల్డ్ రాజరాజేశ్వరి పేటకు పంపించారు. అంతేగాకుండా బాపట్ల జిల్లాలోని లంక గ్రామాలకు కూడా పాల ప్యాకెట్లతో పాటు వాటర్ బాటిళ్లను అందించారు. నాలుగో రోజు గొల్లపూడి, సింగ్ నగర్, వైఎస్ఆర్ కాలనీ లోని వరద బాధితులకు పాల ప్యాకెట్లతో పాటు, మంచి నీటి బాటిళ్లను అందించారు. మొత్తంగా గడిచిన నాలుగు రోజులుగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ వరద బాధితుల కోసం కోటి రూపాయిల మేర తక్షణ సాయాన్ని అందించారు. విజయవాడ, బాపట్ల లోని వివిధ ప్రాంతాల్లో వరద బాధితులకు తాను చేయదగిన సాయం అందించినట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఒకవైపు బాపట్లలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూనే తన అనుచరుల సాయంతో బాధితులకు ఎప్పటికప్పుడు ఆహారం, నీరు, పాలు అందించగలిగినట్లు పేర్కొన్నారు. వరద బాధితులకు సాయం చేసేందుకు దాతలు, కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.

# బాధితురాలికి కార్పొరేట్ వైద్యం అందించాలి

● నిందితులను కఠినంగా శిక్షించాలి ● దోషులకు మద్దతు పలుకుతున్న స్థానిక డీఎస్పిని సస్పెండ్ చేయాలి ● గిరిజన ప్రాంతంలో చట్ట వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ముస్లింలను ఖాళీ చేయించాలి ● రాష్ట్ర ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పాలి ● గిరిజన మహిళలపై దాడిని ఖండిస్తూ.. మానవహక్కులు, మహిళా సంఘాలు స్పందించాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సభ్య సమాజం విస్తు పోయేలా చోటు చేసుకున్న జైనూరు సంఘటనను విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఆసిఫాబాద్ జిల్లా జైనురులో గిరిజన మహిళ ను చంపేందుకు తీవ్రంగా ప్రయత్నించిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న గిరిజన మహిళ కు మెరుగైన వైద్యం అందించేందుకు కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించాలని డిమాండ్ చేసింది. గురువారం విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో హిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సునీత రామ్మోహన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఈ రాష్ట్రంలో గిరిజనులపై దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఓట్ల కోసం పాకులాడటం సిగ్గుచేటు అన్నారు. చట్ట వ్యతిరేకంగా గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ముస్లింలను అక్కడి నుంచి తరిమివేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంప్రదాయాలను ధ్వంసం చేస్తూ గిరిజన మహిళలపై అత్యాచారాలు చేస్తున్న దుర్మార్గులపై కఠిన శిక్షలు విధించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు చొరవ తీసుకొని ఈ విషయంపై బాధితురాలికి న్యాయం చేయాలన్నారు. అత్యాచారానికి యత్నించిన ముస్లిం యువకులను బహిరంగంగా శిక్షించాలని.. మరోసారి హిందూ మహిళల వైపు చూడకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. జైనూర్ సమీపంలో ఆటోలో ఒంటరిగా వెళ్తున్న మహిళపై అత్యాచారం చేసేటందుకు ప్రయత్నించడంతో.. ప్రతిఘటించిన మహిళను చంపేయాలనే కుట్రతో బండరాళ్లతో మోదడం అత్యంత ఘోరమన్నారు. మహిళా చనిపోయిందని భావించి, ఆమెపై ఉన్న నగలను దొంగలించి వెళ్లిపోవడం అత్యంత హేయమన్నారు. అదృఎష్టవహస్తు మహిళ బతికి ఇంటికి రావడంతో విషయం వెలుగులోకి వచ్చిందని.. లేదంటే మహిళా హత్య ను రోడ్డు ప్రమాదంగా చిత్రించే కుట్ర చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి ఘోరం జరుగుతున్నప్పటికీ బాధితుల ఇల్ల పైనే దాడులు చేసి, ఇల్లను తగలబెట్టడం రాక్షసత్వానికి నిదర్శనం అన్నారు. జైనురు తగలబడుతున్నప్పటికీ స్థానిక పోలీసు యంత్రాంగం నిందితులకే వత్తాసు పలికే విధంగా వ్యవహరించాయని ఆరోపించారు. స్థానిక డిఎస్పి నీ వెంటనే సస్పెండ్ చేయాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు. హిందూ వ్యతిరేక చర్యలకు మద్దతు పలకడం ఏమాత్రం తగదని రాష్ట్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. గిరిజనులపై రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంబడే ఆ ప్రాంతం నుంచి ముస్లింలను ఖాళీ చేయించి, గిరిజన హక్కులను కాపాడాలన్నారు. గిరిజన సంస్కృఎతి సంప్రదాయాలపై జరుగుతున్న దాడులను అరికట్టి గిరిజనులను రక్షించాలని వారు డిమాండ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జగదీశ్వర్, రాష్ట్ర ప్రచార సహ ప్రముఖ్ రేగు అనిల్ పాల్గొన్నారు.

## ఖమ్మం వరద బాధితులకు రూ.1 కోటి విరాళం ఇచ్చిన బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ బండి పార్థసారథి రెడ్డి




ఖమ్మం, (సూర్య బ్యూరో): ఖమ్మంలో మున్నేరు వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయల చెక్కును హెటిరో డ్రగ్స్ అధినేత ఎంపీ బండి పార్థసారథి రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు అందజేశారు.
కోటి రూపాయలతో పాటు లక్షలాది విలువచేసే మందులు వితరణ, వారం రోజులు పాటు ఖమ్మంలోనే సేవలు అందించనున్న సింధు హాస్పిటల్ డాక్టర్లు.

# బ్రిటీష్ కాలం నుంచి వెంటాడుతున్న బుడమేరు సమస్య

### 1956లో అప్పటి ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రతిపాదనలు రూపొందించారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : బుడమేరు వాగు సమస్య ఇప్పటిది కాదు. ఎప్పుడో బ్రిటీష్ కాలం నుంచి వాగు సమస్య కొనసాగుతుందని రికార్డులు చెబుతున్నాయి. అయితే రాజకీయ పార్టీలు వాస్తవాలను తెలుసుకోకుండా ఒక పార్టీపై మరో పార్టీ విమర్శలు చేసుకుంటున్నాయి. సాగునీటి రంగ నిపుణులు, కృఎష్ణా, పశ్చిమగోదావరి రైతు సంఘాల నాయకులు మాత్రం ఈ వాగు సమస్య పరిష్కారానికి ఎప్పటి నుంచో జరుగుతున్న ప్రయత్నాలను వివరిస్తున్నారు. బుడమేరు వాగు సమస్యను పరిష్కరించాలని కృఎష్ణా, పశ్చిమగోదావరి జిల్లా రైతులు శతాబ్ద కాలంగా విజ్ఞప్తి చేస్తున్నాసమస్య పరిష్కారం కాలేదు. బ్రిటీష్ వలస పాలనలో చర్చ జరిగిన ఈ సమస్య 100 ఏళ్ల తర్వాత కూడా చాలా తక్కువ పురోగతిని సాధించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గతంలోనే బుడమేరు పథకాన్ని రూపొందించారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం తరువాత బుడమేరు వాగు వల్ల ఏర్పడిన ముంపు సమస్యను పరిష్కరించడానికి ప్రతిపాదనలు, ఆ తరువాత చర్చలు జరిగినప్పటికీ పురోగతి లేదు. కొల్లేరు ప్రాంత రైతులు బుడమేరును కృఎష్ణానదిలోకి మళ్లించాలని, రిజర్వాయర్‌ను నిర్మించి వరద ముప్పును తగ్గించాలని ఇప్పటికీ కోరుతున్నారు. 1956లో అప్పటి ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి నీటిపారుదల ప్రాజెక్టులకు రూ.50 లక్షలు కేటాయించారని, బుడమేరు డైవర్షన్ ఛానల్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే ప్రకాశం బ్యారేజీకి అనుమతి రాకముందే మళ్లింపు పనులు ప్రారంభించినా నేటికీ ప్రాజెక్టు అసంపూర్తిగానే ఉంది. ఒక శతాబ్దానికి పైగా బుడమేరు వరదల వినాశకరమైన ప్రభావాల గురించి ప్రభుత్వానికి తెలుసునని చారిత్రక రికార్డులు వెల్లడిస్తున్నాయి. జనవరి 1917లో బ్రిటీష్ ప్రభుత్వం 9,700 ఎకరాల భూమి ముంపునకు గురై, గణనీయమైన పంట నష్టం వాటిల్లిందని, రూ. 5,000 నష్టం వాటిల్లిందని అంగీకరించింది. ఏప్రిల్ 1956లో, భీమవరం సోషలిస్ట్ పార్టీ రైతుల తరఫున సంజీవరెడ్డికి రిజర్వాయర్ మరియు డైవర్షన్ ఛానల్ నిర్మించి రైతులకు మరింత నష్టం జరగకుండా చేయాలని విజ్ఞప్తి చేసింది. అనేక ప్రకటనలు మరియు పాక్షిక ప్రయత్నాలు చేసినప్పటికీ, బుడమేరు సమస్య కొనసాగుతోంది. తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో పుట్టిన ఈ వాగు కృఎష్ణా జిల్లా వెలగలేరు సమీపంలో విడిపోయి అందులో కొంత భాగం విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ (వీటీపీఎస్) వైపు వెళుతోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఛానెల్‌ని విస్తరించి దారి మళ్లించే ప్రయత్నాలు జరిగాయి, అయితే వీటీపీఎస్‌లు ఈ ప్రణాళికను వ్యతిరేకించారు. వెలగలేరు రెగ్యులేటర్‌తో వాగును నియంత్రించడం ద్వారా బుడమేరు ప్రవాహాన్ని సముద్రం వైపు మళ్లించడం మరియు ప్రకాశం బ్యారేజీ దిగువన కృఎష్ణా నదికి అనుసంధానించే బుడమేరు డైవర్షన్ ఛానల్ (గ్రా) నిర్మించడం ఒక ప్రతిపాదిత పరిష్కారం. గ్రా 10,500 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో నిర్మించబడింది, అయితే నిపుణులు దీనిని 17,500 క్యూసెక్కులకు పెంచాలని సిఫార్సు చేస్తున్నారు పోలవరం కుడికాలువ కెనాల్ డిజైన్ సామర్థ్యానికి అనుగుణంగా. అయితే, గ్రా సామర్థ్యాన్ని పెంచే ముందు, బుడమేరు వెంబడి ఉన్న ఆక్రమణలను తొలగించాల్సిన అవసరం ఉంది, ముఖ్యంగా విజయవాడ నగరంలో ఈ ఆక్రమణలను తొలగించి, ఎత్తైన వరద బ్యాంకులను నిర్మించిన తర్వాత మాత్రమే విజయవాడకు వరద ముప్పును తగ్గించవచ్చు. కానీ రాజకీయ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్నాయి. చంద్రబాబు నాయుడు నేతృఎత్వంలోని ప్రభుత్వం 2014 మరియు 2019 మధ్యన్యా ప్రాజెక్ట్ కోసం నిధులు కేటాయించింది, కానీ గణనీయమైన పురోగతి లేదు. బీడీసీని ముందుకు తీసుకెళ్లడంలో వైఎస్సార్‌సీపీ పూర్తిగా విఫలమైందని టీడీపీ ఆరోపించింది. రాజకీయ పార్టీలు తమ నిందల ఆటను కొనసాగిస్తున్నందున, ఈ శతాబ్ద కాలంగా అపరిష్కృఎతంగా ఉన్న ఈ సమస్యకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా రైతులు బాధితులుగా మిగిలిపోయారు. నిర్ణయాత్మక చర్యలు మరియు దీర్ఘకాలిక పరిష్కారాలు లేకుండా, బుడమేరు వాగు విజయవాడ మరియు పరిసర ప్రాంతాలకు ముప్పుగా కొనసాగుతుంది.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
ZCTO ఛైర్మన్ జోన్, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.13/ZCTO/CRZ/GHMC/2024-25, తేది: 05-09-2024
పని పేరు: గణేష్ ఫెస్టివల్ 2024 సందర్భంగా చార్మినార్ జోన్, GHMC రాజేంద్రనగర్ సర్కిల్ -11 (పట్టికుంట)లో పోర్టబుల్ మొబైల్ టాయిలెట్ల ఏర్పాటు. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 2.81 లక్షలు. బిడ్స్ స్వీకరణకు డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం : 06-09-2024 ఉ॥ 11.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 07-09-2024 ఉ॥ 11.00 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: జి. హరి కిషోర్, ZCTO, GHMC, హైదరాబాద్, ఫోన్ నెం. : 9849906768. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. గమనిక: టెండర్ నోటీసు తేదీ తర్వాత 1% EMD పొందాలి.
DIPR.RO.No.3785-PP/CL/Advt/1/2024-25 , Dt: 05-09-2024 సం/- ZCTO/CRZ, GHMC

# సంపాదకీయం

editpage@suryaa.com

కృష్ణనదికి గతంలో ఎన్నడూ ఇంతటి భారీ స్థాయిలో సంభవించని విధంగా వరద నీరు పోటెత్తడంతో విజయవాడ నగరం ఒక్కసారిగా హృదయవిదారకంగా మారిపోయింది,ఇక వరద ముప్పు ప్రాంత ప్రజల జీవితాలు అయితే కడు దయనీయంగా మారాయి అనే మాట సత్య దూరం కాదు.ఒక విధంగా చెప్పాలంటే ఈ మాయదారి,రాక్షసి వరదల మూలాన బెజవాడ నగరవాసుల జీవితాలు ఒక్కసారిగా తలక్రిందులయ్యాయి,వారు నివాసం వున్న ఇళ్ల లోనికి చాలా భారీ ఎత్తున వరద నీరు ప్రవేశించి వారి గృహలలోని విలువైన సామాగ్రిని,ఎంతో అమూల్యమైన డాకుమెంట్స్,సర్టిఫికెట్ లను సైతం నీట ముంచేయడంతో వారు లబోదిబోమంటూ తీవ్ర ఆవేదనకు, ఆక్రందనకు లోనవుతున్నారు.అసలు ఈ ఆందోళనకరమైన పరిస్థితి తలేత్తడానికి మానవ తప్పిదం కూడా ఒక కారణమే,అది ఎలాగంటే నగరం పక్కనే వున్న బుడమేరు వాగు దురాక్రమణకు,కబ్జాకు

## విలవిలలాడిన బెజవాడ నగరం!

గురికావడం, అంటే తలపాపం పిడికెడు అన్న తరహాలో అన్న మాట.అంతేగాకుండా అత్యంత వేగంగా విరుచుకుపడిన ఈ వరదలు విజయవాడ నగర వాసుల జీవితాలను ఒక్కసారిగా అల్లకల్లోలమయం చేయడమే కాదు చాలా తీవ్ర స్థాయిలో వారు తమ ఆస్తులను,తమ ఆప్తులను సైతం దూరం చేసుకునేంతటి దారుణ పరిస్థితులు ఈ వరదలు తెచ్చిపెట్టాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. అదేవిధంగా ఎవ్వరూ కలలో కూడా ఊహించని విధంగా అత్యంత భారీ స్థాయిలో సంభవించిన ఈ వరదల మూలాన అక్కడి ప్రజలు ఇంతకాలం పైసా, పైసా కూడబెట్టి సంపాదించినా విలువైన సామాగ్రి నామ రూపాల్లేకుండా పోవడమే కాదు,ఇప్పుడు కనీసం వారికి తినడానికి తిండి,కట్టుకోవడానికి బట్ట,ఉండటానికి ఇంత జాగ కూడా లేని దయనీయ పరిస్థితులలోకి వారి జీవితాలు నెట్టివేయబడ్డాయి అనే మాట సత్యదూరం కాదు.అంతేకాదు బెజవాడ నగరంలో వరద ముప్పుకు చాలా తీవ్ర స్థాయిలో గురైన ప్రాంతాల ప్రజలు ఆకలి కేకలతో అలమటిస్తున్నారు,పస్తులతో వారు కాలం గడుపుతున్నారు.ఎక్కడ చూసిన వరద ఉధృతిదాటికి ప్రాణాలు కోల్పోయిన వారి మృత దేహాలు,విగతజీవులుగా మారిన పశువులు,నీటి ప్రవాహానికి అదుపు తప్పి కొట్టుకువచ్చిన కార్లు,మోటారు సైకిళ్ళు నీటిపై తేలియాడుతూ అక్కడి ప్రజల కళ్ళ ముందు చాలా దయనీయమైన పరిస్థితులు సాక్షాత్కరిస్తూ వారికి ఒక నరకకూపాన్ని చూపిస్తున్నాయి అనే మాట సత్యదూరం కాదు. అయితే అక్కడి ప్రజలు ఇప్పుడు అత్యంత దుర్గంధం తాండవిస్తున్న పరిస్థితుల మధ్య కాలం గడుపుతూ కూడా ఆకలికి తాళలేక,చేసేదేమిలేక,ఎటు పాలుపోక దొరికినది ఏది పడితే అది తింటూ వారి వారి పొట్టలను ఏదోలా నింపుకుంటున్న కడు,తీవ్ర దుఃఖభరితమైన పరిస్థితులు మనకు అక్కడ దర్శనమిస్తున్నాయి అనే మాటలో ఎంతో వాస్తవం వుంది.ఇక ఈ భారీ వరదల మూలాన రైతుల,అన్నదాతల పరిస్థితి అయితే చెప్పచాలనవి కాదు,వారి జీవన స్థితిగతులు అయితే మరీ దయనీయంగా మారాయి,అంటే దాదాపు 4 లక్షల ఎకరాలలో వారు వేసుకున్న పంటలు గంగపాలు అయ్యి వారిని దిక్కుతోచని పరిస్థితులల్లోకి నెట్టివేశాయి అనే మాట ఎవ్వరూ కాదనలేని కఠోర సత్యం. ఏదిఏమైన ఇప్పుడు వరదల్లో తీవ్రంగా, పీకలదాక నష్టపోయినా లక్షలాది మంది బెజవాడ వాసులకు కావలసింది ఏ సానుభూతో,ఓదార్పో కాదు,వారిని ఆపదలో ఆదుకునే ఆపన్న హస్తం కావాలి.అంటే అది మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావోచ్చు,ఇతరాత్ర సామాజిక సేవ సంస్థల నుంచో లేక ఈ సమాజంలోని అయా రంగాలలో ఉన్నతస్థానాలను అధిరోహించిన ధనికులు,సెలబ్రిటీలు అంతా ఏకతాటిపై నిలిచి మరీ తమ దయార్ధ హృదయం చూపాల్సిన తరుణం ఇప్పుడు ఆసన్నమైంది.కాబట్టి వీలయినంత త్వరగా వారంతా తక్షణమే స్పదించి డబ్బుల రూపేనో,వస్తువుల రూపేనో వరద బాధితులకు ఉడతా భక్తిగా తమ తమ సహాయ సహకారాలు అందించాల్సిన గురుతర బాధ్యత వారిపై ఎంతైనా వుంది. ఏమైనా ‘ ప్రార్టించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న ‘ అనే నానుడికి అగ్రతాంబూలం ఇచ్చి,పట్టం కట్టి అంతో ఇంతో ఉన్నతంగా బ్రతికే ప్రతి కుటుంబాల వారు అంతా తలో చెయ్యి వేసి తమ విశాలమైన హృదయాన్ని చాటుకుంటే కొంతలో కొంత అయిన వరదముప్పు బాధిత ప్రజలకు ఒక గొప్ప ఉపశమనం లభిస్తుంది.అయితే బెజవాడ నగరవాసులకు అన్యూహంగా,వెల్లువలా వచ్చిపడిన ఈకష్టాల సుడిగుండం,ఈ ఘోర విపత్తు మూలాన మన రాష్ట్ర ప్రభుత్వ పాలకులు,అధికార సిబ్బంది యుద్ధప్రాతిపదికన చాలా వేగవంతంగా,శరవేగంగా చర్యలు చేపట్టి వరద ముప్పు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి,వారికి కావాల్సిన తిండి,బట్ట,మెడికల్ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించి,విగతజీవులుగా మారిన వారికి ఏ లోటు లేకుండా వారి వారి బంధువుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించి,ఈ వరదల్లో దెబ్బ తిన్న కార్లు, మోటారు సైకిళ్ళ యజమానులకు వాటిని రిపేరు చేసుకోనే నిమిత్తమై,అవసరం అయితే కొత్తవి కొనుక్కోడానికి కూడా వారికి తక్షణమే ఉచిత భీమా సౌకర్యం కల్పించే ఏర్పాట్ల విషయంలో నిమ్మకు నీరేత్తినట్లు మన పాలకులు,అధికార సిబ్బంది వ్యవహరించకుండా,వారు వారి నిద్రాణావస్థ నుంచి తక్షణమే మేల్కొని దెబ్బతిన్న బెజవాడ నగర వాసుల జీవితాలు మళ్ళీ గాడిలో పడేలా,కుదుట పడేలా చాలా తీవ్ర కృషి చేయాల్సిన కర్తవ్యం,విధి వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది.ఈ అత్యంత కష్టకాల సమయాన కారుచీకట్లో కూరుకుపోయిన వారంతా అతి త్వరలో తమ పూర్వపు స్థితిలోకి వచ్చి బాగా నిలదొక్కుకునేలా ఆ సర్వేశ్వరుడు వారికి అనంత కరుణ,కృప,కటాక్షాలు ప్రసరింప చేయాలని మనమంతా మనసా,వాచ, కర్మణ,హృదయపూర్వకంగా కోరుకుందాం!జైహింద్!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# కేటీఆర్ ఫామ్ హౌస్ కూల్చివేత ఆగినట్లేనా?

● కూల్చేస్తామని హడావిడి చేసిన అధికారులు ● అమెరికాలో కేటీఆర్ ● రాష్ట్రంలో అధిక వర్షాలు ● ఆదివారం రోజునే కూల్చేస్తారని ప్రచారం ● ఇప్పటికే కోర్టుకు వెళ్లిన ప్రదీప్ రెడ్డి ● వర్షాలతో హైడ్రాకు సెలవు ప్రకటించారా? ● వర్షాలు ముగియగానే కూల్చేస్తారా? సర్వత్రా చర్చనియాంశయంగా మారిన ● జన్వాడ ఫామ్ హౌస్ కూల్చివేత అంశం



విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో
9391618181

తెలంగాణ రాష్ట్రంలో హడలెత్తిస్తున్న హైడ్రా అధికార పక్షం ప్రతిపక్షం చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ఆక్రమణలను కూల్చివేస్తుంది. హైదరాబాద్లో హైడ్రా రెచ్చిపోతోంది. చెరువుల ఉనికినే దెబ్బతీసేలా నిర్మించిన కట్టడాలను కూల్చేస్తోంది. గత వారం పది రోజులుగా హైడ్రా ధాటికి వందల కొద్దీ భవనాలు కుప్పకూలిపోయాయి. దాంతో చెరువులను ఆక్రమించి కట్టిన, చెరువుల ఫుల్ ట్యాంక్ పరిధిలో కట్టిన భవనాల యజమానులు వణికిపోతున్నారు. హైడ్రా చిన్నా చితకా భవనాల దగ్గర్నుంచి పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్ల వరకు దేనినీ వదలడం లేదు. అన్నిటినీ చితమంటల్లోకి నెట్టేస్తోంది. చెరువుల విషయంలో ఆక్రమణ జరిగిందా? నిబంధనల అతిక్రమణ జరిగిందా అయితే కూల్చేయ్ ఇదీ హైడ్రా వరస. హైదరాబాద్లో ఇంతవరకు కనీ వినీ ఎరుగని విధంగా ఎన్నో పెద్ద పెద్ద అపార్టుమెంట్లు హైడ్రా బారిన పడి శిథిలాలుగా మారిపోయాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మనసులో ఇంకా ఏయే ఆలోచనలు వున్నాయో ఇంకా ఏ రేంజ్లో కూల్చివేతలు జరగబోతున్నాయో ఎవరూ అర్థం చేసుకోలేకపోతున్నారు. సినీ నటుడు అక్కినేని నాగార్జున దశాబ్ద కాలానికి పైగా తన ఎన్ కన్వెన్షన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. మాదాపూర్లోని తిమ్మిడికుంట చెరువులో మూడున్నర ఎకరాలు నాగార్జున ఆక్రమించారని, అక్కడ తనకు వున్న స్థలాన్ని అలాగే వుంచి, మూడున్నర ఎకరాల చెరువును పూడ్చి అందులో ఎన్ కన్వెన్షన్ కట్టారనే ఆరోపణలు వున్నాయి. ఎన్నో ఫిర్యాదులు కూడా వున్నాయి. అయితే నాగార్జున చాలాకాలంగా కోర్టుల ద్వారా, ప్రభుత్వాలను మేనేజ్ చేయడం ద్వారా తన ఎన్ కన్వెన్షన్ని కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే శనివారం నాడు ఉరుము లేని పిడుగులాగా ఒక్కసారిగా హైడ్రా దళాలు ఎన్ కన్వెన్షన్ మీద దాడి చేశాయి. నోటీసులూ గట్రా ఏవీ లేకుండానే ఎన్ కన్వెన్షన్ని నేలమట్టం చేశాయి. ఇది చట్టవిరుద్ధం అంటూ నాగార్జున ప్రకటన చేశారు. కూల్చివేతలు పూర్తయిన తర్వాత హైకోర్టు కూడా స్టే ఇచ్చి తన పెద్ద మనసును చాటుకుంది. కానీ అప్పటికే జరగాల్సింది జరిగిపోయింది. ఎన్ కన్వెన్షన్ మొత్తం నేలమట్టం అయిపోయింది. ఈ కూల్చివేతల విషయంలో బీఆర్ఎస్ ఎంతమాత్రం స్పందించలేదు.. ప్రతిపక్ష పార్టీ అయిన బీజేపీ కూడా కూల్చివేతలను సమర్థిస్తోంది. ముఖ్యంగా ఎన్ కన్వెన్షన్ కూల్చివేత కరెక్టే అని బీజేపీ నాయకుడు రఘునందన్ రావు ప్రకటించారంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. సాధారణంగా ప్రభుత్వాలు చేసే పనుల్లో అది ఎంత మంచి పని అయినా ప్రతిపక్షాలు విమర్శిస్తాయి. అయితే ఎన్ కన్వెన్షన్ విషయంలో గానీ, ఇతర కట్టడాల కూల్చివేత విషయంలోగానీ బీజేపీ కూడా ఎలాంటి విమర్శలు చేయడం లేదు. అంటే అర్థం ఏమిటి. ఈ కూల్చివేతలకు మద్దతు అభిస్తోంది. కూల్చివేతలు ముందుముందు మరింత ముమ్మరంగా జరగబోతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కిన అన్ని భవనాలను కూల్చేయాలన్న అభిప్రాయం మెజారిటీ ప్రజల నుంచి వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు కేటీఆర్ ఫామ్హౌస్ని కూల్చేస్తారన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హైదరాబాద్లోని జంట జాలశయాల పరిధిలో 111 జీవో అమలులో వుంది. అంటే ఈ ప్రాంతంలో భారీ కట్టడాలు కట్టకూడదు. అయినప్పటికీ ఈ ప్రాంతంలో వందల సంఖ్యలో ఫామ్ హౌస్లు వెలిశాయి. ఈ ప్రాంతంలోనే వెలిసిన కేటీఆర్ ఫామ్హౌస్తో ఇక్కడ కూల్చివేతలను కొనసాగించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ఫామ్హౌస్ వీడియోలను డ్రోన్ ద్వారా చిత్రీకరించిన నేరం మీద రేవంత్ రెడ్డిని కేసీఆర్ ప్రభుత్వం జైలుకు కూడా పంపింది. ఆనాడు జరిగిన దానికి ఈనాడు రేవంత్ రెడ్డి ప్రతీకారం తీర్చుకుంటున్నారు అని అనుకోవాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే, కూల్చివేతల పర్వం కేటీఆర్ ఫామ్హౌస్తో ప్రారంభం కాలేదు. ఆ ఒక్కదానితో ముగిసేదీ కాదు. ఏది ఏమైనప్పటికైనా కేటీఆర్ ఫామ్ హౌస్ కూల్చేస్తారనే అనుమానాలు అయితే బలంగా వున్నాయి. ఆ ఫామ్ హౌస్ నాది కాదు. నా ఫ్రెండ్ది. నేను కేవలం లీజుకు మాత్రమే తీసుకున్నానని కేటీఆర్ ప్రకటించారు. అందులో ఏవైనా అతిక్రమణలు వుంటే నేనే దగ్గరుండి కూలగొట్టిస్తాను అని కూడా ప్రకటించారు. దానితోపాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి పలువురు కాంగ్రెస్ నాయకుల ఫామ్ హౌస్లను కూలగొట్టాలని డిమాండ్ చేశారు. ఈ సవాల్కి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. నా ఫామ్ హౌస్ నిబంధలకు వ్యతిరేకంగా వుంటే కూలగొట్టుకోవచ్చని స్పష్టంగా చెప్పారు. కేటీఆర్దిగా భావిస్తున్న ఫామ్హౌస్ని కూల్చేయాలని పలువుని నుంచి డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సదరు ఫామ్ హౌస్ ఓనర్గా చెబుతున్న ప్రదీప్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు కూలగొట్టవద్దు అని చెప్పలేదు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని చెప్పింది. కాబట్టి కోర్టు వైపు నుంచి కూడా ఎలాంటి అభ్యంతరాలు లేవు. అందువల్ల లైన్ మొత్తం క్లియర్గా వుంది. ఇక కూలగొట్టడమే మిగిలి వుందని, ఆ కార్యక్రమం ఆదివారం నాడు పూర్తి అవబోతోందని చర్చ జరుగుతుంది. అయితే హైడ్రాను హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలన్న డిమాండ్ తో అధికారపక్షంలో ఉత్సాహం నెలకొనగా, ప్రతిపక్ష నేతల్లో మాత్రం వణుకు మొదలైంది. ఈ పరిస్థితుల్లో ఏకంగా కేటీఆర్ ఫామ్ హౌస్ ను కూల్చివేస్తే ఇక ప్రతిపక్ష పార్టీలో ఉన్న ఇతర నేతల కూల్చివేతల సైతం కూల్చివేయక తప్పదని తెలుస్తోంది.

# తెలంగాణ విద్యా కమీషన్ ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయం

● గత దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖ పట్ల నిర్లక్ష్యం ● విద్యా కమీషన్ పర్యవేక్షించడం వలన విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి నాణ్యమైన విద్యకు అవకాశం ● 03.09.2024 నాడు విద్యా కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ ఉత్తర్వులు ● విద్యా కమిషన్ ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ తో పాటు నాణ్యమైన విద్య ●ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులను, ఉపన్యాసకులను, ఆచార్యులను ఎంపిక సులభంగా మారుతుంది



డాక్టర్. ఎస్. విజయ భాస్కర్
9290826988

(జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కానుక) తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయం. ప్రాథమిక పాఠశాల విద్య నుండి ఉన్నత పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య, డిగ్రీ కళాశాలు, విశ్వవిద్యాలయాల వరకు విద్యాశాఖకు సంబంధించిన విషయాలును విద్యా కమీషన్ పర్యవేక్షించడం వలన విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉంటుంది. 03.09.2024 నాడు విద్యా కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వ ఉత్తర్వులు 27 ను విడుదల చేయడం శుభ పరిణామం.ఈ విద్యా కమిషన్ గడువు రెండు సంవత్సరాలుగా నిర్ణయించారు.దీనిలో ఒక చైర్మన్, ముగ్గురు సభ్యులు ( విద్యా రంగంలో నిపుణులు) ఒక మెంబర్ సెక్రటరీ ( హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ అనుభవం కలిగిన వారు) కో ఆర్డినేషన్ చేయడానికి ఐదు మందితో కూడిన విద్యా కమిషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీచేశారు. గతంలో ఉపాధ్యాయుల నియామకాల్లో డి.ఎస్సీ లేదా పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ ప్రస్తుతం టిజిపీఎస్సీ) కు బాధ్యతలు అప్పగించేవారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు కావాల్సిన గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, ఇంజనీరింగ్ మిగతా ఉద్యోగాలకు పోటీ పరీక్షలను నిర్వహించడం ఇంటర్వ్యూలు చేయడం, మెరిట్ జాబితా రూపొందించడం చేయడం తో పాటు ఉపాధ్యాయుల, జూనియర్ లెక్చరర్స్, డిగ్రీ లెక్చరర్స్, పాలిటెక్నిక్ లెక్చరర్స్, గురుకుల విద్యా సంస్థలకు లెక్చరర్స్ నియమకాలు చేయడం తలకు మించిన భారంగా ఉండేది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ యొక్క బాధ్యత తగ్గడం తో పాటు నాణ్యమైన విద్యను అందించడానికి అవకాశం ఉంటుంది.ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులను, ఉపన్యాసకులను, ఆచార్యులను ఎంపిక చేసుకోవడం సులభంగా మారుతుంది. గత దశాబ్ద కాలంగా తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖ పట్ల నిర్లక్ష్య, నిర్లిప్తత ధోరణి అవలంబించారు.ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, నియామకాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. భాషోపాధ్యాయులను పదోన్నతులు ఇవ్వాలని గత మూడు దశాబ్దాలుగా కోరిన శాసన మండలి ఎన్నికల సమయంలో జీ.వో 2,3,16,17,110 ఈ విధంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు కానీ పదోన్నతులు కల్పించలేదు.ప్రపంచ తెలుగు మహాసభలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మన దేశ రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రపంచ తెలుగు ప్రతినిధుల ముందు భాష పండితులకు అడ్డంకులు గా ఉన్న కోర్టు కేసులను పరిష్కరించి పదోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు కాని అమలు చేసిన పాపాన పోలేదని విమర్శిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గా శ్రీ రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించగానే విద్యా, వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేశారు. ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో లెక్చరర్స్ లను నియమించాలి:-తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో లెక్చరర్స్, ప్రొఫెసర్ లను నియమించాలి.గురువు లేని ర్ధవిద్య గుడ్డి విద్య అంటారు.గురువు లేకుండా ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో చేరడం శిక్షణ పూర్తిచేసుకున్న తర్వాత డైట్,బి.ఎడ్ కళాశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలి.అనేక మంది డిగ్రీ తర్వాత ఉపాధ్యాయ శిక్షణ కోసం కళాశాలల్లో చేరి శిక్షణ తీసుకోకుండా బి.ఎడ్, డైట్ పూర్తి చేస్తున్నారు. శిక్షణ లేని ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దడంలో పూర్తి న్యాయం చేయలేకపోతున్నారు.ఎంతోమంది స్కూల్ అసిస్టెంట్లు గా 25,26 సంవత్సరాల అనుభవం ఉండి ఉన్నతోన్నత విద్యలను పిహెచ్.డి లను చేసి డైట్ కళాశాలల్లో లెక్చరర్స్ కోసం ఎదురు చూసి ఎదురు చూసి ఎంతోమంది పదవీ విరమణ కూడా పొందారు.కొంతమంది డైట్,బి.ఎడ్ కళాశాలల్లో లెక్చరర్స్ పదోన్నతుల కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.తెలంగాణ విద్యా కమిషన్ ఉపాధ్యాయులను తయారు చేసే ఉపాధ్యాయ శిక్షణ కళాశాలల్లో వీలైనంత త్వరగా ఉపాధ్యాయ, ఉపన్యాసకుల, ఆచార్యుల పోస్టులను భర్తీ చేయడానికి విధి విధానాలు విడుదల చేయాలి. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల, ఉపన్యాసకుల, ఆచార్యుల పోస్టులు ఎన్నో సంవత్సరాలుగా భర్తీ కాకుండా పెండింగ్ లో ఉండటం వల్ల పరిశోధనలు సరిగ్గా జరగడం లేదు.కాంట్రాక్ట్ పద్ధతిలో లెక్చరర్స్ లను తీసుకొని సంవత్సరాల తరబడి కాలం గడిపేస్తున్నారు. తెలంగాణ విద్యా కమిషన్ యూనివర్సిటీ లలో లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేసి పరిశోధన లు సక్రమంగా జరిగేటట్లు చూడాలి. తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ గా ఐ.ఎ.ఎస్ అధికారిని సభ్యులుగా విద్యా సంస్థల్లో అనుభవం కలిగిన వారిని ముగ్గురిని మెంబర్ సెక్రటరీ గా ( హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్) చేసిన వారిని నియమించెందుకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విద్యా శాఖ కు కానుకగా భావిస్తున్నారు.దీనిని రాజకీయ నాయకులకు పోస్టులను ఇవ్వడానికి రాజకీయ ఆశ్రమ కేంద్రం గా కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు ఉపాధ్యాయుల నియామకాలు,భర్తీ లు ఇతర సమస్యలు పరిష్కరించేటట్లు ఉండాలి. తెలంగాణ విద్యా కమిషన్ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది అని చెప్పడం లో ఎలాంటి సందేహమూ లేదు.

# పర్యావరణ హిత జీవనశైలియే మానవ మనుగడకు సన్మార్గం

● ప్రకృతి లో విపత్తులు లేని రోజులు రావాలి ● అంతరించే జీవ జాతులను ఆదుకోవాలి ● ఆచార వ్యవహారాలతో ప్రకృతి మాతకు పచ్చటి చీరలు కట్టాలి ● మిషన్ లైఫ్' వేదికగా పౌర సమాజాన్ని జాగృత పరచడం ● ఎకో-ఫ్రెండ్లీ నిర్ణయాలు తీసుకొని అమలు పరచడం జరగాలి



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ప్రకృతి కన్నెర్ర చేయరాదు. విపత్తులు లేని రోజులు రావాలి. జీవవైవిధ్యానికి జీవం పోయాలి. సకల జీవకోటి ఉనికికి ఊతం ఇవ్వాలి. అంతరించే జీవ జాతులను ఆదుకోవాలి. ప్రజారోగ్యానికి గొడుగు పట్టాలి. మన జీవనశైలితో పర్యావరణానికి పట్టాభిషేకం చేయాలి. మన ఆచార వ్యవహారాలతో ప్రకృతి మాతకు పచ్చటి చీరలు కట్టాలి. యుద్ధాలు జరిగితే పరిమితంగా ప్రాణహానా కలుగుతుంది. ప్రకృతి కన్నెర్ర చేస్తే ప్రాణికోటి సమస్తం శ్మశానంగా మారుతుంది. ఈ విషయాలన్నింటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేసిన భారత పర్యావరణ మంత్రిత్వ శాఖ "లైఫ్ మిషన్" ఉద్యమాన్ని చేపట్టడం ఆహ్వానించదగిన పరిణామం. "లైఫ్స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్, లైఫ్(పర్యావరణ హిత జీవనశైలి)" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే జీవనశైలిని అవలంభించాల్సిన అగత్యాన్ని ప్రచారం చేయడం, విపత్తులు కానరాని భవిష్యత్తును రాబోయే తరానికి బహుకరించడానికి ఈ ఉద్యమం ఉపయోగపడే విధంగా రూపొందించారు. ఈ ఉద్యమం ద్వారా 2028 నాటికి 80 శాతం గ్రామాలు, నగరాల్లో పర్యావరణ హిత స్థానిక సంస్థల ఏర్పాటుకు పథక రచన, అమలు చేస్తున్నారు.

**సుస్థిరాభివృద్ధికి మిషన్ా లైఫ్ :** 'మిషన్ లైఫ్' వేదికగా పౌర సమాజాన్ని జాగృత పరచడం, సుస్థిరాభివృద్ధికు బాటలు వేయడం, ప్రభుత్వ/ప్రభుత్వేతర సంస్థలు ఎకో-ఫ్రెండ్లీ నిర్ణయాలు తీసుకొని అమలు పరచడం జరగాలి. సాంప్రదాయ పద్దతులకు భిన్నంగా రీసైక్లింగ్ బిన్స్ ఏర్పాటు, వ్యర్థాలను తడి/పొడి చెత్తగా వేరు చేయడం, శక్తి ఆదా చేసే మార్గాలను విస్తృత ప్రచారం చేయడం, ఎలక్ట్రికల్ వాహనాల వినియోగాన్ని పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించడం లాంటి చర్యలు పర్యావరణ పరిరక్షణకు ఉపకరిస్తాయని తెలుసు కోవాలి. నోబెల్ బహుమతి గ్రహీత రిచర్డ్ థాలర్ సూచించిన 'గ్రీన్ నడ్జింగ్(హరితాన్ని తట్టడం)' ఆలోచనలకు రెక్కలు తొడగడం జరగాలి. భూమండలంపై మనుగడ సాధిస్తున్న పౌరులు, సంస్థలు తీసుకునే చర్యలు హరిత దిశ వైపు పడాలని ఆశించడం జరుగుతున్నది. పౌరులకు కనీస పర్యావరణ అవగాహనను కల్పించడం ద్వారా వారి జీవనశైలిలో పర్యావరణ హిత మార్పులు చోటు చేసుకుంటాయని గమనించాలి.

**అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం:** మన సనాతన భారతీయ సంస్కృతిలో పర్యావరణ పరిరక్షణకు ఉపకరించే అనేక ఆచార వ్యవహారాలు పేర్కొనబడడం, ఆచరణలో పెట్టడం చూస్తున్నాం. సకల జీవకోటితో మానవ జాతి సమతుల సంబంధాలు కొనసాగుతున్నాయి. ప్రాణికోటిని రక్షించుకుంటూ, వాటితో ఆరోగ్యకర సహజీవనం చేస్తూ మానవాళి మనుగడ సురక్షితంగా కొనసాగుతున్నది. దీనిలో భాగంగా మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు "అమ్మ పేరుతో ఒక మొక్క నాటుదాం(ఏక్ పేడ్ మా కె నామ్)" మనందరం లక్షల, కోట్ల మొక్కలు నాటుతూ వాటి సంరక్షణ బాధ్యతలను భూజాన వేసుకుందాం.

**పర్యావరణ హిత పండుగలు:** భూమి, నీరు, వన్యప్రాణులకు విడదీయరాని నుబంధం ఉన్నది. మన పండుగలన్నీ పర్యావరణ పరిరక్షణకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దోహదపడుతున్నాయి. మన వేదాలు, పురాణాలు, ఇతిహాసాల బోధనలు మానవాళికి పర్యావరణం పట్ల బాధ్యతలను స్పష్టం చేస్తున్నాయి. మన దేశంలో పుణ్య నదులు/చెరువులను దేవతలు ప్రసాదించిన పవిత్ర జలాలుగా పరిగణిస్తున్నాం. చెట్లు, జంతువులకు పూజలు చేస్తున్నాం. విచక్షణారహిత పట్టణీకరణ, పారిశ్రామికీకరణ వేగంగా జరగడంతో పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతున్నది. వినాయకుడి వాహనంగా మూసికం, నాగుల పంచమి, శమీ పూజ, పువ్వుల పండుగ బతుకమ్మ, ఐరావతం, ఉసిరి ఆకులు/కాయలు, వెదురుతో గుడి పాడ్వా, పశువులకు పూజ చేసే పొలాల అమావాస్య, పంటల చేలను ఆరాధించే బిహూ పండుగ, చెరువులకు పూజలు చేసే ఛత్ పూజ, శుభ కార్యాల్లో మామిడి తోరణాలు, జైపూర్ ఏనుగుల పండుగ, వనమహోత్సవాలు, పశ్చిమ బెంగాల్ ఇటు పూజ, కావేరి శంకరమన, పక్షుల పండుగ, సర్హుల్ పండుగ, అహిల్యం మహోత్సవ్, మకర సంక్రాంతి, పొంగల్, బైసాకీ, లోరీ, నౌకాయ్, ఉగాది, గుడి పాడ్వా, హోలీ, వసంత పంచమి, వంగల పండుగ, నబన్నా, లడక్ హార్వెస్ట్ పండుగ లాంటి అనేక ఉత్సవాలు మనిషితో పర్యావరణం పెనవేసుకున్న అనుబంధాలను వర్ణిస్తున్నాయి. విశ్వ మానవాళి మనుగడకు ఆరోగ్యకర పర్యావరణం అత్యవసరం. పర్యావరణం లేకుండా మనం బతకడం అసాధ్యం. మానవాళి లేకుండా కూడా పర్యావరణం మనుగడ కొనసాగుతుంది. ప్రాణికి పర్యావరణమే ఊపిరి పోస్తున్నది. ఏమీ ఆశించకుండా ప్రకృతి ప్రాణులకు ఆక్సీజన్, నీరు, నేలను అందిస్తున్నది. ప్రకృతి మనుగడకు భంగం కలిగిస్తే విపత్తుల రూపంలో పర్యావరణం మనుషుల ప్రాణాలను తీస్తుంది. వీటిన్నింటినీ గమనించి మనిషి తన స్వార్థానికి పర్యావరణానికి చేటు చేయకుండా 'బతుకు బతికించు' అనే నినాదం ఆరోగ్యకర సమాజ స్థాపనకు పర్యావరణ పరిరక్షణకు ప్రతిన బూనుదాం, మన కోసం ప్రకృతి సహజత్వాన్ని కాపాడుదాం. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు. మన బొందను మనమే తవ్వుకోవద్దు. ఎల్లవేళల హరిత ఆలోచనలు చెద్దాం, హరిత జీవనశైలిని అవలంబిద్దాం.

# వివిధ మతాల్లో ఉన్న చట్టాలు, సమస్యలు

**అసోంలో ముస్లిం పర్సనల్ లా' సవరణ :** ముస్లిం పర్సనల్ లా అనేది ఒక నిర్దిష్ట చట్టం కాదు. ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్ట్,1937కి అనుసరించి ఉంది. ఇది అస్సాంతో సహా భారతదేశంలోని ముస్లింలకు అందరికీసాధారణంగా వర్తిస్తుంది. ఈ చట్టం ముస్లిం వివాహాలు,దత్తత, వారసత్వ ఆస్తి హక్కులు మరియు ఇతర వ్యక్తిగత విషయాలను నియంత్రణ చేస్తుంది.

**వివిధ మతాల్లో సమస్యలు: 1.హిందూ మతంలో :** హిందూ మతాన్ని అనుసరించి పూర్వం అనుసరించిన బాల్య వివాహ వద్ధతిని చట్ట ప్రకారం రద్దు చేయబడింది.పెళ్ళికుమార్తెకు కనీసం 18 సంవత్సరాలు,పెళ్ళి కుమారుడికి 21 సంవత్సరాలు కనీస వయసుగా నిర్ణయించబడింది.ఇప్పుడు పెళ్ళి కుమార్తెకు కూడా కనీస వయసు 21 సంవత్సరాలు ఉండాలి అనే సూచనలు ఇటీవల ప్రజలనుండి వస్తున్నాయి. ఇప్పటికీ పల్లెల్లో అనధికారికంగా కొన్ని కులాల్లో,తెగల్లో సంప్రదాయం పేరుతో బాల్య వివాహాలు అరుదుగా కొనసాగుతున్నాయి. **వరకట్న సమస్య:** పూర్వం సంప్రదాయం అనుసరించి ఉన్న కన్యా శుల్కం స్థానంలో చారిత్రిక మార్పుల మూలంగా వరకట్నం అనే సంప్రదాయం ఏర్పడి దశాబ్దాలుగా కొనసాగుతుంది. చట్ట ప్రకారం వరకట్నం నిషేధించబడింది. కానీ వరకట్నం ఇచ్చేవారు,పుచ్చుకునే వారు బహిరంగ ప్రకటన చేయనప్పటికీ అనధికారకంగా, ఈ సంప్రదాయం ప్రభుత్వ చట్టానికి వ్యతిర్కంగా కొనసాగుతుంది.వరకట్న చావులు ప్రతి ఏట వందల్లో,వేలల్లో జరుగుతున్న ఉదంతాలు మీడియాలో చూస్తున్నాం. దీన్ని బట్టి ప్రభుత్వ చట్టాల కంటే సంప్రదాయకంగా కుల,మత ఆచరణలు బలంగా ఉంటాయని అర్థమవుతుంది. కాలానుగుణంగా ఏ మతంలో నైనా ప్రజలలో విద్య, వివేకం, వైజ్ఞానిక దృష్టి అలవడితే సంకుచిత కుల,మత సంప్రదాయాల స్థానంలో ప్రభుత్వ చట్టాలు,నియమ నిబంధనలకు విలువ, ప్రాధాన్యత పెరుగుతుంది.

**2. ఇస్లాంలో:** ముస్లిం వివాహ వ్యవస్థలో ట్రిపుల్ తలాక్ పద్ధతిని 2017లో సుప్రీం కోర్టు రద్దు చేసింది.బహుభార్యత్వం విషయంలో కూడా నలుగురు భార్యల వరకు వివాహం చేసుకొనే ఇస్లాం చట్టం పై ఆంక్షలు విధించింది.నిఖా అనేది మత పెద్దల సమక్షంలో జరిగినా ప్రభుత్వ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ చేయించుకోవాలి. ఇది తప్పనిసరి.స్త్రీ,పురుషులు వివాహానికీ వ్యక్తిగతంగా ఆమోదం తప్పనిసరిగా ఉండాలి.పెద్దల బలవంతం ఉండరాదు. వీడాకుల సమయంలో భర్త తరపున మనోవర్తి,అత్తమామల వారసత్వ ఆస్తిలో వాటా పొందటంలో ముస్లిం గృహిణికి వివాహ రిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుంది.

**3. క్రైస్తవం:** క్రైస్తవ వివాలు చర్చిలో లేదా ఫంక్షన్ హాల్ లేదా గృహాలలో పాస్టర్ల సమక్షంలో జరిగినా ..ఆ వివాహం తప్పక రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ చేయాలి. విడాకులు, వారసత్వ చట్టాలు కొన్ని హిందూ వివాహ చట్టాలను అనుసరించి ఉన్నాయి.

**4. పార్సీ సంఘం:** వారసత్వంలో మహిళల హక్కులు,కొన్ని వివాహ చట్టాలు హిందూ చట్టాలను పోలి ఉన్నాయి.

**సుప్రీం కోర్టు తీర్పులు:** 1. షయిరా బానో వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (2017): సుప్రీం కోర్టు ట్రిపుల్ తలాక్ పద్ధతిని రద్దు చేసింది. 2. జోస్ పాలో కౌటిన్హో వర్సెస్ మరియా లూయిజా వాలెంటినా పెరీరా కేసు (2019): ఒక క్రైస్తవ మహిళ తన భర్త ఆస్తిని వారసత్వంగా పొందేందుకు సుప్రీం కోర్టు అనుమతించింది. 3. మహ్మద్. అహ్మద్ ఖాన్ వర్సెస్ షా బానో బేగం (1985): కేసులో విడాకులు తీసుకున్న వ్యక్తికి సుప్రీం కోర్టు భరణాన్ని మంజూరు చేసింది. ఇది ముస్లిం మహిళల (విడాకుల హక్కుల రక్షణ) చట్టం-1986కి దారితీసింది. 4. విశ్వ లోచన్ మదన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు (2014): పార్సీ మహిళలు సంఘం వెలుపల వేరే మతం వారిని వివాహం చేసుకున్న తర్వాత కూడా వారి మతపరమైన గుర్తింపును నిలుపుకోవడానికి సుప్రీం కోర్టు అనుమతించింది. భారతదేశంలో యూనిఫాం సివిల్ కోడ్ మతం ఆధారంగా వ్యక్తిగత చట్టాల స్థానంలో పౌరులందరికీ ఒకే విధమైన సాధారణ చట్టాలతో భర్తీ చేయాలని యూనిఫాం సివిల్ కోడ్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పెట్టుకుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 ని రాష్ట్రాలు (యూసీసీ) కోసం పని చేయాలని నిర్దేశిస్తుంది. గోవాలో యూసీసీ ఉంది.దీని ద్వారా వివాహం,వారసత్వం మరియు దత్తతలను నియంత్రిస్తుంది. హిందూ వివాహ చట్టం1955, మరియు ప్రత్యేక వివాహ చట్టం1954, వివాహానికి ఏకరీతి ఫ్రేమ్వర్కు అందిస్తాయి. భారతదేశంలోని వివిధ మతాలలోని మహిళలకు వివాహ వయస్సు,

**దత్తత తీసుకున్న పిల్లల రక్షణ మరియు విడాకుల ప్రయోజనాలు : వివాహ వయస్సు:** హిందూమతం: స్త్రీలకు 18సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు (హిందూ వివాహ చట్టం, 1955)

**ఇస్లాం:**నిర్దిష్ట వయస్సు పరిమితి లేదు, కానీ సాధారణంగా మహిళలకు 15 సంవత్సరాలు, పురుషులకు 18 సంవత్సరాలు (ముస్లిం పర్సనల్ లా )

**క్రైస్తవం:** స్త్రీలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు (భారత క్రైస్తవ వివాహ చట్టం, 1872)

**పార్సీ సంఘం:** స్త్రీలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు (పార్సీ వివాహం మరియు విడాకుల చట్టం, 1936)

**దత్తత తీసుకున్న పిల్లల రక్షణ: హిందూమతం:**హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ యాక్ట్ 1956. పిల్లల దత్తత మరియు నిర్వహణ కోసం వివరాలు అందిస్తుంది. **ఇస్లాం:** నిర్దిష్ట చట్టాలు లేవు, కానీ సాధారణంగా ముస్లిం వ్యక్తిగత చట్టంలో భాగంగా పరిగణించబడుతుంది. **క్రైస్తవ మతం:** ఇండియన్ క్రిస్టియన్ అడాప్షన్ యాక్ట్, 1926 దత్తత కోసం వివరాలు తెలుపుంది.

**పార్సీ కమ్యూనిటీ:** పార్సీ దత్తత చట్టం1926. దత్తత కోసం వివరాలు అందిస్తుంది

**మహిళలకు విడాకుల ప్రయోజనాలు:**

**హిందూమతం:** హిందూ వివాహ చట్టం 1955. విడాకులు మరియు భరణాన్ని అందిస్తుంది హిందూ మహిళల ఆస్తి హక్కు చట్టం 1937. ఆస్తి హక్కులను అందిస్తుంది

**ఇస్లాం:** ముస్లిం వ్యక్తిగత చట్టం (పర్సనల్ లా )విడాకులు (తలాక్) మరియు భరణం (మహర్) కోసం అందిస్తుంది.మూడు సార్లు భర్త "తలాక్,తలాక్,తలాక్" అని చెప్పి భార్యకు విడాకులు ఇచ్చే సంప్రదాయానికి సుప్రీకోర్టు రద్దు చేసింది.అలీగే ముస్లిం మహిళలు (విడాకుల హక్కుల రక్షణ) చట్టం1986. నిర్వహణ మరియు ఆస్తి హక్కుల వివరాలను అందిస్తుంది

**క్రైస్తవం:** ఇండియన్ క్రిస్టియన్ మ్యారేజ్ యాక్ట్ 1872.విడాకులు మరియు భరణాన్ని గురించి వివరాలను అందిస్తుంది.

భారతీయ విడాకుల చట్టం 1869. విడాకులను అందిస్తుంది.

**పార్సీ కమ్యూనిటీ:**పార్సీ వివాహం మరియు విడాకుల చట్టం 1936 .విడాకులు మరియు నిర్వహణ వివరాలను తెలుపుతుంది.ఈ చట్టం

పార్సీ మహిళల ఆస్తి హక్కులకు సంబంధించి వివరాలను కూడా అందిస్తుంది.

ఇవి కేవలం ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాధారణ నిబంధనలు మరియు వ్యక్తిగత పరిస్థితులను మాత్రమే తెలుపుతున్నాయి.భవిష్యత్తులో వివిధ కేసుల్లో సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చే తుది తీర్పులను అనుసరించి ప్రస్తుత విధి,విధానాలు వివరణలు మారవచ్చు. అదనంగా నిర్దిష్ట పరిస్థితులకు వర్తించే ఇతర చట్టాలు మరియు నిబంధనలు ఉండవచ్చు.

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# బిజినెస్

## మరోసారి నష్టాల్లో సూచీలు

**సెన్సెక్స్ 151 పాయింట్లు, నిఫ్టీ 53 పాయింట్లు చొప్పున నష్టం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో మన మార్కెట్లూ నష్టాలు మూటగట్టుకున్నాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్టెల్ వంటి ప్రధాన షేర్లలో అమ్మకాలు సూచీలపై ప్రభావం చూపాయి. దీంతో నిఫ్టీ 25,150 పాయింట్లు దిగువన ముగిసింది. అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ఆగస్టు నెల జాబ్ డేటా త్వరలో వెలువడనుంది. దీనిపై మదుపర్లు దృష్టి సారించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. తదనుగుణంగా వడ్డీ రేట్లలో ఎంత శాతం కోత విధించాలనే దానిపై ఫెడ్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. సెన్సెక్స్ ఉదయం 82,469.79 పాయింట్ల వద్ద (82,352.64) లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత నష్టాల్లోకి జారుకుంది. రోజంతా నష్టాల్లో కొనసాగింది. ఇంట్రాడేలో 82,130. 44 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 151.48 పాయింట్ల నష్టంతో 82,201.16 వద్ద ముగిసింది. నిఫ్టీ 53.60 పాయింట్ల నష్టంతో 25,145.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపా యి మారకం విలువ 83.98గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్టెల్, ఎల్అండ్టీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. టైటాన్, ఐటీసీ, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.32 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2544 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.



## ఇంటరార్క్ 5వ అత్యాధునిక పీఈబీ తయారీ ప్లాంట్




ఇంటరార్క్ బిల్డింగ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ తమ ఐదవ ప్రీ-ఇంజనీర్డ్ బిల్డింగ్ (పీఈబీ) తయారీ కర్మాగారాన్ని (4వ ఫుల్లీ ఇంటిగ్రేటెడ్ యూనిట్) ఆంధ్రప్రదేశ్లోని నెల్లూరు జిల్లా అత్తివరం గ్రామంలో ప్రారంభించింది. అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ తయారీ సౌకర్యం, ప్రీ-ఇంజనీర్డ్ స్టీల్ (పీఈబీ) నిర్మాణాలు మరియు ప్రీ-ఇంజనీర్డ్ మెటల్ రూఫింగ్ మరియు క్లాడింగ్ సిస్టమ్లను తయారు చేస్తుంది. ఇంటరార్క్ బిల్డింగ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరవింద్ నందా మరియు హోల్ టైమ్ డైరెక్టర్ గౌతమ్ సూరి మాట్లాడుతూ, "మా ఐదవ పీఈబీ తయారీ యూనిట్ని ఏపీ లోని అత్తివరంలో ప్రారంభించడం, మా వ్యూహాత్మక విస్తరణ లో కీలక మైలురాయిని గుర్తిస్తుంది. ఈ విజయం మా బలమైన వృద్ధి పథాన్ని మాత్రమే కాకుండా, శ్రేష్ఠత పట్ల మాకున్న తిరుగులేని నిబద్ధతను కూడా చూపుతుంది. మేము విస్తరణను కొనసాగిస్తున్న వేళ : నాణ్యత, ఆవిష్కరణ మరియు కస్టమర్ ఆనందం ద్వారా పరిశ్రమలో కొత్త ప్రమాణాలను నిర్దేశించటం పట్ల మా లక్ష్యం స్పష్టంగా ఉంది. ఈ కొత్త సదుపాయం మా భౌగోళిక పరిధిని మెరుగుపరుస్తుంది. ఆవిష్కరణ, నాణ్యత మరియు స్థిరత్వానికి మా నిబద్ధతను బలపరుస్తుంది. మేము ఈ ప్రాంతం యొక్క ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటానికి మరియు పెరుగుతున్న డిమాండ్ను శ్రేష్ఠతతో తీర్చడానికి ఎదురుచూస్తున్నాము " అని అన్నారు. ఇంటరార్క్ బిల్డింగ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ సీఈఓ , శ్రీ మనీష్ గార్గ్ మాట్లాడుతూ, "అత్తివరంలో ఈ పూర్తి సమీకృత పీఈబీ తయారీ యూనిట్ను ప్రారంభించడం ఇంటరార్క్ లో మా అందరికీ గర్వకారణం. ఈ కొత్త సదుపాయం మా క్లయింట్లు , మేము సేవ చేసే కమ్యూనిటీల కోసం పురోగతిని మరియు విలువను సృష్టించేందుకు మా అంకితభావాన్ని సూచిస్తుంది. ఈ కొత్త సదుపాయం మా వివేకవంతులైన వినియోగదారుల నుండి పెరుగుతున్న డిమాండ్ను తీర్చడంలో మాకు సహాయపడుతుంది. మా దూకుడుతో కూడిన వృద్ధి ప్రణాళికలను చేరుకోవడంలో మాకు సహాయపడుతుంది" అని అన్నారు.

## ఫిలాటెక్స్ ఫ్యాషన్స్‌కు రూ.661 కోట్ల ఎగుమతి ఆర్డర్లు

హైదరాబాద్ : హైదరాబాద్ నగరానికి చెందిన ప్రముఖ సాక్స్, పత్తి ఉత్పత్తుల తయారీ సంస్థ ఫిలాటెక్స్ ఫ్యాషన్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఫిలాటెక్స్ మైన్స్ అండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్కు నెల రోజుల వ్యవధిలో రూ.661 కోట్ల (78,875,000 డాలర్లు) విలువైన ఎగుమతి ఆర్డర్లు వచ్చాయి. మైనింగ్ వ్యాపారంలో కంపెనీ అనుబంధ సంస్థ ఫిలాటెక్స్ మైన్స్ అండ్ మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 5 సంవత్సరాల కాలానికి 1,59,000 టన్నుల మార్బుల్ పాలిష్డ్ టైల్స్ సరఫరా కోసం రిపబ్లిక్ ఆఫ్ గినియాకు చెందిన కంపెనీ, సోసియేట్ డిమో - బిటిపి ఎస్ఎఆర్ఎల్ నుంచి ఆర్డర్ పొందినట్లు 2024 ఆగస్టు 29న ప్రకటించింది. దీని విలువ 43,875,000 డాలర్లు (రూ. 368 కోట్లు). ఎస్డీబీఎస్ అనే సంస్థ.. గ్రానైట్, మార్బుల్ పంపిణీదారు, 14 ఆఫ్రికా దేశాలలో 5000 మందికి పైగా డీలర్ నెట్ వర్క్ ఉంది. కంపెనీ మైనింగ్ అనుబంధ సంస్థకు ఇది రెండో ఎగుమతి ఆర్డర్. అంతకుముందు 2024 జూలై 26 న కంపెనీకి 35 మిలియన్ డాలర్ల (రూ. 293 కోట్లు) విలువైన 2,97,388 మెట్రిక్ టన్నుల తెల్ల పాలరాయిని ఏడేళ్ల వ్యవధిలో సరఫరా చేయడానికి ఆర్డర్ వచ్చింది. 29 ఆగస్టు 2024 నాటికి కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.966.75 కోట్లుగా ఉంది. 26 జూలై 2024 న జరిగిన ఫిలాటెక్స్ ఫ్యాషన్స్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విభాగంలో సునీల్ అగర్వాల్ను కంపెనీ అదనపు డైరెక్టర్, సీఈఓగా నియమించడానికి ఆమోదం తెలిపింది. ఈ నియామకం రాబోయే వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారుల ఆమోదానికి లోబడి ఉంటుంది. సునీల్ అగర్వాల్ కు పదేళ్లకు పైగా విస్తృతమైన అనుభవం ఉంది. ఫైనాన్షియల్ సర్వీసెస్, అడ్వైజరీ, ఇన్వెస్ట్ మెంట్ అడ్వైజరీ, రిస్క్ మేనేజ్ మెంట్ కన్సల్టింగ్ లలో నైపుణ్యం కలిగి ఉన్నారు. ఆయన కొన్ని ప్రముఖ కంపెనీల బోర్డులలో ఉన్నారు.

## సూపర్‌పాడ్స్ ఒపెరాను ఆవిష్కరించిన మివి



హైదరాబాద్ : వైర్లెస్ ఆడియో సొల్యూషన్స్లో ప్రముఖ ఆవిష్కర్త అయిన మివి, తమ సరికొత్త ట్రూ వైర్లెస్ స్టీరియో (టిడబ్ల్యుఎస్) ఇయర్బడ్స్ ఒపెరా ను ఆవిష్కరిస్తున్నట్లు వెల్లడించింది. మివి ఇప్పుడు జపాన్ ఆడియో సొసైటీ ద్వారా హై -రెస్ వైర్లెస్ ఆడియో కోసం సర్టిఫికేషన్ పొందిన మొదటి భారతీయ బ్రాండ్ గా నిలిచింది. సూపర్ పాడ్స్ ఒపెరా సిరీస్ అసాధారణమైన ఆడియో అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది, దాని అత్యాధునిక ఫీచర్లు మరియు సాంకేతికత కారణంగా సంగీతంలో సూక్ష్మ అంశాలను సైతం స్పష్టంగా వినవచ్చు. ఒకసారి ఛార్జ్తో 60 గంటల వరకు ప్లేటైమ్ను ఆస్వాదించవచ్చు. మివి ఆడియో యాప్ ద్వారా మీ అవసరాలు మరియు ప్రాధాన్యతల ప్రకారం మీ సూపర్ పాడ్స్ ఒపెరా ఇయర్బడ్లను అనుకూలీకరించవచ్చు. తాజా బ్లూటూత్ వెర్షన్తో, స్థిరమైన మరియు విశ్వసనీయమైన వైర్లెస్ కనెక్టివిటీ నుండి ప్రయోజనం పొందడం తో పాటుగా 10 మీటర్ల వరకు లాస్లెస్ ఆడియోని ఆస్వాదించవచ్చు. అలాగే సమాంతరంగా రెండు పరికరాలతో కనెక్ట్ చేయవద్దు. ఒపెరా తో సంగీత ప్రియులకు అత్యుత్తమ వైర్లెస్ ఆడియో అనుభూతిని అందించడం పట్ల మేము సంతోషిస్తున్నాము" అని మివి సీఈఓ మిధులా దేవభక్తుని అన్నారు." హై-రెస్ వైర్లెస్ ఆడియో సర్టిఫికేషన్ పొందిన మొదటి బ్రాండ్గా మేము నిలవటం గర్వకారణంగా వుంది. జపాన్ ఆడియో సొసైటీ నుంచి మరే ఇతర భారతీయ బ్రాండ్ దీనిని సాధించలేకపోయింది. ఆవిష్కరణ మరియు నాణ్యత పట్ల మా నిబద్ధత వైర్లెస్ సౌండ్ యొక్క సరిహద్దులను నిజంగా పునర్నిర్వచించే ఉత్పత్తికి దారితీసింది." అని అన్నారు.

## ఇండోనేషియా కంపెనీతో లాన్సర్ కంటైనర్ లైన్స్ లిమిటెడ్ ఒప్పందం

LANCER CONTAINER LINES LTD.

భారతదేశంలోని ప్రముఖ ఇంటిగ్రేటెడ్ షిప్పింగ్, లాజిస్టిక్స్ సొల్యూషన్ ప్రొవైడర్లలో ఒకటైన లాన్సర్ కంటైనర్ లైన్స్ లిమిటెడ్, 10,000 టీఈయూలను (ట్వంటీ-ఫుట్ కంటైనర్లు, ఫార్టీ-ఫుట్ కంటైనర్లు) లీజుకు ఇవ్వడానికి ప్రముఖ ఇండోనేషియా కంపెనీ పీటీ మ్యాప్ ట్రాన్స్ లాజిస్టిక్, సురబాయాతో ఒప్పందం కుదుర్చుకుంది. లాన్సర్ కంటైనర్ లైన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఖలిక్ చతాయీవాలా, సురబయలోని పీటీ మ్యాప్ ట్రాన్స్ లాజిస్టిక్ డైరెక్టర్ ప్రఫుల్ ఝా సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.లాన్సర్ కంటైనర్ లైన్స్ లిమిటెడ్ యాజమాన్యం ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని లీజింగ్ కార్యకలాపాలను పెంచడంలో ఒక ముందడుగుగా భావిస్తుంది. తద్వారా కంపెనీ తన వ్యాపారాన్ని విస్తరించడానికి, వాటాదారుల విలువను పెంచడానికి సహాయపడుతుంది. ఈ భాగస్వామ్యం కంపెనీ ఆర్థిక పనితీరును సానుకూలంగా ప్రభావితం చేస్తుందని, సమగ్ర వృద్ధికి దారితీస్తుందని, ఫలితంగా దాని మార్కెట్ స్థానం బలపడుతుందని భావిస్తున్నారు.
ఈ సందర్భంగా లాన్సర్ కంటైనర్ లైన్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ ఖలిక్ చతాయీవాలా మాట్లాడుతూ, "మా కంటైనర్ వాహనాలను విస్తరించడం, సేవా మార్గాలను ఆప్టిమైజ్ చేయడంపై దృష్టి సారించడం వల్లే కంటైనర్ల సంఖ్యలో గణనీయంగా పెరిగింది. కంపెనీ విస్తరించిన కంటైనర్ ఫ్లీట్ ఇప్పుడు 22,707 టీఈయూలుగా ఉంది. ఈ వృద్ధి వాహనాల విస్తరణ, లాజిస్టిక్స్ ఆప్టిమైజేషన్ లో మా వ్యూహాత్మక పెట్టుబడులను ప్రధానంగా చూపిస్తుంది. ప్రపంచ వాణిజ్యంలో పెరుగుతున్న డిమాండ్లను తీర్చే మా సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. కొత్త వాణిజ్య మార్గాలను అన్వేషించడం, సరుకుకు డిమాండ్ ఉన్న బహుళ గమ్యస్థానాలకు కంటైనర్లను రవాణా చేయడం ద్వారా కంపెనీ తన పరిధిని విస్తరిస్తోంది" అని తెలిపారు.

## సనోఫీ ఇండియా టైప్1డయాబెటిస్ ప్రోగ్రామ్

హైదరాబాద్ : టైప్ 1 డయాబెటిస్ పై తమ సామాజిక ప్రభావ కార్యక్రమం హైపోగ్లైసీ మియా, హైపర్గ్లైసీమియాను తగ్గించడానికి సంబంధించి సానుకూల ఫలితాలను అందిస్తోందని రీసెర్చ్ సొసైటీ ఫర్ ది స్టడీ ఆఫ్ డయాబెటిస్ ఇన్ ఇండియా , సనోఫీ ఇండియా లిమిటెడ్ తెలిపాయి. దాని ఫలితంగా మెరుగైన సంరక్షణ, రోగనిర్ధారణ చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నాయి. ప్రామాణిక మార్గదర్శకాల ప్రకారం పిల్లలు, యువకులను ప్రభావితం చేసే ఈ ఆటోఇమ్యూన్ తీవ్రమైన స్థితి రోగనిర్ధారణ, నిర్వహణకు వీలు కల్పించడా నికి సార్వత్రిక ప్రమాణాలతో కూడిన సంరక్షణను రూపొందించడానికి ఈ ప్రోగ్రామ్ సహాయపడింది. ఈ కార్యక్రమం రోగులకు, సంరక్షకులకు, ఆరోగ్య సంరక్షణ నిపుణులకు టైప్ 1 మధుమేహం నిర్వహణపై అవగాహనను అందిస్తుంది మరియు ఈ పరిస్థితితో జీవిస్తున్న 1,400ం నిరుపేద పిల్లలకు ఉచిత ఇన్సులిన్, సిరంజిలు, లాన్సెట్స్, గ్లూకోజ్ స్ట్రిప్స్ కోసం నిధులు అందిస్తుంది. ఈ కార్యక్రమం హైపోగ్లైకేమియాను (వారానికి 1 నుండి 4 సార్లు) ఎదుర్కొంటున్న పిల్లల సంఖ్యను 46% (వర్సెస్ 70%) మరియు హైపర్గ్లైకేమియాను (వారానికి 1 నుండి 4 సార్లు) ఎదుర్కొంటున్న పిల్లల సంఖ్యను 25% (వర్సెస్ 52%) తగ్గించింది. భారతదేశవ్యాప్తంగా టైప్ 1 డయాబెటిస్తో బాధపడుతున్న 1400ం మంది పిల్లలు ఈ సోషల్ ఇంపాక్ట్ ప్రోగ్రామ్లో చేరారు, వారిలో 72 మంది పిల్లలు తెలంగాణకు చెందినవారు. భారతదేశంలో జువెనైల్ లేదా ఇన్సులిన్ ఆధారిత డయాబెటిస్గా సూచించబడే టైప్ 1 డయాబెటిస్తో జీవిస్తున్న వ్యక్తులు, వారి సంరక్షకులు మధుమేహ నిర్వహణలో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఎందుకంటే టి1డి కి చికిత్స చేయడానికి,




నిర్వహించడానికి శిక్షణ పొందిన వైద్యులు, ఎడ్యుకేటర్స్, పోషకాహార నిపుణులు, ఇతర సహాయక సిబ్బందితో కూడిన ప్రత్యేక కేంద్రాలు చాలా తక్కువ. టి1డి కి సంబంధించి ప్రజలకు అవగాహన లేకపోవడంపై ఇతర సవాళ్లలో ముఖ్యంగా సెమీ - అర్బన్, గ్రామీణ ప్రాంతాల సామాజిక - ఆర్థిక భారం, సరైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల ను పొందడం వంటి అంశాలున్నాయి.

## దక్షిణాదికి వచ్చేసిన ఫ్లిక్స్ బస్

హైదరాబాద్ : సరసమైన మరియు పర్యావరణ అనుకూల ప్రయాణానికి గ్లోబల్ ట్రావెల్-టెక్ లీడర్ అయిన ఫ్లిక్స్బస్ ఇండియా చెన్నై మరియు హైదరాబాద్ నుండి బెంగళూరుకు రోజువారీ బస్సు సర్వీసులను ప్రారంభించడం ద్వారా దక్షిణ భారతదేశానికి తన కార్యకలాపాలను విస్తరించింది. 3 సెప్టెంబర్ 2024న, కర్ణాటక ప్రభుత్వ గౌరవనీయులైన వాణిజ్య %డ% పరిశ్రమలు, మౌలిక సదుపాయాల మంత్రి, శ్రీ ఎం బి పాటిల్, అంతర్జాతీయ ఫ్లిక్స్ నాయకులు మాక్స్ జ్యూమర్ ( సీఓఓ) మరియు సహ వ్యవస్థాపకుడు డేనియల్ క్రాస్ సమక్షంలో బెంగళూరులోని రిట్జ్ కార్ల్టన్లో చెన్నైకి వెళ్లే మార్గాన్ని ప్రారంభించారు. ఫ్లిక్స్బస్ ఇటీవల 33 నగరాలను మరియు 200ం రోజువారీ సంబంధాలను కలుపుతూ 6 కొత్త మార్గాలను పరిచయం చేయడంతో సౌత్ మార్కెట్లోకి ప్రవేశించింది. ఈ మైలురాయిపై అభినందనలు తెలిపిన కర్ణాటక ప్రభుత్వ వాణిజ్యం మరియు పరిశ్రమల మౌలిక సదుపాయాల మంత్రి ఎం బి పాటిల్ మాట్లాడుతూ , "ఫ్లిక్స్బస్ కర్ణాటక మరియు దక్షిణ భారతదేశ ప్రాంతంలోని ప్రజల



సుదూర మొబిలిటీ అవసరాలను సాంకేతికతతో నడిచే, సామూహిక రవాణా ప్రత్యామ్నాయంతో పరిష్కరిస్తుంది. ప్రజలు ఇప్పుడు పర్యావరణంపై అవగాహన పెంచుకున్నారు. మేము ఫ్లిక్స్బస్ ని కర్నాటకలో విదేశీ పెట్టుబడిదారుగా మాత్రమే కాకుండా పర్యావరణ అనుకూల మా ప్రయాణంలో భాగస్వామిగా కూడా స్వాగతిస్తున్నాము.." అని అన్నారు.

## కొచ్చిలో శాటిలైట్ అకాడమీ



గ్లోబల్ మెడికల్ టెక్నాలజీ అండ్ ఎడ్యుకేషన్ లీడర్ మెరిల్కేరళలోని ఓడరేవు నగరమైన కొచ్చిలో మెరిల్ శాటిలైట్ అకాడమీనిప్రారంభించడం ద్వారా తన హెల్త్ కేర్ ఎడ్యుకేషన్ నెట్ వర్క్ ను విస్తరించింది. ఈ చర్య శస్త్రచికిత్సా ప్రమాణాలను అభివృద్ధిచేయడానికి మరియు భారతదేశం మరియు ప్రపంచవ్యాప్తంగాఆరోగ్య సంరక్షణ నిపుణులను సాధికారం చేయడానికి కంపెనీఅంకితభావాన్ని బలపరుస్తుంది. వేగంగా మారుతున్న వైద్య ప్రపంచంలో, ఆరోగ్య సంరక్షణప్రదాతలకు నిరంతర అభ్యాసం మరియు ప్రత్యక్ష శిక్షణ చాలాముఖ్యమైనవి. ఈ అవసరాన్ని గుర్తించి, మెరిల్ శాటిలైట్అకాడమీలు సైద్ధాంతిక అభ్యాసం మరియు ఆచరణాత్మక అమలును సమతుల్యం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి, వృత్తి నిపుణులకు వారి నైపుణ్యాలను. మెరుగుపరచడాని కిమరియు ప్రపంచ సహకారంలో పాల్గొనడానికి ఒక వేదికనుఅందిస్తాయి. కేరళ యొక్క బలమైన ఆరోగ్య సంరక్షణ మౌలికసదుపాయాలలో మరియు నాణ్యమైన రోగి సంరక్షణకు ప్రాధాన్యతఇస్తూ, కొచ్చి అకాడమీ దక్షిణ భారతదేశంలోని ఆరోగ్య సంరక్షణనిపుణుల విద్యా అవసరాలను తీర్చడానికి వ్యూహాత్మకంగాఉంచబడింది. మెరిల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మనీష్ దేశ్ముఖ్ మాట్లాడుతూ,"రోగుల సంరక్షణను ముందుకు తీసుకెళ్లడానికి అందుబాటులోఉన్న, అధిక-నాణ్యత కలిగిన వైద్య విద్య కీలకమని మేమునమ్ముతున్నాము మరియు కొచ్చిలోని కొత్త మెరిల్ శాటిలైట్అకాడమీ ఆ మిషన్లో కీలకమైన భాగం. దక్షిణ భారతదేశంలోనినిపుణులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియుఇమ్మర్సివ్ శిక్షణను అందించడం ద్వారా, వారు వైద్య పురోగతిలోఅత్యాధునిక అంచులో ఉన్నారని మేము నిర్ధారిస్తాము. హెల్త్ కేర్ప్రొఫెషనల్స్ విజయం సాధించడానికి అవసరమైన వనరులనుఅందించడమే మా నిబద్ధత, ఆ ప్రయాణంలో ఈ అకాడమీ ఒకముందడుగు.

## మెక్‌డొనాల్డ్స్ నుంచి మల్టీ-మిల్లెట్ బన్

వెస్ట్లైఫ్ ఫుడ్వరల్డ్ ద్వారా నిర్వహించబడుతున్న మెక్డొనాల్డ్స్ ఇండియా (వెస్ట్ & సౌత్), అద్భుతమైన మల్టీ-మిల్లెట్ బన్ను విడుదల చేసేందుకు కేంద్ర శాస్త్ర & సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రతిష్ఠాత్మకమైన ఫుడ్ టెక్నాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, సీఎస్ఐఆర్ -సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సిఎఫ్ టిఆర్ఐ)తో భాగస్వామ్యం చేసుకుంది. ఈ ప్రత్యేకమైన, మొట్టమొదటి భాగస్వామ్యం , సీఎస్ఐఆర్ -సిఎఫ్ టిఆర్ఐ యొక్క నైపుణ్యం మరియు పోషక ఆహార ఎంపికలను అభివృద్ధి చేయడంలో మెక్డొనాల్డ్ యొక్క నిబద్ధతతో కలిపి ఆహార ఆవిష్కరణలో కొత్త శకాన్ని సూచిస్తుంది. జాతీయ పోషకాహార వారోత్సవం సందర్భంగా, ఈ ముఖ్యమైన ముందడుగు మెక్డొనాల్డ్ యొక్క పోషకాహార ప్రయాణంతో సమలేఖనం చేయబడింది, తమ ఉత్పత్తుల పోషకాహార ప్రొఫైల్ను మెరుగుపరచడంలో దాని నిబద్ధతను బలపరుస్తుంది. సీఎస్ఐఆర్ -సిఎఫ్ టిఆర్ఐ యొక్క ప్రముఖ ఆహార శాస్త్రవేత్తలు మరియు మెక్డొనాల్డ్స్ ఇండియా (డబ్ల్యు & ఎస్) సంయుక్తంగా సృష్టించిన కొత్త మల్టీ-మిల్లెట్ బన్లో ఐదు పోషకాలు అధికంగా ఉండే , పెద్ద మరియు చిన్న తృణ ధాన్యాలు (మిల్లెట్లు) - సజ్జలు (బజ్రా) , రాగి, జొన్నలు (జోవర్) , వరిగెలు(ప్రోసో) మరియు అరికెలు (కోడో) ఉన్నాయి. పోషకాహార ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందిన ఈ సూపర్ఫుడ్లు గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్, తమిళనాడు, మధ్యప్రదేశ్ మరియు ఛత్తీస్గఢ్లతో సహా దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సేకరించబడ్డాయి, ఇవి స్థానిక మరియు స్థిరమైన సోర్సింగ్పై మెక్డొనాల్డ్స్ భారతదేశం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయి.
సీఎస్ఐఆర్ -సిఎఫ్ టిఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ శ్రీదేవి అన్నపూర్ణ సింగ్ మాట్లాడుతూ, "మెక్డొనాల్డ్స్ ఇండియా



(డబ్ల్యు &ఎస్)తో మా భాగస్వామ్యం అధునాతన ఆహార సాంకేతికత మరియు పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న ఉత్తమ విధానాల యొక్క వ్యూహాత్మక ఏకీకరణను సూచిస్తుంది. ఈ ఉమ్మడి ప్రయత్నం అదనపు పోషక విలువలను అందించే మెనూ ఐటెమ్లను అభివృద్ధి చేయడంలో కీలకమైన ముందడుగుగా నిలుస్తుంది. సీఎస్ఐఆర్ -సిఎఫ్ టిఆర్ఐ యొక్క అత్యాధునిక పరిశోధన సామర్థ్యాలతో, మెక్డొనాల్డ్స్ ఇండియా యొక్క కార్యాచరణ నైపుణ్యం మరియు నాణ్యత పట్ల నిబద్ధతతో కలిపి, మేము ఆహారానికి గొప్ప భవిష్యత్తును అందించే కొత్త శకానికి నాంది పలుకుతున్నామని నమ్ముతున్నాము.." అని అన్నారు.

## 3 ఫ్లాగ్ షిప్ డిజైనర్ స్టోర్స్ ప్రారంభం

హైదరాబాద్ - ఇప్పుడు హైదరాబాద్ దేశంలోనే అతిపెద్ద డిజైనర్ హబ్ గా అవతరించింది. దానికి కారణం భారతదేశంలోనే ప్రముఖ డిజైనర్లుగా పేరుపొందిన రాహుల్ మిశ్రా, అబ్రహం మరియు ఠాకూర్-సత్యపాల టీమ్ ఇక్కడ తమ ఫ్లాగ్ షిప్ స్టోర్స్ ని ప్రారంభించారు. ఇవి హైదరాబాద్ లోని సత్వా సిగ్నేచర్ టవర్ లో ఏర్పాటు చేశారు. ఈ ల్యాండ్మార్క్ ఈవెంట్ ద్వారా హైదరాబాద్ ఫ్యాషన్ ల్యాండ్స్కేప్ సరికొత్తగా పునర్నిర్వచించబడుతుంది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో లగ్జరీ రిటైల్ మరియు హై-ఎండ్ డిజైన్కు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుంది. హైదరాబాద్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. అందులోనూ వస్త్రాలపరంగా కూడా హైదరాబాద్ కు ఎంతో ఘనమైన చరిత్ర ఉంది. ఈ నగరం గొప్ప సాంస్కృతిక వస్త్రాలతో నిండిన నగరం. కళాత్మకత, వస్త్రాలు మరియు చేతిపనులు ఇక్కడ ఎంతో పేరు ప్రఖ్యాతులుగాంచాయి. ఈ నగరం యొక్క శక్తివంతమైన సాంస్కృతిక వారసత్వం మరియు సమకాలీన ఫ్యాషన్ రెండించి మిళితంగా ఉంటుంది. అందుకే భారతదేశంలోని ప్రముఖ డిజైనర్ ల యొక్క క్రియేటివ్ విజన్ ను దర్శించడానికి ఇది సరైన వేదికగా మారుతుంది. అత్యంత కష్టమైన హస్తకళకు మరియు వస్త్రాల యొక్క వినూత్న వినియోగానికి ప్రసిద్ధి చెందిన రాహుల్ మిశ్రా తన స్పెషల్ కలెక్షన్ ను హైదరాబాద్కు తీసుకువచ్చారు. ఆయనతో పాటు ప్రఖ్యాత అబ్రహం & ఠాకోర్ లేబుల్ వెనుక ఉన్న క్రియేటివ్ విజనరీస్ అయినటువంటి డేవిడ్ అబ్రహం మరియు రాకేష్ ఠాకోర్ కూడా తమ స్పెషల్ కలెక్షన్ ను హైదరాబాద్ వాసుల కోసం అందుబాటులోకి తీసుకువచ్చారు. డేవిడ్ అబ్రహం మరియు రాకేష్ ఠాకోర్ ని ముద్దుగా 'మాస్టర్స్ ఆఫ్ మినిమలిజం' అని పిలుస్తారు. వారు తమ క్రాఫ్ట్-ఆధారిత మరియు సమకాలీన డిజైన్లను వినియోగదారులకు అందిస్తారు. మరోవైపు ఐకానిక్ చీరలు మరియు సమకాలీన ఫ్యూజన్ దుస్తులకు ప్రసిద్ధి



చెందారు సత్య పాల్. సత్య పాల్ చీరలు స్టోర్ లైనప్కు గ్లామర్ మరియు గ్రేస్ను జోడిస్తాయి. సినీ సెలబ్రిటీలు అయినటువంటి శోభితా ధూళిపాళ్ల, తమన్నా భాటియా, సుధా రెడ్డి, నిహారిక కొణిదెల, పింకీ రెడ్డి ఈ గ్రాండ్ ఈవెంట్ కు హాజరయ్యారు. ఇంతమంది ప్రముఖులు మరియు సెలబ్రిటీలు హాజరైన దాన్ని బట్టి మనం గమనిస్తే... ఫ్యాషన్ ఇండస్ట్రీపై సెలబ్రిటీలకు మరియు ప్రజలకు ఉన్న ఇష్టాన్ని మరోసారి చాటిచెప్పినట్లు అయ్యింది. సత్వ సిగ్నేచర్ టవర్లో ఈ ఫ్లాగ్ షిప్ స్టోర్స్ ని ప్రారంభించారు. దీనిద్వారా ప్రపంచ ఫ్యాషన్ రంగంలో ప్రముఖ ప్లేయర్ గా హైదరాబాద్ ఎదగడానికి ఇది ఒక అద్భుతమైన ముందడుగుగా చెప్పవచ్చు.

## మొబైల్ ఇండియాకు చేరుకున్న డాల్బీ అట్మోస్




2024- లీనమయ్యే వినోద అనుభవాలలో అగ్రగామిగా ఉన్న డాల్బీ లేబొరేటరీస్, డాల్బీ అట్మోస్ ఆడియో ఇప్పుడు, భారతదేశంలోని యువత అత్యంత ఇష్టపడే బ్యాటిల్ రాయల్ గేమ్లో అందుబాటులోకి వచ్చిందని దాని రూపకర్తలు క్రాఫ్టాన్ ప్రకటించింది. బీజీఎంఐ అరేనా లేదా టీమ్ డెత్ మ్యాచ్ మోడ్లో, గేమింగ్ అనుభవంలో వాస్తవంలో వినిపించే శబ్దాన్ని అగ్రస్థానంలో ఉంచుతుంది. ఈ భాగస్వామ్యంతో భారతదేశంలోని డాల్బీ అట్మోస్-అందుబాటులో ఉన్న ఆండ్రాయిడ్ మొబైల్ పరికరాల వినియోగదారులు డాల్బీ అట్మాస్లో బీజీఎంఐని మరింత చక్కగా ఆస్వాదిస్తారు. దీనితో మొబైల్ ప్లేయర్లు డాల్బీతో తమ అభిమాన గేమ్ను మరింత ఎక్కువగా ఇష్టపడతారు. క్రాఫ్టాన్ ఇండియా బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ సిద్దార్థ్ మెహ్రోత్రా మాట్లాడుతూ, "మొబైల్ గేమింగ్లో సౌండ్ అనేది ఒక పరివర్తన మూలకం. బీజీఎంఐ కి అద్భుతమైన డాల్బీ అట్మోస్ ఇమ్మర్సివ్ ఆడియో అనుభూతిని అందించడం పట్ల మేము చాలా థ్రిల్ అయ్యాము. డాల్బీ అట్మోస్ గేమింగ్ అనుభవాన్ని గణనీయంగా పెంచుతుంది. ఆటగాళ్లకు మరింత మమేకమైన ఎంగేజ్మెంట్ను అందిస్తుంది. క్రాఫ్టాన్లో, మొబైల్ గేమింగ్ పరిమితులను అధిగమించాలనే మా అభిరుచి, తాజా ఆవిష్కరణలను అన్వేషించేందుకు, ఏకీకృతం చేస్తూ మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది. మా ఆటగాళ్ల స్పందన చూసి మేము సంతోషిస్తున్నాము. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని అనుభవాలను అందించడానికి ఎదురుచూస్తున్నాము" అని పేర్కొన్నారు. "భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన మొబైల్ గేమ్లలో ఒకటైన బీజీఎంఐ కి డాల్బీ అట్మాస్ ఇమ్మర్సివ్ ఆడియోను అందించడం పట్ల మేము సంతోషంగా ఉన్నాము" అని డాల్బీ లేబొరేటరీస్ డైరెక్టర్ మార్కెటింగ్ - ఇండియా సమీర్ సేథ్ తెలిపారు. "డాల్బీ అట్మోస్తో, పోరాట శబ్దాలు సజీవంగా వినిపించడంతో ఆటగాళ్లు తమ ఆటలో మరింత మమేకం అయ్యేందుకు అవకాశం ఉంటుంది. తద్వారా వారు తమ పరిసరాల్లోని సూక్ష్మ వివరాలను ఎంచుకొని వాటిని తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకోవచ్చు. క్రాఫ్టాన్ మరియు షవోమీ వంటి పరికర తయారీదారులతో మా సహకారం వినియోగదారులకు వారి మొబైల్ పరికరాలలో ఈ అద్భుతమైన డాల్బీ అట్మోస్ గేమింగ్ అనుభవాన్ని సులభంగా, అంతరాయం లేకుండా అందుకునేందుకు అవకాశం కల్పిస్తుంది" అని వివరించారు. షవోమీ ఇండియా సీఎంఓ అనుజ్ శర్మ మాట్లాడుతూ, "భారతీయ ప్రేక్షకులకు గేమింగ్ ఒక ముఖ్యమైన అభిరుచిగా మారింది. వినియోగదారులు ఇప్పుడు తమ స్మార్ట్ఫోన్లలో లీనమయ్యే, నిజమైన జీవిత అనుభవాలను కోరుకుంటున్నారు. మొబైల్ గేమింగ్ అనుభవాన్ని కొత్త శిఖరాలకు తీసుకువెళ్లేందుకు డాల్బీ మరియు క్రాఫ్టన్తో భాగస్వామ్యం అయ్యేందుకు షవోమీ ఉత్సాహంగా ఉంది. రెడ్మి నోట్ 13 ప్రో 5జి లో డాల్బీ అట్మోస్ని బీజీఎంఐకి అనుసంధానం చేయడం ద్వారా, మేము గేమ్లను యాక్షన్కి దగ్గరగా తీసుకువస్తున్నాము. ప్రతి క్షణాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా మరింత స్పష్టంగా మరియు ఉత్కంఠభరితంగా మారుస్తున్నాము" అని వివరించారు.

### మెర్సిడెస్ బెంజ్ నుంచి
## ఎలెక్ట్రిక్ వాహనం మేబచ్ లాంచ్




పూణే : భారత దేశపు అత్యంత ఆమోదించదగ్గ విలాసవంతమైన కార్ తయారీదారుడు మెర్సిడెస్- బెంజ్ ఈరోజు భారత దేశంలో అత్యధిక విలాసవంతమైన కార్ తయారీదారుడిని మరలా నిర్వచించింది. మెర్సిడెస్- మేబచ్ ఈ క్యూ ఎస్ 680 ఎస్ యు వి అనేది అత్యాధునిక ఆటోమోటివ్ ఎక్సలెన్స్ మరియు ఎలక్ట్రో మొబిలిటీతో కలిపి విలాసవంతమైన లగ్జరీ యొక్క అంతిమ శిఖరం. ఈ వినూత్నమైన వాహనం భారత దేశంలో కొత్త తరంలో ఉంది మరియు అది పూర్తి ఎలెక్ట్రిక్ అత్యధిక సామర్థ్యం కలిగిన విలాసవంతమైన ఎస్ యు వి విభాగాన్ని ప్రవేశ పెట్టింది. ఎస్ యు వి యొక్క డిజైన్ కార్ల్ మేబచ్ యొక్క మాక్సిం కి న్యాయం చేసింది 'ఏది మంచిగా ఉంటే అది అందంగా కూడా ఉంటుంది' .మెర్సిడెస్-మేబాక్ ఈక్యూఎస్ ఎస్ యూ వి అత్యంత విలాసవంతమైన మరియు సౌకర్యవంతమైన ఆల్-ఎలక్ట్రిక్ ఎస్యూవీ మరియు టాప్-ఎండ్ ఆల్-ఎలక్ట్రిక్ లగ్జరీ ఎస్యూవీ విభాగంలో బెంచ్మార్కు పునర్నిర్వచిస్తుంది. మేబాచ్ ఈక్యూఎస్ ఎస్ యూవీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మేబాక్ ప్రత్యేకతతో మిళితం చేసి, సౌండ్ ఎక్స్ పీరియన్స్ నుంచి లైట్ డిస్ ప్లేల వరకు, సున్నితమైన పదార్థాల నుంచి సువాసన, డ్రైవింగ్ కంఫర్ట్ వరకు అన్ని ఇంద్రియాలకు సంపూర్ణ లగ్జరీ అనుభవాన్ని అందిస్తుంది. ఎలక్ట్రిక్ యుగంలో కూడా మెర్సిడెస్-మేబాచ్ ప్రతి విషయంలోనూ "అధునాతన లగ్జరీ"ని ప్రదర్శిస్తుంది. బ్రాండ్ యొక్క శైలి వ్యక్తీకరణ అందం, శుద్ధి మరియు గ్రేస్ కలిగి ఉంటుంది. దాని వాతావరణం ప్రత్యేకమైన క్షణాలను సృష్టిస్తుంది- మరియు పూర్తిగా అభిలషణీయమైనదాన్ని సృష్టిస్తుంది. మెర్సిడెస్ బెంజ్ యొక్క పరిపూర్ణతను మెర్సిడెస్-మేబాచ్ ప్రత్యేకతతో కలపడం ద్వారా ఇది సాధించబడుతుంది.

## గణేష్ చతుర్థి కోసం పేటీఎం ట్రావెల్ కార్నివాల్ సేల్స్




భారతదేశపు ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ మరియు క్యూఆర్ మరియు మొబైల్ చెల్లింపుల మార్గదర్శకుడు పేటీఎం బ్రాండ్ను కలిగి ఉన్న వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ సెప్టెంబరు 5 నుండి 9వ తేదీ వరకు పేటీఎం ట్రావెల్ కార్నివాల్ సేల్ను ప్రకటించింది, ఇది వినియోగదారులకు విమాన, రైలు, పై ప్రత్యేక తగ్గింపులను అందిస్తోంది. మరియు బస్సు టిక్కెట్లు. ఈ పరిమిత-కాల ఆఫర్ పండుగ ప్రయాణాన్ని మరింత సరసమైనదిగా చేయడానికి రూపొందించబడింది. ఫ్లైట్ బుకింగ్ల కోసం, పేటీఎం ప్రోమో కోడ్ "ఫ్లైఎక్సిస్"ని ఉపయోగించి ఏక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా చేసే చెల్లింపులపై ?1,500 వరకు ఫ్లాట్ 12% తగ్గింపును అందిస్తోంది. అంతర్జాతీయ విమానాలలో, వినియోగదారులు "ఇంటెల్ ఏక్సిస్"తో ?5,000 వరకు 10% తగ్గింపును పొందవచ్చు. అదనంగా, క్రెడిట్ కార్డ్ ఈఎంఐని ఎంచుకునే వినియోగదారులు """ఫ్లైఎక్సిస్ సెమీ"తో గరిష్టంగా ?2,000 వరకు లేదా "ఇంటెల్ఏక్సిస్ సెమీ"""తో అంతర్జాతీయ విమానాలలో ?7,500 వరకు 10% తగ్గింపుతో 12% తగ్గింపును పొందవచ్చు వినియోగదారులు "బస్ఫెస్టివ్" ప్రోమో కోడ్తో ?300 వరకు ఫ్లాట్ 12% తగ్గింపును పొందుతారు పేటీఎం"ఆడవారి కోసం బుకింగ్" ఫీచర్ను అందిస్తోంది, ఇది మహిళా ప్రయాణికులు ఇతర మహిళా ప్రయాణికుల సిఫార్సుల ఆధారంగా బస్సులను ఎంచుకోవడంలో సహాయపడుతుంది. పేటీఎంప్రతినిధి మాట్లాడుతూ, "మిలియన్ల మంది ప్రయాణికులకు విశ్వసనీయ ప్లాట్ఫారమ్గా, ప్రయాణ ప్రణాళికను వీలైనంత సౌకర్యవంతంగా మరియు సరసమైనదిగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ట్రావెల్ కార్నివాల్ సేల్తో, మేము విమానాలు, రైళ్లు మరియు బస్సులలో నమ్మశక్యం కాని డిస్కౌంట్లను అందిస్తున్నాము, ప్రయాణికులు తమ ప్రియమైన వారితో కలిసి గణేష్ చతుర్థి జరుపుకోవడం సులభం చేస్తుంది. సౌకర్యవంతమైన చెల్లింపు ఎంపికలు, అతుకులు లేని బుకింగ్ అనుభవాలు మరియు ఉచిత రద్దులు మరియు ప్రయాణ బీమా వంటి ప్రయోజనాలతో, మా కస్టమర్లందరికీ అసాధారణమైన విలువను మరియు అవాంతరాలు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము."అని అన్నారు.

### ఫిలిప్స్ కొత్త స్మార్ట్ ఐరన్
## #బర్న్ ది షర్ట్ ఛాలెంజ్




దేశీయ ఉపకరణాల పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న వెర్సుని ఇండియా, ఫిలిప్స్ డొమెస్టిక్ అప్లయెన్సెస్ మరియు ప్రీతి అనే లెగసీ బ్రాండ్లకు నిలయం, ఈరోజు భారతదేశపు అత్యంత తెలివైన స్టీమ్ ఐరన్ 8040ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. , క్రోమా మరియు విజయ్ యొక్క ఫ్లాగ్షిప్ స్టోర్లలో ఎటువంటి కాలిన గాయాలకు హామీ ఇవ్వని వారి పరిశ్రమ మొదటి ఆవిష్కరణ అనుభవాన్ని వినియోగదారునికి అందించాలనే ఉద్దేశ్యంతో చబర్న్ దిషర్ట్ ఛాలెంజ్ను స్వీకరించాలని వెర్సుని ఇండియా ముంబై మరియు ఢిల్లీలోని వినియోగదారులకు పిలుపునిచ్చింది.
వినియోగదారుని రోజువారీ ఇస్త్రీ అనుభవాన్ని మార్చడంపై దృష్టి సారించిన ఫిలిప్స్ ఒక దశాబ్దం క్రితం దాని పేటెంట్ ఆప్టిమల్టెంప్ సాంకేతికతను పరిచయం చేసింది, ఎటువంటి కాలిన గాయాలకు హామీ ఇవ్వలేదు. సంవత్సరాలుగా, వారు వినియోగదారులకు సౌకర్యం, సౌలభ్యం మరియు అవాంతరాలు లేని అనుభవాలను అందించడానికి వారి ఆఫర్లను మెరుగుపరిచారు మరియు పెంచారు. ఫిలిప్స్ గార్మెంట్ కేర్ లైనప్కి సరికొత్త జోడింపు, డిఎస్టి 8040, స్మార్ట్, యూజర్ ఫ్రెండ్లీ ఫీచర్లతో ఆధునిక గృహాల అవసరాలను తీర్చడానికి రూపొందించబడింది. ఇది దాని ప్రత్యేకమైన మరియు సొగసైన డిజైన్తో ప్రత్యేకంగా నిలుస్తుంది, ప్రతిరోజూ ఇస్త్రీ చేయడం ఒక బ్రీజ్గా మారుతుంది. వెర్సుని ఇండియా హోమ్ సొల్యూషన్స్ లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పూజా బైడ్ మాట్లాడుతూ, "నేటి వేగవంతమైన ప్రపంచంలో, వినియోగదారులు అనేక పనులను మోసగిస్తున్నందున, వారికి రోజువారీ పనులను సులభతరం మరియు సమర్థవంతంగా చేసే నమ్మకమైన ఉత్పత్తులు అవసరం. వెర్సునీలో, వినియోగదారుల నొప్పి పాయింట్లను అర్థం చేసుకోవడం ద్వారా మరియు వారి రోజువారీ అనుభవాలను మెరుగుపరిచే పరిష్కారాలను అందించడం ద్వారా 'ఇళ్లను గృహాలుగా మార్చడం' అనే మా బ్రాండ్ వాగ్దానాన్ని బలోపేతం చేయడానికి మేము నిరంతరం కృషి చేస్తాము అని అన్నారు.

# భారత న్యాయ వ్యవస్థలో కొత్త అధ్యాయం



పట్నా: భారత న్యాయవ్యవస్థలో ఇటీవల నూతన అధ్యాయం మొదలైంది. ఈ ఏడాది జులై 1 నుంచి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియమ్(బీఎస్ఏ) అమల్లోకి వచ్చాయి. కాగా.. ఈ కొత్త నేర చట్టాల కింద తాజాగా తొలి శిక్ష పడింది. ఓ హత్య కేసుకు సంబంధించి బిహార్లో ఇద్దరికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. ఘటన జరిగిన 48 రోజుల్లోనే వారికి దోషులుగా తేల్చి శిక్ష ఖరారు చేయడం గమనార్హం. బిహార్ లోని శరణ్ జిల్లాలో జులై 17న మూక హత్యలు జరిగాయి. ధనాదిహ్ గ్రామానికి చెందిన తారకేశ్వర్ సింగ్ కుటుంబంపై దుండగులు దాడి చేశారు. డాబాపై నిద్రిస్తున్న వారిని విచక్షణా రహితంగా పొడిచారు. ఈ ఘటనలో తారకేశ్వర్, ఆయన ఇద్దరు కుమార్తెలు ప్రాణాలు కోల్పోగా.. భార్య తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు.ఈ క్రమంలోనే దాడికి పాల్పడిన సుధాన్షు కుమార్, అంకిత్కు పోలీసులు అరెస్టు చేశారు. ఘటన జరిగిన 14 రోజుల్లోనే వీరిపై ఛార్జిషీట్ దాఖలుచేశారు. విచారణ జరిపిన న్యాయస్థానం వీరిద్దరినీ దోషులుగా తేలుస్తూ వీరికి జీవిత ఖైదు విధిస్తూ సెషన్స్ కోర్టు శిక్ష ఖరారు చేసింది. దీనిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ కొత్త నేర చట్టాల కింద దేశంలో తొలి శిక్ష ఇదేనని తెలిపారు.

# ప్రధాని మోడీకి బైడెన్ ఫోన్ కాల్



● బంగ్లాదేశ్ అనిశ్చితి.. రాజకీయ అస్థిరతపై ఆరా ● ప్రజల భద్రత, ప్రజాస్వామ్య సంస్థల భవిష్యత్తు గురించి చర్చలు ● త్వరగా సాధారణ స్థితి నెలకొల్పాల్సిన అవసరం ఉందన్న అమెరికా ● భారత్, అమెరికా మధ్య చర్చల గురించి శ్వేతసౌధం ప్రకటన

వాషింగ్టన్: ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఫోన్కాల్లో సంభాషించుకున్నారని తాజాగా వైట్హౌస్ వెల్లడించింది. బంగ్లాదేశ్లో నెలకొన్న అనిశ్చితిపై గతవారం వారిద్దరూ తమ ఆందోళనలను పంచుకున్నారని తెలిపింది. ఆ దేశంలో ప్రజల భద్రత, ప్రజాస్వామ్య సంస్థల భవిష్యత్తు గురించి బైడెన్ తన ఆందోళనను వెలిబుచ్చారని పేర్కొంది. ప్రధాని మోదీ–జో బైడెన్ ఫోన్కాల్లో మాట్లాడుకున్నారని వైట్హౌస్ వెల్లడించింది. ఇదివరకు భారత్ కూడా ఈ ఫోన్కాల్ గురించి వెల్లడించింది. బంగ్లాలో మైనారిటీలు, ముఖ్యంగా హిందువుల భద్రత, త్వరగా సాధారణ స్థితిని నెలకొల్పాల్సిన అవసరాన్ని చాటిచెప్పినట్లు తెలిపింది.రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో ప్రధానిగా ఉన్న హసీనా ఇటీవల వైదొలగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన యంత్రాంగానికి మహమ్మద్ యూనస్ సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరిగిన ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. అలాగే హసీనాపై పలు కేసులు నమోదయ్యాయి. హసీనా, ఆమె బంధువుల దౌత్య పాస్పోర్టును తాత్కాలిక ప్రభుత్వం రద్దు చేసింది. షేక్ హసీనాను భారత్ తమ దేశానికి అప్పగిస్తుందా, లేదా అని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ప్రశ్నించిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మీడియా వివరాల ప్రకారం విదేశీ వ్యవహారాల సలహాదారు ఎండీ తౌహిద్హుస్సేన్ మీడియాతో మాట్లాడుతూ హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం ఏమైనా చేస్తుందని పేర్కొన్నారు. ఆమెను బంగ్లాకు అప్పగించాలని భారత్ను ఎన్నిసార్లు అడిగినా జవాబు లేదని అసహనం వ్యక్తంచేశారు. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్పైనే ఉందని వ్యాఖ్యానించారు. భారత్తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల విషయంలో హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తేల్చిచెప్పింది.

# యువత ఓట్ల కోసం సీక్రెట్ వెపన్ ఉపయోగిస్తా

● ఎన్నికల ప్రచారంలో కొడుకును రంగంలోకి దింపిన ట్రంప్



వాషింగ్టన్: మరికొద్ది నెలల్లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు కమలా హారిస్, డొనాల్డ్ ట్రంప్ విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యంగా ఈసారి ఎన్నికల్లో జనరేషన్ జీ ఓటర్లు కీలక పాత్ర పోషించనున్నారు. దీంతో 41 మిలియన్ల మంది యువ ఓటర్లపై అభ్యర్థులు ప్రధానంగా దృష్టి సారించారు. సోషల్ ఇన్ఫ్లుయెన్సర్లతో వీరిని అకట్టుకునేందుకు కమలా హారిస్ ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జనరేషన్ జీను ఆకట్టుకునేందుకు తన వద్ద ఓ 'సీక్రెట్ వెపన్' ఉందన్నారు. మరి ఆయన చెప్పిన సీక్రెట్ వెపన్ ఎవరంటే.. స్వయానా ఆయన కుమారుడు బారన్ ట్రంప్. ఈ ఎన్నికల్లో తన 17 ఏళ్ల కుమారుడే తనకు 'ట్రంప్ కార్డ్' అని అంటున్నారీ మాజీ అధ్యక్షుడు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన 'సీక్రెట్ వెపన్' గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "బారన్ ఓ మంచి కుర్రాడు. నా దృష్టిలో అతడు ఎప్పటికీ చిన్నపిల్లాడే. నా కుమారుడు ఓ మంచి అథ్లెట్. చాలా తెలివైన వ్యక్తి. ప్రజల దృష్టిని ఆకర్షించాడు. యువతను ఆకట్టుకోవడం ఎలాగో అతడికి బాగా తెలుసు. జనరేషన్ జీ ఓటర్ల విషయంలో మేం విజయం సాధించినట్లే" అని ట్రంప్ చెప్పారు.
ట్రంప్–మెలానియాల కుమారుడైన బారన్ కొంతకాలంగా రాజకీయాల్లో చురుగ్గా ఉంటున్నాడు. ఆ మధ్య ఫ్లోరిడాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. ఇదిలా ఉండగా.. తాజాగా వెలువడుతున్న సర్వేల్లో ట్రంప్, హారిస్ మధ్య హెూరాహెూరీ పోటీ నెలకొంది. అయితే యువ ఓటర్లలో మాత్రం హారిస్ కంటే మాజీ అధ్యక్షుడు నాలుగు పాయింట్లు ముందంజలో ఉన్నారు. అటు ప్రచారంలోనూ ట్రంప్ ఈ ఓటర్లపై ప్రత్యేక దృష్టిసారించారు.

# భారత్ లోనూ 'సింగపూర్'లు సృష్టిస్తాం: మోడీ

● అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ మోడల్ ● సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ తో మోడీ చర్చలు ● కేవలం భాగస్వామ్య దేశం కాదు.. లక్ష్యాల సాధనకు సహకరించుకోవడం ఆనందంగా ఉంది: మోడీ



సింగపూర్: అభివృద్ధి చెందుతున్న దేశాలకు సింగపూర్ ఓ నమూనా అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్ కూడా స్వయంగా అనేక 'సింగ్పూర్'లను సృష్టించాలనుకుంటోందన్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ఆ దేశ ప్రధాని లారెన్స్ వాంగ్తో చర్చలు జరిపారు. ఇది కేవలం ఇది భాగస్వామ్య దేశం కాదని.. అభివృద్ధి చెందుతోన్న దేశాలకు సింగపూర్ ఓ స్ఫూర్తి అని అభివర్ణించారు. "భారత్లో అనేక సింగపూర్లను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీన్ని సాధించేందుకు మనం సహకరించుకోవడం సంతోషంగా ఉంది. మంత్రుల స్థాయిలో నిర్వహించిన చర్చలు ఇందుకు ఓ మార్గనిర్దేశం అవుతాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.
ప్రధానిగా లారెన్స్ బాధ్యతలు చేపట్టిన తొలిసారి భేటీ అయ్యామని గుర్తుచేసిన మోదీ.. యువ నాయకత్వంలో సింగపూర్ మరింత పురోగతి సాధిస్తుందని ఆకాంక్షించారు. నైపుణ్య శిక్షణ, డిజిటలైజేషన్, మొబిలిటీ, తయారీ, సెమీకండక్టర్లు, ఏఐ, ఆరోగ్య సంరక్షణ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాల్లో సహకరించుకోవడంపై ఇరువురం చర్చించామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదిలాఉంటే, సింగపూర్ ప్రధానిగా లారెన్స్ వాంగ్ మే నెలలో బాధ్యతలు చేపట్టారు. రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన లీ సీన్ లూంగ్ (72) వైదొలగడంతో డిప్యూటీ పీఎంగా ఉన్న లారెన్స్ ఆ బాధ్యతలు చేపట్టిన సంగతి తెలిసిందే.

**సెమీ కండక్టర్ కంపెనీని సందర్శించిన మోడీ:** సింగపూర్ పీఎం వాంగ్ ఆహ్వానం మేరకు రెండు రోజుల పర్యటనకు అక్కడికి వెళ్లిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గురువారం సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రముఖ కంపెనీ అయిన ఏఈఎం హెూల్డింగ్స్ లిమిటెడ్ను సందర్శించారు. ఇద్దరు నేతలు గ్లోబల్ సెమీకండక్టర్ పరిశ్రమలో కంపెనీ పాత్ర, దాని కార్య కలాపాలు, భారతదేశం కోసం ప్రణాళికల గురించి చర్చిస్తున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్ అక్కడి సెమీకండక్టర్ ఎకోసిస్టమ్ అభివృద్ధి, భారత్తో సహకారానికి ఛాన్సులపై ప్రధాని మోడీకి తెలియజేసింది.సింగపూర్లో శిక్షణ పొందుతున్న భారతీయ ఇంటర్న్లతో పాటుఎంటర్ప్రైజ్ సింగపూర్ ఇండియా రెడీ టాలెంట్ ప్రోగ్రామ్ కింద భారతదేశాన్ని సింగపూర్ ఇంటర్న్లు సందర్శించారు. పని చేస్తున్న భారతీయ ఇంజనీర్లను ప్రధాన మంత్రి మోడీ కలుసుకుని వారితో సంభాషించారు. ఈ సందర్భంగా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నుంచి 13 తేదీల్లో గ్రేటర్ నోయిడాలో జరగనున్న సెమికాన్ ఇండియా ఎగ్జిబిషన్లో పాల్గొనాల్సిందిగా సింగపూర్ సెమీకండక్టర్ కంపెనీలను భారత ప్రధాని ఆహ్వానించారు. సింగపూర్లో బాగా అభివృద్ధి చెందిన చాలా సెమీకండక్టర్ పరిశ్రమలు ఉన్నాయి. భారత్లో చిప్ల తయారీకి కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిన నేపథ్యంలో రెండు దేశాల మధ్య స్నేహపూర్వక, మెరుగైన వాణిజ్య అవకాశాల పరంగా మోడీ పర్యటన కీలకమైంది.

# ఉక్రెయిన్‌తో శాంతి చర్చలకు సిద్ధం

● భారత్, చైనా, బ్రెజిల్ సహకరించాలి: పుతిన్



మాస్కో: దాదాపు రెండు న్నరేళ్లుగా ఎడతెరిపిలేని దాడులతో ఉక్రెయిన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్న రష్యా తాజాగా శాంతి చర్చల ప్రస్తావన తెచ్చింది.కీవ్తో చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు మాస్కో–కీవ్ మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. ఇప్పటికే యుద్ధం మొదలైన తొలి వారంలోనే తుర్కియేలోని ఇస్తాంబుల్లో కుదిరిన ప్రాథమిక ఒప్పందాన్ని ఉక్రెయిన్ అమల్లోకి తేలేదని ఆయన విమర్శించారు. ఆ ఒప్పందం ఆధారంగానే భవిష్యత్తులో శాంతి చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. వ్లాదివాస్తోక్లో జరుగుతున్న ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు సందర్భంగా పుతిన్ ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం వెల్లడించారు. తాము ఉక్రెయిన్తో చర్చలకు సిద్ధంగానే ఉన్నమన్నారు. తాము ఎన్నడూ వాటిని తిరస్కరించలేదని గుర్తు చేశారు. అసంబద్ధ డిమాండ్ల ఆధారంగా వీటిని చేపట్టలేమని పుతిన్ చెప్పారు. "ఇస్తాంబుల్లో జరిగిన చర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడి ప్రతినిధుల బృందం ఒప్పందంపై సంతకం చేసింది. అంటే ఆ షరతులపై ఉక్రెయిన్ సంతృప్తిగా ఉన్నట్లే లెక్క. అమెరికా, ఐరోపాల ఒత్తిడి కారణంగానే ఇది అమల్లోకి రాలేదు. రష్యాను వ్యూహాత్మకంగా ఓడించాలని కొన్ని ఐరోపాదేశాలు కలగంటున్నాయి' అని పుతిన్ వివరించారు..మరోవైపు క్రెమ్లిన్లో పుతిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ శాంతి ప్రక్రియలో భారత్ కీలకమని పేర్కొన్నారు. ఆయన ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరం వద్ద ఓ పత్రికప్రతినిధితో మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ–పుతిన్ మధ్య నిర్మాణాత్మక, స్నేహపూర్వక సంబంధాలున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధాన భాగస్వాములతో నేరుగా మాట్లాడే అవకాశం ఉందన్నారు. ఇక మోదీకి మాస్కో, కీవ్, వాషింగ్టన్తో ఉన్నాయని.. దిల్లీ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొని శాంతికి బాటలు వేయవచ్చన్నారు.మరోవైపు ఈ యుద్ధంలో తమ వైఖరిని కూడా క్రెమ్లిన్ తేల్చిచెప్పింది. ఉక్రెయిన్లో తన లక్ష్యాలు సాధించేంత వరకు రష్యా సైనిక చర్యను కొనసాగిస్తుందని పెస్కోవ్ పేర్కొన్నారు. అమెరికా, ఐరోపా దేశాలకు దౌత్య పరిష్కారంలో ఆసక్తి లేదని విమర్శించారు. విదేశీ సైనిక నిపుణులు ఉక్రెయిన్లో చేపట్టిన యుద్ధ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఆరోపించారు. అమెరికా ఎన్నికలపై పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్తో పోలిస్తే కమలాహారిస్ను అంచనావేయడం తేలికని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ మంత్రి వర్గంలో జరుగుతున్న మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవేవీ శాంతి చర్చలపై పెద్దగా ప్రభావం చూపించవని అభిప్రాయపడ్డారు.

# ఆ హైజాక్ వెనక పాకిస్థాన్ హస్తం



ఢిల్లీ: ఇండియన్ ఎయిర్లైన్స్కు చెందిన ఐసీ 814 హైజాక్ వెనకాల పూర్తిగా పాకిస్థాన్ హస్తం ఉందని మాజీ దౌత్యవేత్త గోపాలస్వామి పార్థసారథి పేర్కొన్నారు. తాజాగా ఈ విమానం హైజాక్పై నెట్ఫ్లిక్స్లో వెబ్సిరీస్ విడుదలైంది.

● మాజీ దౌత్యవేత్త గోపాలస్వామి పార్థసారథి ● పాకిస్థాన్‌లో భారత రాయబారిగా పనిచేసిన గోపాలస్వామి ● ఐసీ 814 హైజాక్ ఘటన టైంలో పాక్ లోనే ఉన్న పార్థసారథి ● ఐఎస్ఐ స్పందించిన తీరును బయటపెట్టిన మాజీ దౌత్యవేత్త

దీనిలో చూపించిన పలు అంశాలపై వివాదం చెలరేగిన నేపథ్యంలో గోపాలస్వామి స్పందన ప్రాధాన్యం సంతరించుకొంది. ఐసీ 814 హైజాక్ సమయంలో ఆయన పాకిస్థాన్లో భారత రాయబారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన తాజాగా ఇండియాటుడే పత్రికతో మాట్లాడుతూ.. నాడు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఎలా స్పందించిందనే విషయాన్ని పార్థసారథి వెల్లడించారు. "అది పూర్తిగా పాకిస్థాన్ పనే. దానిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఆ దేశస్థులే. వారు విడుదల చేయించుకొన్నవారు అక్కడి పాకిస్థానీలనే. ఈ మొత్తం వ్యవహారంలో అల్లె?దా ఉందని చెప్పడం మరీ ఊహాజనితం. పాకిస్థాన్ కోసం హైజాక్ చేసేంత బంధం దానికి లేదు" అని పేర్కొన్నారు. పాకిస్థాన్ ఐఎస్ఐ కోసం పనిచేస్తున్న కొందరు తాలిబన్లు దీనిలో ఉంటే ఉండొచ్చని పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో పాకిస్థాన్ పూర్తిగా ద్వంద్వ వైఖరిని అవలంభించిందని పార్థసారథి అభిప్రాయపడ్డారు. "మొదట తాము కచ్చితంగా వ్యవహరిస్తామని పాక్ తెలిపిందని.. కానీ, ఆ తర్వాత మాట తప్పిందని పేర్కొన్నారు. హైజాక్ జరిగిన కొన్నాళ్ల తర్వాత నేను మా అధికారిని కాందహార్ పంపించాలని భావించాను. కానీ, పాక్ అప్పటికే అన్నిరకాల గేమ్స్ మొదలుపెట్టింది. వాస్తవానికి విమానం లాహెూర్ వైపు వస్తుంటే.. అది ల్యాండ్ అయిందని తెలిసి అక్కడికి వెళ్లేందుకు నేను సిద్ధమయ్యాను. నాకు హెలికాప్టర్ కూడా కేటాయించారు. అందులో నేను బయల్దేరి సగం దూరం వెళ్లాక.. అప్పటికే విమానం టేకాఫ్ అయినట్లు తెలిపారు. హైజాకర్లతో ఐఎస్ఐకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ఈ వ్యవహారం మొత్తంలో వారితో ఆ సంస్థ అంటకాగింది" అని పేర్కొన్నారు. ఈ వెబ్సిరీస్లో ఐసీ814 హైజాక్ వ్యవహారంలో పాక్ నిఘా సంస్థకు క్లీన్ చిట్ ఇచ్చారన్న విమర్శలు తీవ్రస్థాయిలో వచ్చాయి. అంతేకాదు.. ఈ మొత్తం వ్యవహారాన్ని అఫ్గానిస్థాన్, అల్లె?దా మెడకు చుట్టే యత్నం జరిగిందన్న వాదన ఉంది.

# హసీనాకు బంగ్లా చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేయడంపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహ్మద్ యూనస్ స్పందించారు. బంగ్లాదేశ్ ఆమెను అప్పగించాలని ఇండియాను కోరే వరకు ఆమె మౌనంగా ఉండాలని కోరారు. ఇది బంగ్లాకు, భారత్కి మంచిదని చెప్పారు. భారత్తో బంగ్లా బలమైన సంబంధాలకు విలువనిస్తుండగా, " అవామీ లీగ్ మినహా ఇతర రాజకీయ పార్టీలను ఇస్లామిక్గా చిత్రీకరించి, షేక్ హసీనా లేకుండా బంగ్లాదేశ్ ఆఫ్ఘనిస్తాన్గా మారుతుందనే కథనాన్ని విడిచి న్యూఢిల్లీ ముందుకు సాగాలి" యూనస్ అన్నారు. భారత్లో కూడా ఆమె వైఖరితో ఎవరూ సుఖంగా లేరని, ఎందుకు ఆమెని తిరిగి తమకు అప్పగించాలని మేము కోరుతామని అతను చెప్పాడు. ఆమె మౌనంగా ఉంటే మేము, మా ప్రజలు ఆమెని మరిచిపోయేవాళ్లం. ఆమె తన సొంత ప్రపంచంలో ఉండేదాన్ని కూడా మరిచిపోయేవారు అని ఆయన అన్నారు. కానీ ఆమె భారతదేశంలో కూర్చొని మాట్లాడటం, ఎవరికీ ఇష్టం లేదు అని చెప్పారు. బంగ్లాదేశ్లో రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా సాగిన హింసాత్మక ఆందోళన నేపథ్యంలో ఆగస్టు 05న ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయారు. ప్రస్తుతం ఆమెకు భారత్ రాజకీయ ఆశ్రయం కల్పించింది. ఇదిలా ఉంటే, ఆమె బంగ్లా వదిలేసిన తర్వాత అక్కడ ఆమె పార్టీ అవామీ లీగ్ నేతలు, కార్యకర్తల హత్యలు చోటు చేసుకున్నాయి. దీంతో పాటు ఆమెపై బంగ్లాదేశ్లో ఉగ్రవాద, విధ్వంస నేరాలు, హత్య నేరాల కింద పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. ఆమెపై విచారణ సాగుతుందని యూనస్ ఇటీవల స్పష్టం చేశారు."ఆమె మౌనంగా ఉండాలని మేము గట్టిగా చెబుతున్నాము. ఇది మా ఫ్రెండ్లీ రిక్వెస్ట్. ఆమెకి అక్కడ(భారత్)లో ఆశ్రయం కల్పించబడింది. ఆమె అక్కడ నుంచి ప్రచారం చేస్తోంది. ఆమె సాధారణ స్థితిలో అక్కడికి వెళ్లింది కాదు. ప్రజల ఆగ్రహం తిరుగుబాటుతో ఆమె పారిపోయింది" అని చెప్పారు. బంగ్లాదేశ్ దురాగతాలకు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ ప్రజలకు న్యాయం జరిగేలా తాత్కాలిక ప్రభుత్వం కట్టుబడి ఉందని, న్యాయం జరగాలంటే ఆమెను తిరిగి దేశానికి తీసుకురావాలని యూనస్ పేర్కొన్నారు.

# కొంతమంది పోలీసులే అవినీతికి పాల్పడుతున్నారు

● కొంతమంది పోలీసులు నేరాల్లో భాగమయ్యారు ● మరికొంత మంది రాజకీయాలు చేస్తున్నారు ● పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు ● బెంగాల్ గవర్నర్ ఆనంద బోస్ ఆరోపణ



కోల్ కతా: పశ్చిమ బెంగాల్ పోలీసులే లక్ష్యంగా గవర్నర్ సి.వి.ఆనంద బోస్ తీవ్ర విమర్శలు చేశారు. పోలీసుల్లో కొంతమంది నేరాల్లో భాగమయ్యారని, అవినీతికి పాల్పడుతున్నారని, రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్కతా హత్యాచార కేసు దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు ఆరోపణలు చేసిన వేళ.. గవర్నర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "బాధితురాలి తల్లిదండ్రులు నాతో కొన్ని విషయాలు చెప్పారు. అవి చాలా హృదయ విదారకంగా ఉన్నాయి. వారు లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరాలను హెూంమంత్రి దృష్టికి తీసుకెళ్లాను. రెండు రోజుల్లో చర్యలు ఉంటాయి. బాధితురాలి తల్లిదండ్రులు సహా సమాజమంతా న్యాయం కోరుతోంది. బెంగాల్లో పాలనాయంత్రాంగం తప్పుదోవపట్టింది. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అక్రమార్కులను శిక్షించాలి. చట్టం ఉన్నప్పటికీ.. అది సక్రమంగా అమలు కావడం లేదు. కొంతమంది తప్పించుకు తిరుగుతున్నారు. పోలీసు వ్యవస్థలో కొంతమంది భ్రష్టుపట్టిపోయారు" అని గవర్నర్ ఆనంద బోస్ మీడియాతో వ్యాఖ్యానించారు.
కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు యత్నించారని, హడావుడిగా తమ కుమార్తె దహన సంస్కారాలు పూర్తి చేయించారని అంతకుముందు బాధితురాలి తల్లిదండ్రులు తెలిపిన విషయం తెలిసిందే. తమకు లంచం కూడా ఇవ్వజూపారని ఆరోపించారు. ఈ కేసుపై తొలుత కోల్కతా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే, వారు వ్యవహరించిన తీరుపై పెద్దఎత్తున విమర్శలు వ్యక్తమయ్యాయి. దీంతో కేసును కోల్కతా హైకోర్టు సీబీఐకి అప్పగించింది. ప్రస్తుతం ముమ్మర దర్యాప్తు సాగుతోంది.

# బీజేపీలో చేరిన క్రికెటర్ రవీంద్ర జడేజా



ఢిల్లీ: టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు. పాలిటిక్స్లోకి ఎంట్రీ ఇచ్చి తాజాగా బీజేపీలో చేరారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ఫొటోలను ఆయన భార్య రివాబా జడేజా సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇటీవల బీజేపీ సభ్యత్వ డ్రైవ్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే జడేజా మెంబర్ షిప్ పొందారు. కాగా, రివాబా జడేజా భార్య రివాబా సైతం 2019 నుంచి కాషాయ పార్టీలోనే ఉన్నారు. అంతేగాక గుజరాత్లోని నార్త్ జామ్నగర్ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే జడేజా తన భార్యతో కలిసి తరచూ ప్రచారం చేస్తూ రోడ్షోల్లో పాల్గొనేవారు. కానీ ఇప్పుడు అధికారికంగా బీజేపీలో జాయిన్ అయ్యారు. రవీంద్ర జడేజా ఇప్పటివరకు 72 టెస్టుల్లో 3,036 పరుగులు, 294 వికెట్లు సాధించాడు. వన్డేల్లో 197 మ్యాచ్లు ఆడి, 2,756 పరుగులు, 220 వికెట్లు తీశారు. టీ20ల్లో అతను 74 మ్యాచ్లలో 515 పరుగులు, 54 వికెట్లు పడగొట్టారు. టీ20 ప్రపంచకప్లో భారత్ విజయం సాధించిన తర్వాత జడేజా ఈ ఫార్మాట్ నుంచి తప్పుకున్నారు.

# అగ్నివీర్ సైనికులకు కేంద్రం శుభవార్త

● అగ్నిపథ్ లో మార్పుల దిశగా కేంద్రం యోచన ● 2022 జూన్ లో అగ్నిపథ్ పథకాన్నిప్రారంభించిన కేంద్రం ● మార్పులపై కసరత్తు ● కొత్త ప్రతిపాదనలు కేంద్రానికి పంపిన సైన్యం



ఢిల్లీ: కొన్ని నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల వేళ ఉత్తరాదిన చర్చకు వచ్చిన ప్రధానాంశాల్లో అగ్నిపథ్ స్కీమ్ ఒకటి. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి మోదీ సర్కారు తీసుకొచ్చిన ఈ స్కీమ్పై అప్పట్లో పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. కేంద్రంలో అధికార కూటమిలో భాగమైన జేడీయూ..'అగ్నిపథ్'ను సమీక్షించాలని డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. స్వపక్షం డిమాండ్లు, విపక్షం విమర్శల వేళ.. ఆ పథకంలో మార్పులు చేసే దిశగా కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ జాతీయమీడియా వెల్లడించింది. అగ్నిపథ్ ప్రస్తుత నిబంధనల ప్రకారం.. అగ్నివీరులుగా విధులు నిర్వర్తిస్తున్నవారు నాలుగేళ్ల తర్వాత విధుల నుంచి వైదొలగాల్సి ఉంటుంది.వారిలో 25 శాతం మందిని మాత్రమే రెగ్యులర్ సర్వీసుల్లోకి తీసుకుంటారు. అయితే ఇప్పుడు ఆ సంఖ్యను పెంచేదిశగా చర్చలు జరుగుతున్నాయని రక్షణశాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. నాలుగు సంవత్సరాల తర్వాత 50 శాతం మంది అగ్నివీరులను కొనసాగించాలని, వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచాలని సైన్యం సిఫారు చేసిందని పేర్కొన్నారు. అలాగే జీతభత్యాల్లో మార్పులు చేయొచ్చని తెలుస్తోంది. ఈ పథకంలో మార్పులకు సంబంధించి ఆర్మీ ఇప్పటికే పలు ప్రతిపాదనలు కేంద్రానికి సమర్పించింది. సైన్యంలో అంతర్గతంగా సర్వేలను నిర్వహించి వీటిని రూపొందించింది."అగ్నివీర్లుగా నియమించినవారిలో కేవలం 25శాతం మందినే తిరిగి విధుల్లో కొనసాగించడం వల్ల సైనిక బలం తగ్గే అవకాశం ఉంటుంది. దీనిని నివారించడానికి మరి కొంతమందిని కూడా తిరిగి సర్వీస్లో చేర్చుకోవాలి. ఎంతో శ్రమపడి సైనికులకు శిక్షణ ఇచ్చినప్పుడు వారి సేవలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలి"అని గతంలో నేవీవిశ్రాంత అధికారి కేబీ సింగ్ అన్నారు. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి జూన్ 2022లో అగ్నిపథ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది.పథకంపై విపక్షాలు తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. తద్వారా శిక్షణ పొందిన సిబ్బంది తమ బృందంలో చేరతారని బీఎస్ఎఫ్ చీఫ్ డైరెక్టర్ జనరల్ నితిన్ అగర్వాల్ పేర్కొన్నారు. వారికోసం 10శాతం రిజర్వేషన్ కల్పించనున్నామని తెలిపారు. తర్వాత పలు రాష్ట్రాలు కూడా వారి సేవలు వినియోగించే దిశగా ప్రకటనలు చేశాయి.



# భారీ వర్షాలకు నిండిన సింగూరు జలాశయం

● రెండు గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల
● ఈ ఏడు సాగుకు దోకా లేదన్న మంత్రి దామోదర రాజనరింహా

**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:** వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు సింగూరులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో సింగూరు ప్రాజెక్టు నిండు కుండలా మారింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యానికి నీటిమట్టం చేరుకోవడంతో గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరితో కలిసి ప్రాజెక్టు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదిలారు. ప్రాజెక్టుకు వస్తున్న వరద పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సింగూరు జలాశయానికి వరద ఉధృతి పెరుగుతుండడంతో ప్రాజెక్టు 4,6 నంబర్ల రెండు గేట్లను 1.50 మీటర్ల పైకెత్తి 16284 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 28.555 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇందులో జెన్ కో ద్వారా 2822 క్యూసెక్కులు, రెండు గేట్ల ద్వారా 16284 క్యూసెక్కుల నీటిని మొత్తం 19106 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. సింగూర్ ప్రాజెక్టు నిండడం వల్ల ఆయకట్టు రైతాంగానికి రెండు పంటల సాగుకు ఢోకా ఉండదని అన్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టాన్ని చేరుకొని జలకళ సంతరించుకోవడం సంతోషకరమన్నారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వస్తుండడంతో దిగువకు నీరు వదిలామన్నారు. ప్రాజెక్టు దిగువన ఉన్న మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సింగూరు నిండుకుండలా మారడంతో ఈ ప్రాంతమంతా సాగునీటితో సస్యశ్యామలం కానుందన్నారు. అనంతరం ప్రాజెక్టు సమీపంలోని టూరిజం పార్కును సందర్శించారు. పార్కులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మంత్రి హామీనిచ్చారు.

# ఇది మా డ్రీమ్ ప్రాజెక్టు

● హైదరాబాద్ లో 200 ఎకరాల్లో ఏఐ సిటీ నిర్మాణం
● మానవ జీవన విధానం కొత్త దిశగా మార్చనున్న ఏఐ
● ఐటీ ఉత్పత్తుల్లో తెలంగాణ చాలా వేగం గా ముందుకు వెళుతుంది..
● గ్లోబల్ సమ్మిట్ సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:** ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ పరుగులు పెడుతుందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు అన్నారు. మానవ జీవన విధానం కొత్త దిశగా మార్చనున్న ఏఐ అని తెలిపారు. ఐటీ ఉత్పత్తుల్లో తెలంగాణ చాలా వేగం గా ముందుకు వెళుతుందన్నారు. ఇప్పటికే ఏఐ ప్రభావం ఏంటో మనం అంతా చూస్తున్నామని తెలిపారు. తెలంగాణ లో ఏఐ రీసెర్చ్ కోసం పెద్ద పెద్ద యూనివర్సిటీలు, విద్య సంస్థల కోసం ఒప్పందాలు చేసుకుంటున్నామన్నారు. డీప్ ఫేక్ లాంటివి ఏఐ మాయాజాలం. ఏఐ ను ఎథికల్ బెనిఫిట్ కోసం వినియోగించాలన్నారు. హైదరాబాద్ కి దగ్గరలో 200 ఎకరాల్లో ఏఐ సిటీ నిర్మించ బోతున్నం.. ఇది మా డ్రీమ్ ప్రాజెక్టు అన్నారు. ట్రిలియన్ డాలర్ ఎకానమీ గా తెలంగాణ పరుగులు పెడుతుందన్నారు. ఏఐ గ్రోత్ లో ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఏఐ సిటీ నీ ఫ్యూచర్ లో మరింత గా విస్తరిస్తామని తెలిపారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండురోజులు (05,06 తేదీల్లో) ఈ సదస్సు జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ సదస్సును ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఇక గ్లోబల్ సమ్మిట్ లో ఏఐ రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఏఐరోడ్ మ్యాప్ లో 25 కార్యక్రమాలను ప్రభుత్వం పొందుపరిచింది. ప్రపంచం నలుమూలల నుండి 2,000 మంది వ్యక్తులు, కృత్రిమ మేధస్సు రంగంలో ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ తరహా ఏఐ సదస్సు దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో జరుగుతోంది. సమాజంపై ఏఐ ప్రభావాన్ని నియంత్రించడం, సవాళ్లను సదస్సులో చర్చించనున్నారు. ఇవాళ, రేపు రెండు రోజులపాటు ఏఐగ్లోబల్ సమ్మిట్ కొనసాగనుంది

# ప్రజాపాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..?

● కొణతం దిలీప్ అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్



**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి :** తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్ అక్రమ అరెస్ట్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..? అని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్, తెలంగాణవాది కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థ చేతగాని తనాన్ని దిలీప్ ప్రశ్నించటాన్ని రేవంత్ సర్కార్ తట్టుకోలేకపోతోంది. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చీవాట్లు పెట్టిన బుద్ధి రాలేదు. ఎలాగైనా దిలీప్ గొంతునొక్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా చెప్పకుండా అరెస్ట్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చునుకుంటే అది మీ భ్రమే. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్బంధాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత మంది పుట్టుకొస్తారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న దిలీప్‌ను తక్షణమే విడుదల చేయాలి. 9 నెలలుగా తెలంగాణలో వాక్ స్వాతంత్రం లేదు. నిరంకుశ పాలన సాగుతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు




# కాంగ్రెస్ ప్రభుత్వం వరదలను పట్టించుకోలేదు

● ఖమ్మం వరదల్లో సుభాన్ హీరో ● ప్రభుత్వం జీరో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:** పక్క రాష్ట్రం నుండి వచ్చిన రోజు కూలీ, జేసీబీ డ్రైవర్ సుభాన్ 9 మందిని కాపాడి హీరో అయ్యాడు.. ముగ్గురు మంత్రులు, ప్రభుత్వం జీరో అయ్యారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం వరదలను పట్టించుకోలేదని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర కేబినెట్‌లో మిగిలిన ఆరు మంత్రి పదవులు ఎప్పుడు భర్తీ చేస్తారో తెలియదు. భర్తీ చేసినప్పుడు సుభాన్ లాంటి ఒక దృఢమైన వ్యక్తిని మంత్రిగా పెట్టుకోండి.. ప్రజలకు ధైర్యాన్ని ఇస్తారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజులు వరదల గురించి పట్టించుకోలేదు. మూడోరోజు తీరిగ్గా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతను విమర్శించడం సిగ్గుచేటు. వరద బాధితులకు సాయం గురించి అధికారులతో సమావేశం పెట్టి ప్రతిపక్షాన్ని నిందించడం ఏమిటి? కేసీఆర్ కనిపించడం లేదని చెప్పడం ఆశ్చర్యకరం. కేసీఆర్ వ్యక్తి కాదు.. కేసీఆర్ ఒక వ్యవస్థ. తెలంగాణ ప్రతి అభివృద్ధిలో, నీళ్లలో, పంటలలో కేసీఆర్ ఉంటారని నిరంజన్ రెడ్డి తెలిపారు. ఖమ్మంలో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు, నేతలు ప్రజలకు సాయం చేయడంలో ముందున్నారు.. అది మానవీయ కోణంలో చేస్తున్న పని.. వరద బాధితులకు అండగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయి. ప్రభుత్వాలు మానవీయ దృక్పథంతో పనిచేయాలి. దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వానికి ఆ కోణం లేదు. వరదల గురించి వాతావరణ శాఖ సూచనలను ప్రభుత్వం పట్టించుకోలేదు. రైతులు పొలాలకు మందు కొట్టే విషయంలో కూడా ముందుచూపుతో వ్యవహరిస్తారు. వరద బాధితులు హాహాకారాలు చేస్తుంటే.. మంత్రులు, సీఎం తలోరకంగా మాట్లాడుతున్నారు. ముగ్గురు మంత్రులు విఫలమయ్యారని ప్రజలే చెబుతున్నారు .. ప్రజలు మీకు నవరంధ్రాలలో ఏం పోస్తున్నారో సీఎం గమనించాలి. హైదరాబాద్ నుండి కదలకుండానే సీఎం వరద ప్రాంతాలను పీఎం సందర్శించాలని చెప్పడం ఆశ్చర్యకరమని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీ అమలుకాక ప్రజలు బాధపడుతున్నారు. రుణమాఫీ విషయంలో మంత్రులకే స్పష్టత లేదు. మంత్రులు హెలికాప్టర్ లేదని చెప్పడం దురదృష్టకరం. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక, చిత్తశుద్ధి లేకనే వరదల్లో ప్రజలు నష్టపోయారు. వరదల్లో చనిపోయిన వారికి రూ.5 లక్షలు గతంలో ఉన్నదే.. గతంలో రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసిన రేవంత్ ఇప్పుడు దానిని అమలు చేయాలి. రేవంత్ ప్రతిపక్షంలో ఒకమాట.. అధికారం దక్కిన తర్వాత ఒకమాట మాట్లాడుతున్నాడు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది.. రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలి. కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్‌లో రాష్ట్రానికి రాసిన లేఖలో రూ.1300 కోట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపింది.. క్షేత్రస్థాయికి సంబంధించిన సమాచారం రాష్ట్రం పంపలేదని స్పష్టం చేసిందని నిరంజన్ రెడ్డి తెలిపారు

# కొత్త ఓటర్లకు అవకాశం

సీఈవో సుదర్శన్ రెడ్డి వెల్లడి



**తెలంగాణ బ్యూరో|ప్రతినిది:** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025.. ఆగస్ట్ 20 నుంచి ప్రారంభమైందని తెలంగాణ ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. రాబోయే నాలుగు నెలలు ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే 18 ఏళ్లు నిండిన వారందరూ, 2025 జనవరి 1 తేదీకి 18 ఏళ్లు నిండబోయే వారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఓటరుగా నమోదుకై ఏడాదిలో నాలుగు అర్హత తేదీలు ఉంటాయని.. జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 అని నాలుగు అర్హత తేదీలు ఉంటాయన్నారు. అక్టోబర్ 28 వరకు సవరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 119 నియోజకవర్గాలకి 119 ఈఆర్వోలు ఉంటారని.. బీఎల్వోల ఇంటింటికి వెళ్లి సవరణలు చేస్తారని చెప్పారు. ఒకే వ్యక్తికి నాలుగైదు ఓటర్ కార్డులు ఉంటున్నాయన్నారు. డ్రాఫ్ట్ ఎలక్ట్రల్ రోల్ జరుగుతుందని.. వాటిని రాజకీయ పార్టీలకి అందిస్తామని ఆయన చెప్పుకొచ్చారు. డ్రాఫ్ట్ ఎలక్ట్రల్ రోల్ వాళ్ళకి ఇప్పటికే ట్రైనింగ్ ఇచ్చామన్నారు. ఓటర్ కార్డ్‌కు ఆధార్ కార్డ్ లింక్ 60 శాతం వరకు అయిందని సీఈవో సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు

# పిడికిలెత్తిన గురుకుల విద్యార్థులు



**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్‌టైమ్ టీచర్లను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సీరియస్‌గా స్పందించారు. ఇక గౌలిదొడ్డి గురుకుల పాఠశాలలో తొలగించిన ఫ్యాకల్టీని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని విద్యార్థులు పిడికిలి బిగించడం అభినందనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున తమ గురువులను సన్మానించుకునే సంబరాల్లో మునిగి తేలాల్సిన విద్యార్థులను రేవంత్ ప్రభుత్వం చదువులు మానేసి ధర్నాలకు దిగేలా చేయడం దురదృష్టకరం అని హరీశ్‌రావు అన్నారు. తమ గురువులకు మద్దతుగా గురుకుల విద్యార్థులు పిడికిలి బిగించడం అభినందనీయమన్నారు. ఐఐటి, ఎన్ఐటి, నీట్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లో విద్యార్థులు ర్యాంకులు సాధించేలా వెన్నంటి నిలిచిన గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఉపాధ్యాయులను నిర్దాక్షిణ్యంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. విద్యా సంవత్సరం మధ్యలో 6200 మంది గురుకుల ఉపాధ్యాయులను తొలగించిన మీ నిర్ణయం వల్ల ఈరోజు వేలమంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఉద్యోగాల నుంచి తీసేసిన గురుకుల టీచర్లను తక్షణమే విధుల్లోకి తీసుకుని విద్యార్థుల భవిష్యత్ కాపాడాలి. తమ పిల్లల భవిష్యత్తు గురించి కలలుగన్న తల్లిదండ్రులకు ఏమని సమాధానం చెబుతారు రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు నిలదీశారు.

# మరమ్మతులు, పునరుద్ధరణకు వారంలో టెండర్లు

● నీటిపారుదల శాఖ అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశాలు ● వెంటనే పాలనా పరమైన అనుమతులు తీసుకోవాలని సూచన

**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:** భారీ వర్షాలకు తెగిపోయిన చెరువుకట్టలు, కెనాల్స్ పునరుద్ధరణకు వారం రోజుల్లో టెండర్లు పిలవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. చెరువులు, కాలువల పునరుద్ధరణతో పాటు పాక్షికంగా దెబ్బతిన్న చెరువులు, కాలువల మరమ్మతులకు కూడా టెండర్ల ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలన్నారు. వెంటనే పాలనా పరమైన అనుమతులు తీసుకుని శుక్రవారం ఉదయానికి ఆన్‌లైన్‌లో టెండర్లు అప్‌డేట్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రాష్ట్రంలో తాజాగా సంభవించిన వరదల ఉధృతికి జరిగిన నష్టంపై నీటిపారుదల శాఖాధికారులతో ఎర్రమంజిల్ కాలనీ జలసౌధలోని నీటిపారుదల శాఖ కార్యాలయం నుంచి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో



కాన్ఫరెన్స్‌లో నీటిపారుదల శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఈఎన్సీలు అనిల్ కుమార్, నాగేందర్ రావు, హరేరాం, శంకర్, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యా దాస్ నాథ్, డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇంతటి వర్షపు ఉధృతిలోనూ విధుల్లో నిమగ్నమయి పనిచేసిన నీటిపారుదల శాఖా సిబ్బందిని ఆయన అభినందించారు. అయితే అదే సమయంలో తాను స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించినపుడు కొన్ని వాస్తవాలు వెలుగు చూశాయన్నారు. రెగ్యులేటరీలు, షట్టర్లు పనిచేస్తున్నాయా లేదా అన్న పరిశీలన కనిపించలేదన్నారు. తద్వారా విపత్తులు సంభవించినప్పుడు దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఒక దగ్గర రెగ్యులేటరీ జామ్ అయ్యిందన్న ఆయన.. మరోచోట షట్టర్ ఎత్తుతుంటే తెగిపోయిందన్నారు. ఈ తరహా సంఘటనలు మరోసారి పునరావృతం అయితే ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు చోటు చేసుకుంటే అందుకు చీఫ్ ఇంజనీర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

# ప్రభుత్వం ట్యాప్ లో నా ఫోన్



**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:** తన ఫోన్ ను ప్రభుత్వం ట్యాప్ చేస్తోందని, ప్రతి ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ , ఎంపీల ఫోన్లు ట్యాపింగ్ అవుతున్నాయని, సీపీ ఫోన్ కూడా ట్యాప్ చేస్తున్నారని.. తమ ఫోన్ ట్యాప్ చేయరని గ్యారంటీ ఏమిటని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన కరీంనగర్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రుణ మాఫీ కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో కేవలం 40 శాతం మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని, ఏక కాలంలో రుణ మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు కాదా అని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఫండ్స్ కాంగ్రెస్ ఫండ్స్ కావని, ఇవి ప్రజల సొమ్మని అన్నారు. తన నియోజకవర్గంలో ఓడిపోయినోడు చెక్కులు పంచుతుండని.. తెలంగాణలో పరిపాలన దరిద్రంగా జరుగుతోందని కౌశిక్ రెడ్డి విమర్శించారు. కేంద్ర హెూం సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను అడుగుతున్నా.... పార్లమెంట్ పరిధిలో సీపీ ఫోన్ ట్యాప్ జరిగినప్పుడు ఎందుకు స్పందించరని పాడి కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. దీనిపై ఖచ్చితంగా సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాగా అధికారుల కోసం బ్లాక్ బుక్ రెడీ చేశానని.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అధికారులకు బ్లాక్ డేస్ ఉంటాయని పాడి కౌశిక్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాగా రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పింఛన్ల పెంపు గురించి మర్చిపోయారని, మూడు నెలల పింఛన్లను రేవంత్ రెడ్డి ఆపారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వంద రోజుల్లో పింఛన్లు పెంచుతామని చెప్పిన రేవంత్ రెడ్డి ఎందుకు మాట తప్పారని ప్రశ్నించారు. తాము ప్రశ్నిస్తే ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. కుటుంబానికి ఇద్దరికి పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న నియోజక వర్గాల్లో ప్రోటోకాల్స్ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. కళ్యాణలక్ష్మి చెక్కులను తమకు తెలియకుండా పంపిణీ చేస్తున్నారన్నారు. చెక్కులను ఎమ్మెల్యేకు ఇవ్వవద్దని మంత్రి ఎమ్మార్వోలకు ఆదేశాలు ఇస్తున్నారన్నారు. అధికారులు ప్రోటోకాల్ ప్రకారం చెక్కులు పంచకపోతే హై కోర్టుకు వెళ్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు

# పార్టీ దిశగా బీసీల అడుగులు

● దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడిచిపోయినా ..రాజ్యాధికారంలో వాటా కరువు ● దేశంలో 70 కోట్లకు పైగా ఉన్న బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేదు ●పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం లేదు ●దేశ ప్రధాని బీసీ అయినా..బీసీలకు ఒరిగిందేమీ లేదు ● రాజకీయ పార్టీలు ..ఇప్పటికీ ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయని బీసీల ఆగ్రహం రాజకీయ పార్టీ ఏర్పాటు చేయాలని తీర్మాణం ●కృష్ణయ్య నేతృత్వంలో పార్టీ ఏర్పాటుకు బీసీ సంఘాల డిమాండ్



**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:** బీసీలు రాజకీయ పార్టీ దిశగా అడుగులు వేస్తున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడిచిపోయినా..తెలుగు నేల పై ఒక్క బీసీ ముఖ్యమంత్రి కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కూడా 54శాతానికి పైగా ఉన్న బీసీలకు అన్యాయమే జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కాదని బీసీ కుల సంఘాలు, బీసీ ఉద్యోగ సంఘాలు ముక్త ఖంఠంతో నినదిస్తున్నాయి. తెలంగాణలోని 60 బీసీ కుల సంఘాలు, 25 బీసీ ఉద్యాగ సంఘాలు రాజకీయ పార్టీని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఒత్తిడి తెస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని హెూటల్ సెంట్రల్ కోర్టులో బీసీ సంఘాల సమావేశం జరిగింది. బీసీలు, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే రాజకీయ పార్టీ ఏర్పాటే శరణ్యమని తీర్మానించాయి. అందులో భాగంగా బీసీ ఉద్యమ నేత ఆర్.కృష్ణయ్య పై బీసీలు తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. నిత్యం ఆయన ఇంటి వద్ద వందల మంది బీసీ సంఘాల నేతలు చర్చలు జరుపుతున్నారు. రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండా రాజకీయ పార్టీలు తమ సామాజిక వర్గాన్ని ఓటు బ్యాంకుగానే పరిగణిస్తున్నాయని బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా..ఇప్పటి వరకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించడంలో పాలకులు వివక్ష చూపుతన్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు న్యాయం జరుగలేదని, ప్రత్యేక తెలంగాణలో అయినా తమ సామాజిక వర్గానికి న్యాయం జరుగుందని ఆశించి భంగపడ్డారు. తెలంగాణలో బీసీ వాదం బలంగా ఉంది. గత 48 ఏళ్లుగా బీసీల హక్కులు, డిమాండ్ల సాధనకై బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బీసీల్లో చేతన్యం తీసుకువచ్చిన ఘనత కృష్ణయ్యకే దక్కింది. ఆయన పోరాటాల ఫలితంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలలు, గురుకుల కాలేజీలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ హాస్టళ్ల ఏర్పాటు కృష్ణయ్య పాత్ర కీలకం. దాదాపు 12 వేలకు పైగా ఉద్యమాలు, ఆందోళనలు, నిరసనలు, ధర్నాలను నడిపించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గడ గడలాడించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గత మాజీ సీఎం కేసీఆర్ తరువాత ఆర్.కృష్ణయ్యకే అత్యంత ప్రజాధరణ ఉందని పలు సర్వే సంస్థలు వెల్లడించాయి. 2014లో కృష్ణయ్య పై ఉన్న ఆధరణను చూసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నేటి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. కేంద్రంలోని బీజేపీ తమ పార్టీలోకి తీసుకోవాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అలాగే ఏఐసీసీ పెద్దలు సైతం కృష్ణయ్యను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆశించినా..వారి వినతిని కృష్ణయ్య సున్నితంగా తిరస్కరించారు. రాజ్యాధికారంలో వాటా సాధించడమే తన జీవిత లక్ష్యమని కృష్ణయ్య తన పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో రాజకీయ పార్టీలు అవలంభిస్తున్న వైఖరిపై బీసీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సామాజిక వర్గం ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలపై కృష్ణయ్యతో మొరపెట్టుకున్నారు. తమకంటూ ఒక రాజకీయ పార్టీ చాలా అవసరమని తీర్మానించారు. తెలంగాణలో గ్రామ గ్రామాన చైతన్యం వచ్చింది. బీసీలంతా కృష్ణయ్య నేతృత్వంలో పార్టీ ఏర్పాటు చేసి వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని భీష్మించుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలో ఉన్న బీసీలు సైతం కృష్ణయ్య నిర్ణయం కోసం వేచి చూస్తున్నారు. సమయం వచ్చినప్పుడు తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని కృష్ణయ్య చెప్పినా..విద్యార్థి, కుల, ఉద్యోగ సంఘాలు పార్టీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మరి కృష్ణయ్య ఏమి చేస్తారో వేచి చూడాల్సిందే మరి.

# ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాలో స్థానికత అంశంపై హైకోర్టు తీర్పు

●స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులేనన్న సీజే జస్టిస్ అలోక్ అరాధే
●స్థానికులు ఎవరనే అంశంపై సరైన మార్గనిర్దేశకాలు లేవన్న ధర్మాసనం



**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:** ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల ప్రవేశాల్లో స్థానికత అంశంపై తెలంగాణ హైకోర్టు గురువారం తీర్పును వెలువరించింది. స్థానికులంతా స్థానిక కోటా కింద అర్హులేనని సీజే జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం తీర్పును వెలువరించింది. స్థానికులు ఎవరనే అంశంపై సరైన మార్గనిర్దేశకాలు లేవని ధర్మాసనం పేర్కొంది. స్థానికత నిర్ధారణకు సరైన మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే ప్రవేశాలు కల్పించాలని సచించింది. కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని స్పష్టం చేసింది. ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాల్లో స్థానికత జీవోకు సంబంధించిన అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. వైద్యారోగ్యశాఖ జారీ చేసిన జీవోను పలువురు విద్యార్థులు సవాల్ చేశారు. నీట్ ప్రవేశ పరీక్ష రాసే సమయానికి విద్యార్థి వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానికుడిగా పరిగణించాలంటూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలో పేర్కొంది. సర్కారు జారీ చేసిన ఈ జీవో రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కి విరుద్ధమని పిటిషన్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఆయా పిటిషన్లపై వాదనలు విన్న సీజే ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెలువరించింది

# పక్కదారి పడుతున్న ప్రభుత్వ వైద్యం

● పేదలకు అందని ద్రాక్షగా ఖరీదైన మందులు ● స్టాక్ లేదంటూ సిబ్బంది నిర్లక్ష్య సమాధానం
● గాంధీ, ఉస్మానియా, వెల్‌నెస్ సెంటర్లతో పాటు బస్తీ దవాఖానాల్లో మందుల కొరత
● ప్రభుత్వం పై దుమ్మెత్తి సోస్తున్న రోగులు..మందుల కొరత తీర్చాలని డిమాండ్



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ప్రభుత్వ వైద్యం పక్కదారి పడుతోంది. ఖరీదైన మందులు పేదలకు అందడం లేదు. ఉమ్మడి రాష్టాంలో ఒక వెలుగు వెలిగిన గాంధీ ఆసుపత్రి, ఉస్మానియా ఆసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందడం లేదు. ఒక వైపు సీజనల్ వ్యాధులు విస్తరిస్తుండగా మరో వైపు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లభించక రోగులు లబోదిబో మంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వెల్‌నెస్ సెంటర్లలో కూడా మందుల కొరత తీవ్రంగా ఉంది. బీపీ, షుగర్ మందులతో పాటు బొటాక్స్(బీవోటీవోఎక్స్) అనే ఇంజక్షన్ లభించడంలేదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఇంజక్షన్ ఖరీదు రూ.30వేల నుంచి రూ.60 వేల వరకు వివిధ డోసుల్లో లభిస్తుంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, కార్మికులకు వెల్‌నెస్ సెంటర్లలో మెరుగైన వైద్యం అందించేలా గత కేసీఆర్ ప్రభుత్వ చర్యలు చేపట్టింది. అలాగే ప్రజలకు వైద్యాన్ని మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో గాంధీ, ఉస్మానియా, నిజాం ఇనిస్టిట్యూట్ మెడికల్ అండ్ సైన్స్, ఖోరంటి(ఫీవర్) ఆసుపత్రులతో పాటు బస్తీ దవాఖానాలు, వెల్‌నెస్ సెంటర్లలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఆయా ఆసుపత్రులకు వెళ్తున్న రోగులను డాక్టర్లు పరీక్షించి వారికి మందుల చీటిని అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ఆసుపత్రుల్లో డాక్టర్లు వ్రాసిన మందులు అందుబాటులో ఉండటం లేదు. ముఖ్యంగా ఖరైదైన మందులు అందుబాటులో ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఖరీదైన మందులకు పక్కదారి పట్టకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అడ్డుకోలేరు

జగదీష్ రెడ్డి



**తెలంగాణ బ్యూరో|ప్రతినిధి:** రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుంది. అందులో పోలీస్ వ్యవస్థ కూడా భాగం అవ్వడం దురదృష్టకరమని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొనతం దిలీప్ అక్రమ అరెస్టును ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు.కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థతను, చేతగానితనాన్ని దిలీప్ ప్రశ్నించడాన్ని రేవంత్ సర్కారు తట్టుకోలేకపోతోందన్నారు. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నించగా హైకోర్టు చీవాట్లు పెట్టినా, బుద్ధి రాలేదని మండిపడ్డారు. ఎలాగైనా దిలీప్ గొంతు నొక్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపు లోకి తీసుకున్నారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా, ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో చెప్పకుండా అరెస్ట్ చేశారు. ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కటమేనా ప్రజాపాలన అంటే? అని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చని అనుకుంటే అది మీ భ్రమే. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్భందాలు చేసినా ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత పుట్టుకొస్తారన్నారు



# సంచలనం సృష్టిస్తున్న

# సేవ్ అమెరికా

## విడుదలైన కొద్ది సేపటికే బెస్ట్ సెల్లర్ బుక్

## ప్రత్యేక ఆకర్షణగా రక్తమోడుతున్న ట్రంప్ కవర్‌పేజీ

**సంచలనాలకు.. వివాదాలకు.. దూకుడుతనానికి.. నోటికి వచ్చినట్లు మాట్లాడటానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంటారు అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. మరోసారి అమెరికాకు అధ్యక్షుడిగా ఎన్నిక కావాలన్న పట్టుదలతో ఉన్న ఆయన విపరీతంగా శ్రమిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్న ఆయన.. తాజాగా రాసిన ఆయన పుస్తకం పెను సంచలనంగా మారింది. ఆయన కొత్త పుస్తకం "సేవ్ అమెరికా" సంచలనంగా మారింది. మరిన్ని వివరాలలోకి వెళితే....**

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఆయన కొత్త పుస్తకం 'సేవ్ అమెరికా' విడుదలైన కొద్దిసేపటికే అమెజాన్లో బెస్ట్ సెల్లర్గా నిలిచింది. 92.06 డాలర్ల ధర ఉన్నప్పటికీ, 'ప్రెసిడెంట్స్ అండ్ హెడ్స్ ఆఫ్ ది స్టేట్ బయోగ్రఫీస్' జాబితాలో మొదటి స్థానంలో నిలిచింది,మొత్తం జాబితాలో 13వ స్థానంలో ఉంది. ఈ పుస్తకంలో ట్రంప్ తన అధ్యక్ష పదవీకాలం,ప్రచార సమయంలోని ముఖ్యమైన సంఘటనలను వివరించారు. జులై నెలలో పెన్సిల్వేనియాలో బట్లర్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ఓ యువకుడు కాల్పులు జరిపిన ఘటన గుర్తుంచుకుంటే,ఆ సమయంలో రక్తమోడుతున్న గాయంతో ఉన్నప్పటికీ,ట్రంప్ సత్వరంగా తేరుకుని వేదికపై పిడికిలి బిగించి'ఫైట్' అంటూ నినదించినప్పటి ఫొటో పుస్తక కవర్ పేజీపై ప్రింట్ చేశారు. 'సేవ్ అమెరికా'లో తన తొలిపాలనకు సంబంధించిన ముఖ్యఘట్టాలు పుస్తకంలో జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తరకొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్తో ఉన్న ఫొటోలను కూడా చేర్చినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది.ట్రంప్ మెటా సీఈఓ మార్క్ జుకర్బర్గ్పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్తో భేటీ గురించి సమర్థన కూడా ఈ పుస్తకంలో ఉంది.'సేవ్ అమెరికా'లో, తన గత పదవీకాలంతో పాటు, మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలనుకుంటున్నారో వెల్లడించారు.పన్నులు, అంతర్జాతీయ దౌత్యం, సరిహద్దు భద్రత వంటి అంశాలను కూడా ప్రస్తావించారు.ట్రంప్ తన సోషల్ మీడియా యాప్ 'ట్రూత్'లో ఈ పుస్తకాన్ని ప్రమోట్ చేసి, అందులోని ప్రతీ ఫొటోను తానే ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పుస్తకం హార్డ్ కవర్ పబ్లిషర్ ఇచ్చిన డిస్కౌంట్ అనంతరం %వి% 92.06 కు లభిస్తుంది. ఈ పుస్తకాన్ని విన్నింగ్ టీమ్ పబ్లిషింగ్ సంస్థ ప్రచురించింది.

ఎలాంటి పాలన అందిస్తానంటే

"తన గత పదవీకాలంతో పాటు మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలని ఆయన యోచిస్తున్నారో ఈ పుస్తకంలో పేర్కొన్నారు. 'సేవ్ అమెరికా'లో తన తొలిపాలనకు సంబంధించిన ముఖ్యఘట్టాలను పొందుపరిచారు. పన్నులు, అంతర్జాతీయ దౌత్యం, సరిహద్దు భద్రత వంటి అంశాలను ప్రస్తావించారు" అని అమెజాన్ వెల్లడించింది. ఈ పుస్తకం గురించి తన సోషల్ మీడియా యాప్ 'ట్రూత్'లో ట్రంప్ ప్రమోట్ చేసుకున్నారు. అందులో పొందుపరిచిన ప్రతిఫొటోను తానే ఎంపిక చేసినట్లు చెప్పారు. దేశభక్తులు ఈ చరిత్ర తెలుసుకోవడం తప్పనిసరనే అర్థంలో పోస్టు పెట్టారు.




### ఈ పుస్తకం దేని గురించి?

ట్రంప్ అధికారంలో ఉన్న కాలం, ఆయన అధ్యక్ష ఎన్నికల ప్రచారాలకు సంబంధించిన చిత్రాలు, చిన్న చిన్న సరదా సంఘటనలు, జ్ఞాపకాల సమాహారమే ఈ పుస్తకం. పెన్సిల్వేనియా ర్యాలీలో ట్రంప్ పై హత్యాయత్నం నుంచి బయటపడిన తర్వాత అసోసియేటెడ్ ప్రెస్ ఫోటోగ్రాఫర్ పీటర్ తీసిన ఐకానిక్ చిత్రాన్ని ఈ పుస్తకానికి ముఖచిత్రంగా పెట్టారు.

### మెర్కెల్, కిమ్ లతో..

ఈ పుస్తకం విడుదలకు ముందు దానిలోని కొన్ని భాగాలను ముందుగానే ఎంపిక చేసిన మీడియా సంస్థలకు విడుదల చేశారు. వాటిలో టైగర్ వుడ్స్, ఏంజెలా మెర్కెల్, కిమ్ జోంగ్ ఉన్ వంటి వ్యక్తులతో ట్రంప్ ఫోటోలు ఉన్నాయి. 2018లో హెల్సింకిలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో తాను జరిపిన సమావేశాన్ని ట్రంప్ ఈ పుస్తకంలో సమర్థించుకున్నారు.

ఐకానిక్ మూమెంట్స్

అమెరికా 45వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తన నాలుగేళ్ల చరిత్రను, తన తదుపరి పదవీకాలానికి ఒక దార్శనికతను ఈ పుస్తకంలో పొందుపరిచారని అమెజాన్ పేర్కొంది. సేవ్ అమెరికా"లో ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ ఐకానిక్ మూమెంట్స్ తో నిండి ఉందని పేర్కొంది. ప్రపంచ నాయకులతో చారిత్రాత్మక శిఖరాగ్ర సమావేశాల నుండి వైట్ హౌస్ నుండి స్పష్టమైన దృశ్యాల వరకు అందులో పొందుపర్చారని ప్రశంసించింది.

### 24 కోట్ల మంది అమెరికన్ల ఓట్లు

ఈ ఏడాది నవంబర్ 5న అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. దాదాపు 24 కోట్ల మంది అమెరికన్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డెమొక్రటిక్ పార్టీ నుంచి కమలా హారిస్, రిపబ్లికన్ పార్టీ నుంచి ట్రంప్ అధ్యక్ష రేసులో ఉన్నారు. ఇప్పటికే వీరిద్దరూ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మొత్తం 50 రాష్ట్రాలున్న అమెరికాలో 7 రాష్ట్రాలు ముఖ్యమైనవి. అగ్రరాజ్యానికి అధ్యక్షుడు ఎవరనేది ఈ ఏడు రాష్ట్రాలు నిర్ణయిస్తాయి. దీంతో తటస్థ ఓటర్లను తమ వైపునకు తిప్పుకునేందుకు ఇరు పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

### ఉత్కంఠ రేపుతున్న ఎన్నికలు

ప్రస్తుత అధ్యక్షుడు జో బిడెన్ అమెరికా అధ్యక్ష ఎన్నికల నుంచి వైదొలగడంతో కమలా హారిస్ రేసులోకి దిగడంతో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. కమలా హారిస్పై మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్ విమర్శలు గుప్పిస్తున్నారు. వీరితో పాటు జో బిడెన్, కమలా హారిస్ కూడా ట్రంప్పై విమర్శలు గుప్పిస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఇరు పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. స్వింగ్ స్టేట్స్ అని పిలువబడే ఈ రాష్ట్రాలు యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షుడిగా ఎవరు ఉండాలో నిర్ణయిస్తాయి. ఆ రాష్ట్రాలు అరిజోనా, జార్జియా, మిచిగాన్, నెవాడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్. దీంతో అక్కడి తటస్థ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇరు పార్టీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.

### బెస్ట్ సెల్లర్గా 'సేవ్ అమెరికా'

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రచారంలో దూకుడుగా ఉన్నారు. అతనితో పాటు తన పుస్తకం సేవ్ అమెరికా కూడా హవా కొనసాగిస్తుంది. అతని కొత్త పుస్తకం 'సేవ్ అమెరికా' విడుదలైన కొద్దిగంటల్లోనే అమెజాన్ బెస్ట్ సెల్లర్గా నిలిచింది. దీని ధర కొంచెం ఎక్కువగా 92.06డాలర్లుగా ఉన్నప్పటికీ, ఇది అమెజాన్లో 'ప్రెసిడెంట్స్ అండ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ బయోగ్రఫీస్' జాబితాలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం మీద 13వ స్థానంలో ఉంది. ఈ పుస్తకంలో ట్రంప్ తన అధ్యక్ష పదవీ కాలం, ప్రచార సమయంలోని ముఖ్య సంఘటనల గురించి వివరించాడు. జులైలో పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో ప్రచార ర్యాలీలో ఓ యువకుడు ట్రంప్ పై కాల్పులు జరిపిన ఘటన గుర్తుండే ఉంటుంది.. ఆ సమయంలో రక్తమోడుతున్నప్పటికీ ట్రంప్ త్వరగా కోలుకుని వేదికపై పిడికిలి బిగించి 'ఫైట్' అంటూ నినదిస్తున్న ఫోటో సోషల్ మీడియాతో తెగ వైరల్ అయింది. ఆ ఫోటోనే పుస్తకం కవర్ పేజీలో ముద్రించారు.

### సేవ్ అమెరికా పుస్తకానికి ట్రంప్ ప్రచారం

ట్రూత్ సోషల్ పోస్ట్ లో ట్రంప్ ఈ పుస్తకాన్ని ప్రమోట్ చేస్తున్నారు. "నా కొత్త పుస్తకం ఈ రోజు వస్తుంది! మీ కాపీ దొరికిందా? వైట్ హౌస్ లో ఉన్నప్పటి నుంచి ప్రస్తుతం అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం వరకు ప్రతి ఫోటోను ఎంపిక చేశాను. యు.ఎస్. చరిత్రపై, ముఖ్యంగా అమెరికా ఫస్ట్ పేట్రియాట్స్ కోసం ఈ పుస్తకం తప్పక ఉండాలి" అని ట్రంప్ ఆ పోస్ట్ లో రాశారు.

### 'సేవ్ అమెరికా'లో ట్రంప్ మొదటి టర్మ్ ముఖ్యాంశాలు

అప్పటి జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తర కొరియా నియంత కిమ్ లతో ఉన్న ఫోటోలు ఈ పుస్తకంలో ఉన్నాయని ఓ అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. మెటా సీఈవో మార్క్ జుకర్బర్గ్పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్తో సమావేశాన్ని సమర్థించుకుంటున్నట్లు పేర్కొంది. "తన గత పదవీకాలంతో పాటు, తాను మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలనే ఆలోచనను ఈ పుస్తకంలో పేర్కొన్నాడు. 'సేవ్ అమెరికా'లో తన తొలి పరిపాలనలోని ముఖ్యాంశాలను పొందుపరిచాడు. పన్నులు వంటి అంశాలు, అంతర్జాతీయ దౌత్యం , సరిహద్దు భద్రతను ప్రస్తావించారు" అని అమెజాన్ వెల్లడించింది. ట్రంప్ తన సోషల్ మీడియా యాప్ 'ట్రూత్'లో ఈ పుస్తకం గురించి ప్రచారం చేశారు. అందులో పొందుపరిచిన ఛాయాచిత్రాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. దేశభక్తులకు ఈ చరిత్ర తప్పక తెలుసుకోవాలనే కోణంలో పోస్ట్ చేశారు.




### రక్తమోడుతున్న ఫోటో

జులై నెలలో పెన్సిల్వేనియాలోని బట్లర్ పట్టణంలో ఎన్నికల ప్రచార సభలో ట్రంప్ ప్రసంగిస్తుండగా ఓ యువకుడు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. రక్తమోడుతున్న గాయంతో ఒక్కక్షణం నిర్ఘాంతపోయిన ట్రంప్ ఆ వెంటనే తేరుకొని వేదికపై పిడికిలి బిగించి, ఫైట్ అంటూ నినదిస్తున్న సమయంలో తీసిన ఫొటో నెట్టింట్లో విపరీతంగా చక్కర్లు కొట్టింది. ఆ దృశ్యాన్నే ఆయన కవర్ పేజ్పై వాడారు. అప్పటి జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్, ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్తో ఉన్న ఫొటోలను ఈ పుస్తకంలో పొందుపరిచినట్లు అంతర్జాతీయ మీడియా కథనం పేర్కొంది. అలాగే మెటా సీఈఓ మార్క్ జుకర్బర్గ్పై విమర్శలు, రష్యా అధ్యక్షుడు పుతిన్తో భేటీని సమర్థించుకోవడం ఇందులో కనిపిస్తుందని తెలిపింది.

### ఈ పుస్తకం కవర్ పేజీగా..

జులైలో ట్రంప్ మీద హత్యాయత్నం జరగటం..ఆయన పై జరిగిన కాల్పుల వేళ.. త్రుటిలో తప్పించుకోవటం.. తన చెవికి గాయమైనా పట్టించుకోకుండా.. రక్తమోడుతున్న గాయంతో పిడికిలి బిగించి.. ఫైట్ అంటూ నినదిస్తున్న వేళ తీసిన ఫోటోను వాడారు. ఈ ఫోటో నెట్ లోనూ తీవ్ర సంచలనంగా మారటం తెలిసిందే. ఈ పుస్తకంలో నాటి జర్మన్ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్.. ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ తో ఉన్న ఫోటోలను ఈ బుక్ లో వాడారు.

ఈ పుస్తకంలో మెటా సీఈవో మార్క్ జుకర్ బర్గ్ పై విమర్శలు.. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో భేటీని సమర్థించుకోవటం లాంటి అంశాలు ఈ పుస్తకంలో ఉన్నాయి. అంతేకాదు..తాను మరోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే ఎలాంటి పాలన అందించాలన్న అంశాన్ని ఆయన ఆలోచిస్తున్నారో.. ఆ విషయాల్ని కూడా ఈ పుస్తకంలో పేర్కొన్నారు. పాలనకు సంబంధించి పలు కీలక అంశాలపై తన అభిప్రాయాల్ని ఇందులో పొందుపర్చారు. తనతాజా పుస్తకం గురించి ట్రంప్ కు చెందిన సోషల్ మీడియా ట్రూత్ లోనూ ప్రమోట్ చేసుకున్నారు. మొత్తంగా ఎన్నికల వేళ.. ట్రంప్ పుస్తకం హాట్ టాపిక్ గా మారింది.

– సత్యగోపాల్, హైదరాబాద్



# ఆసియా టీటీ టోర్నీకి శ్రీజ

దిల్లీ: ఆసియా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్లో పోటీపడే భారత క్రీడాకారుల బృందంలో తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ చోటు దక్కించుకుంది. ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్లో ఆమె ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. పతకం గెలవకపోయినా బరిలో దిగిన తొలిసారే ప్రదర్శనతో మెప్పించింది. వచ్చే నెల 7 నుంచి కజకిస్థాన్లో ఈ ఆసియా టీటీ ఛాంపియన్షిప్ జరుగుతుంది. మహిళల జట్టులో శ్రీజతో పాటు మనిక బత్రా, ఐహిక ముఖర్జీ, దియా, సుతీర్థ ముఖర్జీ ఉన్నారు. మనిక కెప్టెన్గా వ్యవహరిస్తుంది. దిగ్గజ ఆటగాడు శరత్ కమల్ సారథ్యం వహిస్తున్న వురుషుల జట్టులో మానవ్ థాకర్, హర్మీత్ దేశాయ్, సత్యన్, మానూష్ షా ఉన్నారు. ఈ పోటీల్లో భారత క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేస్తారని ఆశిస్తున్నట్లు కోచ్ మాసిమో కాన్స్టాంటిని పేర్కొన్నాడు. పారిస్లో భారత మహిళల జట్టు తొలిసారి క్వార్టర్స్ చేరి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే.

ఇప్పుడే రిటైరవను... శరత్ కమల్: పారిస్ ఒలింపిక్స్ తర్వాత ఆటకు వీడ్కోలు పలుకుతాడని భావించిన భారత టేబుల్ టెన్నిస్ ఆటగాడు ఆచంట శరత్ కమల్ తన మనసు మార్చుకున్నాడు. ప్రొఫెషనల్ టూర్లో మరో సీజన్ ఆడాలని అనుకుంటున్నట్లు 42 ఏళ్ల శరత్ కమల్ తెలిపాడు. వచ్చేనెలలో ఆస్తానాలో జరిగే ఆసియా ఛాంపియన్షిప్లో బరిలో దిగే భారత జట్టుకు బుధవారం శరత్ కమల్ను కెప్టెన్గా ఎంపికయ్యాడు. రాబోయే 9-12 నెలలు చురుగ్గా ఆడతా. అదే సమయంలో ఐఓసీ, ఐటీటీఎఫ్లో అవకాశాలను పరిశీలిస్తున్నా. టీటీఎఫ్ఐతో కలిసి దేశంలో టేబుల్ టెన్నిస్ వ్యవస్థ నిర్మాణం.. సమాఖ్య, సాయ్ల మధ్య సమన్వయం.. కార్పొరేట్ స్పాన్సర్షిప్ల కోసం ప్రయత్నం చేయాలని భావిస్తున్నా. 2026 ఆసియా క్రీడల్లో ఆడాలా లేదా అన్నది వచ్చే ఏడాది నిర్ణయించుకుంటా అని శరత్ కమల్ పేర్కొన్నాడు.





# భారత్కు అత్యధిక పతకాలు

## జయహో హర్విందర్-ఆర్చరీలో స్వర్ణం



పారిస్ : టోక్యో ఒలింపిక్స్లో ఉత్తమంగా ఏడు పతకాలతో నెలకొల్పిన రికార్డును ఈసారి భారత అథ్లెట్లు అధిగమిస్తారనే ఆశలు రేకెత్తాయి. రెండంకెల పతకాల లక్ష్యం సాధ్యమవుతుందనే అనిపించింది. కానీ పారిస్లో ఆరు పతకాలకు పరిమితమైంది భారత బృందం. అయితే పారా అథ్లెట్లు మాత్రం గత రికార్డును అధిగమించడమే కాదు.. ఈసారి పెట్టుకున్న 25 పతకాల లక్ష్యాన్ని అందుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. టోక్యోలో 19 పతకాలతో నెలకొల్పిన రికార్డును బద్దలు కొట్టిన భారత్.. ఇంకో నాలుగు రోజులు ఆటలుండగానే పతకాల సంఖ్యను 24కు చేర్చింది. బుధవారం ఆర్చర్ హర్విందర్ సింగ్ స్వర్ణం సాధిస్తే.. షాట్పుటర్ సచిన్ ఖిలారి రజతం గెలిచాడు.

పారిస్ పారిస్లో పారా అథ్లెట్లు అంచనాలను మించిపోయారు. అయిదు రోజుల వ్యవధిలోనే అయిదు స్వర్ణాలు సహా 24 పతకాలు సాధించి అబ్బురపరిచారు. నాలుగో రోజే 20 పతకాల మార్కును అందుకుని మూడేళ్ల కిందట టోక్యోలో 19 పతకాలతో నెలకొల్పిన రికార్డును తిరగరాశారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం అర్ధరాత్రి దాటాక హైజంప్ టీ-63 విభాగంలో శరద్ కుమార్ రజతం (1.88 మీటర్లు), తంగవేలు మరియప్పన్ కాంస్యం (1.85 మీటర్లు) సాధించగా.. జావెలిన్ త్రోలో అజీత్ ఎఫ్-46 విభాగంలో రజతం (65.52 మీటర్లు), గుర్జర్ సుందర్ సింగ్ (64.96 మీటర్లు) కాంస్యం గెలిచారు. దీంతో భారత్ 20 పతకాల మార్కును అందుకుంది. మంగళవారం రాత్రి లక్ష్య అథ్లెట్ దీప్తి జీవాంజి 400 మీటర్ల పరుగు టీ-20 విభాగంలో కాంస్యం సాధించిన సంగతి తెలిసిందే. ఇక బుధవారం షాట్పుటర్ సచిన్ ఖిలారి భారత్కు 21 పతకాన్ని అందిస్తే.. హర్విందర్ 22వ పతకాన్ని సాధించి పెట్టాడు. షాట్పుట్ ఎఫ్-46 విభాగంలో ప్రపంచ ఛాంపియన్ అయిన సచిన్ 16.32 మీటర్ల దూరం గుండును విసిరి రజతం కైవసం చేసుకున్నాడు. ఈసారి ట్రాక్ అండ్ ఫీల్డ్లో భారత్కు దక్కిన 11వ పతకమిది. గ్రెగ్ స్టివార్ట్ (కెనడా) 16.38 మీటర్లతో స్వర్ణం సాధించగా.. లూకా బకోవిచ్ (క్రొయేషియా) 16.27 మీటర్లతో కాంస్యం గెలిచాడు. మహారాష్ట్రలోని కరగాని అనే గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన సచిన్కు చిన్నతనంలో రోడ్డు ప్రమాదం వల్ల ఎడమ చేతికి వైకల్యం ఏర్పడింది. ఈ ఏడాది మేలో జపాన్ వేదికగా జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్లో 16.30 మీటర్లతో ఆసియా రికార్డు నెలకొల్పి ఛాంపియన్గా నిలిచాడు. ఇప్పుడు అంతకంటే మెరుగైన ప్రదర్శనే చేసినా రజతమే దక్కింది. నేను స్వర్ణం మీదే గురి పెట్టా. కానీ అది జరగలేదు. నా ఉత్తమ ప్రదర్శనను అందుకున్నప్పటికీ నేను సంతృప్తిగా లేను. ఇంకా మెరుగ్గా విసరాల్సింది అని సచిన్ పేర్కొన్నాడు. ప్రస్తుతం భారత్ 5 స్వర్ణాలు, 9 రజతాలు, 10 కాంస్యాలు కలిపి మొత్తంగా 24 పతకాలతో పట్టికలో 13వ స్థానంలో ఉంది.

షూటింగ్, సైక్లింగ్లో నిరాశే: షూటింగ్ 50 మీటర్ల పిస్టల్ ఎస్హెచ్-1 విభాగంలో పతకాలు సాధిస్తారని అంచనాలున్న నిహాల్ సింగ్, రుద్రాంశ్లకు నిరాశ తప్పలేదు. వీళ్లిద్దరూ అర్హత రౌండ్లో విఫలమయ్యారు. 522 స్కోర్తో నిహాల్ 19వ స్థానంలో నిలవగా.. 517 స్కోర్తో రుద్రాంశ్ 22వ స్థానానికి పరిమితమయ్యాడు. సైక్లింగ్లో అర్షద్ షేక్ 11వ, జ్యోతి గదారియా 16వ స్థానంలో నిలిచారు. భవీనా ఔట్: 2020 పారాలింపిక్స్లో రజతం గెలిచిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి భవీనాబెన్ పటేల్.. పారిస్లో నిరాశపరిచింది. మహిళల క్లాస్-4 క్వార్టర్ ఫైనల్లో భవీనా 1-3తో యింగ్ జౌ (చైనా) చేతిలో పరాజయం పాలైంది.

జయహో హర్విందర్ ఆర్చరీలో స్వర్ణం

పారా ఆర్చర్ హర్విందర్ సింగ్ అదరగొట్టాడు. టోక్యో పారాలింపిక్స్లో కాంస్యానికి పరిమితమైన అతను.. పారిస్లో అద్భుత ప్రదర్శనతో స్వర్ణం సాధించాడు. బుధవారం ఆద్యంతం నిలకడగా రాణించిన అతను వురుషుల రికర్వ్ ఓపెన్ విభాగంలో విజేతగా నిలిచాడు. పారాలింపిక్స్లో పసిడి నెగ్గిన తొలి భారత ఆర్చర్ హర్విందరే కావడం విశేషం. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో హర్విందర్ 6-0తో పోలెండ్ క్రీడాకారుడు సిస్జెక్ లూకాజ్పై ఘనవిజయం సాధించాడు. అంతకుముందు సెమీస్లో హర్విందర్ 7-3తో అరబ్ అమేరి మహ్మద్ రెజా (ఇరాన్)ను ఓడించాడు. క్వార్టర్స్లో హర్విందర్.. ప్రపంచ నం.9 హెక్టర్ జులియో (కొలంబియా)ను 6-2తో ఓడించడం విశేషం. అంతకుముందు హర్విందర్ మరో రెండు విజయాలతో క్వార్టర్స్ చేరాడు. హరియాణాలోని అజిత్ నగర్కు చెందిన హర్విందర్ ఏడాదిన్నర వయసులో డెంగీ బారిన పడ్డాడు. చికిత్సల భాగంగా ఇచ్చిన సూది మందు చికిత్స వికటించడంతో అతడి కాళ్లలో సమస్య తలెత్తింది. పాదాల్లో ఇబ్బంది వల్ల అతను సరిగా నిలబడలేడు. 2012 లండన్ పారాలింపిక్స్ చూసిన సమయంలో అతడికి పారా ఆర్చర్ కావాలన్న ఆశ కలిగింది. ఆ ఆటలో నైపుణ్యం సంపాదించి 2017 పారా ఆర్చరీ ప్రపంచకప్లో పోటీపడ్డాడు. టోక్యో పారాలింపిక్స్లో అతను కాంస్యం నెగ్గాడు. 33 ఏళ్ల హర్విందర్కు చదువు మీద ఎంతో ఆసక్తి ఉంది. అతను ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ చేస్తున్నాడు.

పారాలింపిక్స్ వురుషుల క్లబ్ త్రో (ఎఫ్ 51)లో భారత అథ్లెట్లు అదరగొట్టారు. దేశానికి స్వర్ణ, రజత పతకాలను అందించారు. అదిరే ప్రదర్శనతో ధరంబీర్ సింగ్ స్వర్ణం చేజిక్కించుకోగా.. ప్రణవ్ రజతం గెలుచుకున్నాడు. ధరంబీర్ 34.92 మీటర్ల త్రోతో విజేతగా నిలిచాడు. తన అయిదో ప్రయత్నంలో అతడు ఈ ప్రదర్శన చేశాడు. ప్రణవ్ 34.59 మీటర్లతో త్రోతో రెండో స్థానంలో నిలిచాడు. సెర్బియాకు చెందిన దిమిత్రిజెవిచ్ జెల్కో (34.18) కాంస్యం గెలుచుకున్నాడు. ఈ ఈవెంట్లో పోటీపడ్డ మరో భారత ఆటగాడు అమిత్ కుమార్ ఆఖరి స్థానంలో నిలిచాడు. మరోవైపు మహిళల టీ12 100మీ పరుగులో భారత అమ్మాయి సిమ్రన్ (12.17సె) సెమీఫైనల్కు చేరుకుంది. శిష్యుణ్ని కాపాడబోయి.. పారిస్ పారాలింపిక్స్ జావెలిన్ త్రోలో రజతం గెలిచిన అజీత్ సింగ్ యాదవ్.. వికలాంగుడిగా మారడం వెనుక ఓ విషాద గాథ ఉంది. అతను రైలు ప్రమాదంలో తన శిష్యుడిని కాపాడబోయి చేతిని పోగొట్టుకున్నాడు. యుక్త వయసు నుంచే క్రీడల మీద అమితాసక్తి ఉన్న అజీత్.. గ్వాలియర్లో లక్ష్మీబాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్లో రీసెర్చ్ అసిస్టెంట్గా పని చేస్తున్న సమయంలో 2017లో తన శిష్యుడైన అన్షుమన్ సింగ్తో కలిసి జబల్పూర్లో ఓ పెళ్లికి హాజరయ్యాడు. డిసెంబరు 4న మైహర్ అనే స్టేషన్లో అజీత్, అన్షుమన్ మంచి నీళ్ల కోసం కిందికి దిగారు. కొన్ని నిమిషాలకే రైలు కదలగా.. పరుగెత్తి దాన్ని అందుకునే ప్రయత్నం చేశారు. ముందుగా అజీత్ రైల్లోకి ఎక్కేశాడు. కానీ అన్షుమన్ రైల్లోకి ఎక్కబోతూ కింద పడిపోగా.. అతణ్ని కాపాడే ప్రయత్నం చేశాడు అజీత్. ఈ క్రమంలో అన్షుమన్ ప్రమాదం తప్పించుకున్నాడు కానీ.. అజీత్ బోగీ కింద పడిపోయాడు. చేతి మీద చక్రం ఎక్కేసింది. ఆసుపత్రిలో చికిత్స అనంతరం తన చేయి తీసేశారు. తనను కాపాడే ప్రయత్నంలో గురువు చేయి పోయిందనే బాధ అన్షుమన్ను ఇప్పటికీ వెంటాడుతోంది. కానీ ఆ విషయం ఎప్పుడు ప్రస్తావించినా అజీత్ తనను హత్తుకుంటాడని.. ఇప్పుడు పారాలింపిక్స్లో రజతం గెలిచి సొంతగడ్డకు వస్తున్న అజీత్ను తాను హత్తుకునే సమయం వచ్చిందని భావోద్వేగానికి గురయ్యాడు అన్షుమన్. ముందు నుంచే క్రీడల మీద ఆసక్తి ఉన్న అజీత్.. చేతిని కోల్పోయినా మనో ధైర్యం కోల్పోకుండా ఒంటి చేత్తో జావెలిన్ సాధన చేసి పారాలింపిక్స్ స్థాయికి ఎదిగాడు. ఇప్పుడక్కడ రజతం కూడా సాధించాడు.

# సెమీస్లో ఫ్రిట్జ్, తియోఫె



పద్దెనిమిదేళ్లలో తొలిసారి ఓ అమెరికా ఆటగాడు యుఎస్ ఓపెన్ ఫైనల్లో ఆడనున్నాడు. ఆ దేశానికి చెందిన టేలర్ ఫ్రిట్జ్, ఫ్రాన్సిస్ తియోఫె సెమీఫైనల్లో తలపడనున్నారు. క్వార్టర్స్లో జ్వెరెవ్పై ఫ్రిట్జ్, దిమిత్రోవ్పై తియోఫె విజయం సాధించారు. మహిళల సింగిల్స్లో రెండో సీడ్ సబలెంక సెమీఫైనల్కు దూసుకెళ్లింది. న్యూయార్క్ అమెరికాకు చెందిన 12వ సీడ్ టేలర్ ఫ్రిట్జ్ యుఎస్ ఓపెన్ వురుషుల సింగిల్స్ సెమీఫైనల్కు దూసుకెళ్లాడు. క్వార్టర్ఫైనల్లో అతడు 7-6 (7-2), 3-6, 6-4, 7-6 (7-3)తో నాలుగో సీడ్ జ్వెరెవ్ (జర్మనీ)పై విజయం సాధించాడు. ఓ గ్రాండ్స్లామ్ టోర్నమెంట్ సెమీస్కు చేరడం ఫ్రిట్జ్కు ఇదే తొలిసారి. ఇంతకుముందు గ్రాండ్స్లామ్ క్వార్టర్స్ చేరిన నాలుగుసార్లూ ఓటమి చవిచూసిన ఫ్రిట్జ్ ఈసారి ఎంతో పట్టుదలను ప్రదర్శించాడు. పదునైన సర్వీసులు చేసిన అతడు.. మ్యాచ్లో 12 ఏస్లు సంధించాడు. 45 విన్నర్లు కొట్టాడు. అయితే 13 బ్రేక్ అవకాశాల్లో రెండింటిని మాత్రమే అతడు సద్వినియోగం చేసుకున్నాడు. మరోవైపు జ్వెరెవ్ నాలుగు డబుల్ ఫాల్ట్లు, 42 అనవసర తప్పిదాలతో దెబ్బతిన్నాడు. ఫ్రిట్జ్ సెమీస్లో సహచరుడు తియోఫెను ఢీకొంటాడు. 20వ సీడ్ తియోఫె క్వార్టర్ఫైనల్లో 6-3, 6-7 (5-7), 6-3, 4-1తో ఆధిక్యంలో ఉన్న దశలో ప్రత్యర్థి దిమిత్రోవ్ (బల్గేరియా) గాయంతో రిటైరయ్యాడు. ఇప్పటివరకు తియోఫెతో ముఖాముఖిలో 6-1తో ఫ్రిట్జే పైచేయి. 2003లో ఆండీ రాడిక్ విజయం తర్వాత ఏ అమెరికా ఆటగాడు కూడా యుఎస్ ఓపెన్ వురుషుల సింగిల్స్ టైటిల్ గెలవలేదు. ఇతర క్వార్టర్స్లో సినర్ (ఇటలీ)తో మెద్వెదెవ్ (రష్యా), డిమినార్ (ఆస్ట్రేలియా)తో డ్రేపర్ (బ్రిటన్)తలపడనున్నారు. మరోవైపు మహిళల సింగిల్స్లో రెండో సీడ్ సబలెంక (బెలారస్) అలవోకగా సెమీఫైనల్లో అడుగుపెట్టింది. ఏకపక్షంగా సాగిన క్వార్టర్ఫైనల్లో ఆమె 6-1, 6-2తో ఏడో సీడ్ జెంగ్ (చైనా)ను చిత్తుగా ఓడించింది. తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సబలెంక.. మ్యాచ్లో మూడు ఏస్లు, 16 విన్నర్లు కొట్టింది. నాలుగుసార్లు ప్రత్యర్థి సర్వీసును బ్రేక్ చేసింది. ఫైనల్లో చోటు కోసం ఆమె ఎమ్మా నవారో (అమెరికా)ను ఢీకొంటుంది. నవారో 6-2, 7-5తో బదోసా (స్పెయిన్)ను మట్టికరిపించింది. కెరీర్లో నవారోకు ఇదే తొలి గ్రాండ్స్లామ్ సెమీఫైనల్. మరో క్వార్టర్స్లో ముచోవా (చెక్) 6-1, 6-4తో హదద్ మయా (బ్రెజిల్)పై విజయం సాధించింది.

బోపన్న జోడీ ఔట్: యుఎస్ ఓపెన్లో భారత స్టార్ రోహన్ బోపన్న కథ ముగిసింది. అల్దిలా సుజియాది (ఇండోనేసియా)తో జతకట్టిన అతడు మిక్స్ డబుల్స్ నుంచి నిష్క్రమించాడు. సెమీస్లో బోపన్న, సుజియాది జంట 3-6, 4-6తో డొనాల్డ్ యంగ్-టేలర్ టౌన్సెండ్ (అమెరికా) ద్వయం చేతిలో పరాజయంపాలైంది. 44 ఏళ్ల బోపన్న ఇంతకుముందు వురుషుల డబుల్స్ నుంచి కూడా నిష్క్రమించాడు. బోపన్న, ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) ద్వయం మూడో రౌండ్లో ఓడిపోయింది.

## 37 ఏళ్లకే కాలేయ వ్యాధి.. ప్రాణాలతో పోరాడుతున్న టాప్ ఆల్రౌండర్



భారత-ఐరిష్ క్రికెటర్, టాప్ ఆల్రౌండర్ సిమీ సింగ్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. గత కొన్ని రోజులుగా కాలేయం వైఫల్యంతో బాధపడుతున్న అతడు.. పరిస్థితి విషమించడంతో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ప్రస్తుతం ఈ క్రికెటర్ గురుగ్రామ్లోని ఓ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాలేయ మార్పిడి శస్త్రచికిత్స అనివార్యమవడంతో దాతల కోసం ఎదురుచూస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 37ఏళ్ల సిమీ సింగ్ భారత్కు చెందినవాడే. పంజాబ్లోని మొహాలీలో జన్మించిన అతడు.. ఈ రాష్ట్రం తరఫున అండర్-14, అండర్-17 జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ఆ తర్వాత టీమ్ఇండియా అండర్-19లో చోటు దక్కకపోవడంతో హోటల్ మేనేజ్మెంట్ చదువుకునేందుకు ఐర్లాండ్ ()కు వెళ్లి అక్కడే స్థిరపడ్డాడు. 2006లో డబ్లిన్లోని ఓ క్రికెట్ క్లబ్లో చేరి ప్రొఫెషనల్ క్రికెట్ను మళ్లీ మొదలుపెట్టాడు. ఆ తర్వాత ఐర్లాండ్ జాతీయజట్టుకు ఎంపికై ఇప్పుడు టాప్ ఆల్రౌండర్గా నిలిచాడు. ఆ జట్టు తరఫున ఇప్పటివరకు అంతర్జాతీయంగా 35 వన్డేలు, 53 టీ20లు ఆడాడు. వన్డేల్లో 39 వికెట్లు, టీ20ల్లో 44 వికెట్లు తీశాడు. 2021లో దక్షిణాఫ్రికాపై వన్డేలో సెంచరీ సాధించాడు. ఐదారు నెలల క్రితం సిమీ ఉన్నట్టుండి తీవ్రమైన జ్వరంతో బాధపడ్డాడు. అప్పటినుంచి అతడి ఆరోగ్యం క్షీణిస్తూ వచ్చింది. డబ్లిన్లో ఎన్ని హాస్పిటళ్లు తిరిగినా కారణం తెలియరాకపోవడంతో ఈ ఏడాది జూన్ చివర్లో భారత్కు తిరిగొచ్చాడు. ఇక్కడికి వచ్చిన తర్వాత కామెర్ల బారినపడి ఆసుపత్రిలో చేరాడు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించగా.. కాలేయం చెడిపోయినట్లు తేలింది. పరిస్థితి మరింత విషమించడంతో కుటుంబసభ్యులు అతడిని సెప్టెంబరు 3న గురుగ్రామ్లోని ఆసుపత్రిలో చేర్చారు. అతడు కోమాలోకి వెళ్లే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. వీలైనంత త్వరగా కాలేయ మార్పిడి చేయాలని సూచించారు. ఇందుకు అతడి భార్య అంగీకరించి తన కాలేయంలో కొంత భాగం ఇచ్చేందుకు ముందుకొచ్చినట్లు సమాచారం.

# యూఎస్ ఓపెన్.. ప్రపంచ నంబర్ వన్కు షాక్



న్యూయార్క్: యూఎస్ ఓపెన్ 2024 ( 2024)లో ప్రపంచ నంబర్ వన్ ర్యాంకర్ ఇగా స్వైటెక్ ( )కు షాక్ తగిలింది. క్వార్టర్స్లో ఆమె ఆరో ర్యాంకర్ జెస్సికా పెగులా (అమెరికా) చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. 2022 యూఎస్ ఓపెన్ విన్నర్ అయిన స్వైటెక్.. క్వార్టర్ ఫైనల్లో తొలి నుంచీ తడబడింది. దీంతో పెగులా సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించిన జెస్సికా 6-2, 6-4తో వరుస సెట్లలో విజయం సాధించి సెమీస్కు దూసుకెళ్లింది. ఫైనల్స్లో చోటుకోసం ఆమె చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి కరోలినా ముచోవాతో తలపడనుంది.

ఇక, మరో సెమీఫైనల్లో రెండో సీడ్ అరియానా సబలెంక (బెలారస్).. ఎమ్మా నవారో(అమెరికా)ను ఢీకొట్టనుంది. ఇందులో సబలెంకను ఓడించి నవారో ఫైనల్కు చేరుకుంటే.. మరో సెమీస్లో జెస్సికా విజయం సాధిస్తే.. ఈసారి యూఎస్ ఓపెన్ ఫైనల్లో అమెరికన్లే తలపడినట్లవుతుంది. జెస్సికాకు ఇదే తొలి గ్రాండ్స్లామ్ సెమీఫైనల్.

సెమీస్కు సినర్..

మరోవైపు వురుషుల సింగిల్స్లో టాప్ ర్యాంకర్ సినర్ (ఇటలీ) సెమీస్కు చేరుకున్నాడు. క్వార్టర్స్లో మెద్వెదెవ్ (రష్యా)పై 6-2, 1-6, 6-1, 6-4తో అద్భుత విజయం సాధించాడు. ఇప్పటికే జకోవిచ్, అల్కరాస్ లాంటి ఆటగాళ్లను ఓడించిన సినర్.. ఈసారి యూఎస్ ఓపెన్లో టైటిల్ ఫేవరెట్గా ఉన్నాడు. సెమీస్లో అతడు జాక్ డ్రేపర్ (బ్రిటన్)తో తలపడనున్నాడు.

## దూకుడుగా ఆడేందుకు

# గంభీర్ స్వేచ్ఛనిచ్చాడు

శ్రీలంక సిరీస్లో తనదైన శైలిలో ఆడేందుకు కోచ్ గౌతమ్ గంభీర్ స్వేచ్ఛను ఇచ్చినట్లు యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ తెలిపాడు. తన ఆటతీరును మెరుగుపర్చుకోవడానికి దేశవాళీ టోర్నీలు కీలకమని పేర్కొన్నాడు.

తాను ఎలాంటి బెదరు లేకుండా ఆడేలా టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ సాయం చేసినట్లు యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ వెల్లడించాడు. కోచ్గా బాధ్యతలు చేపట్టిన తొలి సిరీస్లోనే గంభీర్ నుంచి జట్టుకు పూర్తి మద్దతు లభించిందన్నాడు. శ్రీలంక సిరీస్ సందర్భంగా నేను గంభీర్తో మాట్లాడాను. మీదైన శైలిలో మైదానంలో ఆడి ఆటను ఎంజాయ్ చేయండి.. మీకు అండగా ఉంటాము అని అతడు పేర్కొన్నాడు. ఆ మాటలు మాలో ఆత్మవిశ్వాసం నింపి నిర్భయంగా ఆడేలా చేశాయి అని యశస్వి పీటీఐకి వెల్లడించాడు. ప్రస్తుతం జైస్వాల్ వన్డేల్లో సత్తా చాటేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు.

సంసిద్ధతకు దేశవాళీ టోర్నీలు కీలకం

అంతర్జాతీయ మ్యాచ్లకు సిద్ధమయ్యేందుకు దేశవాళీ టోర్నీలు చాలా కీలకమని యశస్వి అభిప్రాయపడ్డాడు. దులీప్ ట్రోఫీ, బంగ్లాదేశ్ సిరీస్ల కోసం నేను నెట్స్లో చాలా శ్రమిస్తున్నాను. వ్యక్తిగత గోల్స్ కోసం కాదు.. నిలకడగా రాణించేందుకే ఇలా చేస్తున్నాను. క్రికెట్లో నిలకడగా రాణిస్తూ.. మెరుగుపడటం చాలా కీలకం. దులీప్ ట్రోఫీ, ఇరానీ ట్రోఫీ వంటి దేశవాళీ టోర్నీలు అంతర్జాతీయ మ్యాచ్ల సంసిద్ధతకు చాలా కీలకం. కీలక మ్యాచ్ల ముందు ఇలాంటి టోర్నీలు నాలో ఆత్మవిశ్వాసం నింపుతాయి. నా పరిధిలో అత్యుత్తమంగా ఆడి జట్టు విజయాలను అందించడానికి యత్నిస్తాను. దులీప్ ట్రోఫీ వంటి టోర్నీలో చాలా కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. టెస్ట్ సిరీస్ల ముందు ఇలాంటివి చాలా ఉపకరిస్తాయి అని జైస్వాల్ పేర్కొన్నాడు.



తాజాగా దులీప్ ట్రోఫీలో ఇండియా బి తరఫున బరిలోకి దిగిన జైస్వాల్ కేవలం 30 పరుగులు మాత్రమే చేసి ఇండియా ఎ బౌలర్ ఖలీల్ అహ్మద్కు వికెట్ సమర్పించుకొన్నాడు. బెంగళూరు చెన్నస్వామి స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతోంది.

## ఆపద్బాంధవుడిలా ఆదుకున్న అక్షర్ పటేల్..

# ఇండియా డి 164 ఆలౌట్



అనంతపురం: దులీప్ ట్రోఫీలో భాగంగా ఇండియా సితో జరుగుతున్న మ్యాచ్లో ఇండియా డి 164 పరుగులకు ఆలౌటైంది. అక్షర్ పటేల్ (86; 118 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్సు) తప్ప మిగతా బ్యాటర్లు రాణించలేదు. అథర్వ తైడే (4), యశ్ దూబే (10), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (9), దేవ్దత్ పడిక్కల్ (0), రికీ భుయ్ (4), శ్రీకర్ భరత్ (13) వరుసగా పెవిలియన్ బాటపట్టారు. దీంతో ఇండియా డి 48 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో అక్షర్ పటేల్ కీలక ఇన్నింగ్స్ ఆడి ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడు. శరన్ష్ జైన్ (13), అర్ష్దీప్ సింగ్ (13) పరుగులు చేశారు. విజయ్కుమార్ వైశాఖ్ (3/19), హిమాన్షు చౌహాన్ (2/222), అన్షుల్ కాంబోజ్ (2/47) ఇండియా డిని పతనాన్ని శాసించారు. మానవ్ సుతార్, హృతిక్ షోకిన్ చెరో వికెట్ పడగొట్టారు.

సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
శుక్రవారం
6 సెప్టెంబర్ 2024



# సూర్య సినిమా

## 'తండేల్' నుంచి ప్లజెంట్ బ్రాండ్- న్యూ పోస్టర్



యువ సామ్రాట్ నాగ చైతన్య 2009లో జోష్‌తో సినిమాస్‌లో అడుగుపెట్టి మోస్ట్ సక్సెస్ ఫుల్ యాక్టర్‌గా ఎదిగి, స్ట్రాంగ్ ఇంపాక్ట్ ని చూపించారు. విలక్షణమైన పాత్రలలో అనేక సూపర్ హిట్‌లను అందించిన నాగ చైతన్య తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా, నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ మూవీ తండేల్ మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో రగ్గడ్ అవతార్‌లో కనిపించిన నాగ చైతన్య తన చిరునవ్వుతో కట్టిపడేశారు. చైతు సముద్రం దగ్గర ఫిషింగ్ బోట్ మీద నిలబడి కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు ఈ సినిమాని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. నిజ జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది.



## నాని, శైలేష్ కొలను HIT: The 3rd Case అనౌన్స్‌మెంట్

డిఫరెంట్ జోనర్‌లలో వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న నేచురల్ స్టార్ నాని 'సరిపోదా శనివారం'తో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్స్‌ను కంప్లీట్ చేశారు. తన 32వ సినిమాతో మరో మైల్ స్టోన్ జర్నీ ప్రారంభించబోతున్నారు. నాని క్యారెక్టర్ పై స్నీక్ పీక్ అందిస్తూ, గ్రిప్పింగ్ గ్లింప్స్ ద్వారా HIT: The 3rd Case మూవీని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని వాల్ పోస్టర్ సినిమా,యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు.

హంటర్స్ కమాండ్ గ్లింప్స్ HIT ఆఫీసర్ మంచు పర్వతాలలో కారు నడుపుతూ, అతనిని వెంబడిస్తున్న ఇద్దరు పోలీసు ఆఫీసర్స్ తో ఇంట్రెస్టింగ్ నోట్‌తో ప్రారంభమైయింది. HIT ఆఫీసర్ దేజంర్ లో ఉన్నారని ఒక అధికారి మరొకరు హెచ్చరించడంతో టెన్షన్ బిల్డ్ అయింది. అయితే తను దేజంర్ లో లేడని, తనే డేంజర్ అని పోలీస్ ఆఫీసర్ చెప్పిన తర్వాత అర్జున్ సర్కార్ గా నాని కనిపించడం టెర్రిఫిక్ గా వుంది.




## 'గజానన'లో వరలక్ష్మీ శరత్ కుమార్ విశ్వరూపం

సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమా రాబోతోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. తాజాగా మిస్టర్ సెలెబ్రిటీ నుంచి పాటను రిలీజ్ చేశారు. ఇప్పుడు ఎక్కడ చూసినా ఆ వినాయకుడి నామస్మరణే వినిపిస్తోంది. వినాయక చవితి స్పెషల్‌గా మిస్టర్ సెలెబ్రిటీ నుంచి ఓ హుషారైన దైవ భక్తి గల పాటను రిలీజ్ చేశారు. 'గజానన' అంటూ సాగే ఈ పాటను మంగ్లీ ఆలపించారు. గణేష్ రాసిన ఈ పాటకు వినోద్ ఇచ్చిన బాణీ ఎంతో హుషారుగా అనిపించింది. ఇక ఈ వినాయక చవితి నవరాత్రుల్లో ఈ పాట మార్మోగిపోయేలా కనిపిస్తోంది.గజానన అంటూ సాగే ఈ పాటలో వరలక్ష్మీ శరత్ కుమార్ వేసిన స్టెప్పులు అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. చాలా రోజుల తరువాత వరలక్ష్మీ శరత్ కుమార్ ఇంత ఎనర్జీగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. ఈ వీడియో సాంగ్‌ని చూస్తుంటే నిజంగానే ఉత్సవం జరిగినట్టు అనిపిస్తోంది. తెరపై ఈ పాట కచ్చితంగా ఓ పండుగలా ఉండబోతోందనిపిస్తోంది.

## మోస్ట్ బ్యూటీఫుల్ '35-చిన్న కథ కాదు'



నివేద థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది."35-చిన్న కథ కాదు"సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. నేచురల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్ గా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ.. ."35-చిన్న కథ కాదు' సినిమా చూశాను. నేను ఈమధ్య కాలంలో చూసిన మోస్ట్ బ్యూటీఫుల్ తెలుగు సినిమా 35-చిన్న కథ కాదు. ప్రతి అమ్మ ప్రతి నాన్న వాళ్ళ పిల్లలని తీసుకు వెళ్ళాల్సిన సినిమా. అందరికీ పర్శనల్ గా కనెక్ట్ అవుతుంది. ఇందులో ఇరకొట్టాడు. వివేక్ తన సౌండ్ ట్రాక్ తో సినిమాని నిలబెట్టేయగలడు. ఇలాంటి సినిమాలు తను ఎక్కువ చేయాలి. నంద కిషోర్ గారిలో హానెస్ట్ వుంది. అది ఈ సినిమాలో కనిపించింది. అద్భుతమైన యాక్టింగ్ రాబట్టాడు. సృజన్ సినిమా పిచ్చోడు. ఇలాంటి సినిమాలు మరో వంద సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. ప్రతి అమ్మ నాన్న ఇది మనమే కదా అనుకుంటారు. పిల్లల్ని తీసుకొని థియేటర్స్ కి వెళ్ళండి. సెప్టెంబర్ 6న ఒక సక్సెస్ స్టోరీ చూడబోతున్నారు. అది చిన్న కథ కాదు' అన్నారు.

## 'మత్తువదలారా2'లో యాక్షన్ క్యారెక్టర్ చేశాను



బ్లాక్ బస్టర్ మత్తు వదలరాకు సీక్వెల్ గా 'మత్తువదలారా2' ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమౌతోంది. శ్రీ సింహ కోడూరి లీడ్ రోల్ లో తన సైడ్ కిక్‌గా సత్య నటిస్తున్న ఈ చిత్రానికి రితేష్ రానా దర్శకత్వం వహిస్తున్నారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్ గా నటిస్తోంది. ప్రతిష్టాత్మక బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ ఫరియా అబ్దుల్లా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

'మత్తువదలారా2' ప్రాజెక్ట్ లో ఎలా వచ్చారు? కథ విన్నప్పుడు ఏం అనిపించింది ?

'మత్తువదలారా2' ఒక థ్రిల్లర్. యాక్టర్స్ ట్రాజీడీ నుంచి కామెడీ జనరేట్ అవుతుంది.(నవ్వుతూ). కథ చాలా నచ్చింది. విన్న వెంటనే ఇమ్మిడియట్ గా ఓకే చేసేశా. మత్తువదలారా పార్ట్ 1 బిగ్ హిట్. సెకండ్ పార్ట్, ఫస్ట్ పార్ట్ కి డిఫరెంట్ గా వుంటుంది. శ్రీసింహ, సత్య క్యారెక్టర్స్ డెలివరీ బాయ్స్ నుంచి స్పెషల్ గా ఏజెంట్ గా కనిపిస్తారు,

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది ?

ఇందులో నా క్యారెక్టర్ పేరు సన్నిధి. తను కూడా ఒక స్పెషల్ ఏజెంట్. శ్రీసింహ, సత్య క్యారెక్టర్స్ పై సాఫ్ట్ కార్నర్ వుంటుంది. ఇందులో నా క్యారెక్టర్ యాక్షన్ వుంటుంది. మాచో రోల్. అది నాకు చాలా నచ్చింది. గన్స్ తో యాక్షన్ ప్లే చేయడం చాలా ఎంజాయ్ చేశా. ఈ సినిమాలో లిరిక్స్ రాయడంతో పాటు సాంగ్ పాడాను. డైరెక్టర్ రితేష్ కి ఈ ఆలోచన చెప్పినపుడు ఆయనకి చాలా నచ్చింది. అలాగే నా టీంతో సాంగ్ కొరియోగ్రఫీకూడా చేశాను.

శ్రీసింహ, సత్యలది సక్సెస్ ఫుల్ కాంబినేషన్ కదా.. ఆ కాంబోని మీరు ఎలా మ్యాచ్ చేశారు?

నేను అందరితో కలసిపోతాను. వాళ్ళ హై ఎనర్జీ పెర్ఫార్మెన్స్ కి నా క్యారెక్టర్ బ్యాలెన్స్ చేస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ కాస్త స్మార్ట్ గా వుంటుంది.

డైరెక్టర్ రితేష్ రానా గురించి ?

రితేష్ రానా చాలా క్లారిటీ వున్న డైరెక్టర్. చాలా క్రియేటివ్ ఫ్రీడమ్ ఇచ్చారు. ఆయన అంత ఫ్రీడమ్ ఇవ్వబట్టే సాంగ్ కొలాబరేషన్ సాధ్యపడింది. ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలని వుంది.

కల్కిలో రోల్ చేయడం ఎలా అనిపించింది?

చాలా ఎక్సయిటింగ్ ఎక్స్ పీరియన్స్ అది. డైరెక్టర్ నాగ్ అశ్విన్ కి థాంక్ యూ. ప్రభాస్ గారితో బిగ్గర్ రోల్ వుండే సినిమా చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీసింహ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

శ్రీసింహ వెరీ ట్యాలెంటెడ్, స్వీట్. చాలా హార్డ్ వర్కింగ్ చేస్తారు. ఆయనతో మళ్ళీ కలసి పని చేయాలని వుంది.

## వరద బాధితులకు అండగా నిలుస్తాం: చిత్ర పరిశ్రమ



ఎప్పుడు ప్రకృతి విపత్తులు సంభవించినా బాధితులను ఆదుకునేందుకు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వచ్చిన వరదల వల్ల ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. దీంతో బాధితులను ఆదుకోవడానికి సినీ పరిశ్రమ ముందుకొచ్చింది. చిత్ర పరిశ్రమలోని అన్ని విభాగాలు కలిసి సాయం చేసేందుకు నడుం బిగించారు. ఈ సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి సినీ పరిశ్రమ చేయబోతున్న యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు. ఈ సందర్భంగా ఛాంబర్ గౌరవ కార్యదర్శి దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ.."విజయవాడ, ఖమ్మంలో వరదలు రావడం వల్ల చాలా మంది బాధ పడుతున్నారు. ఇలాంటి విపత్తులు ఎప్పుడు వచ్చినా సాయం చేసేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఎప్పుడూ ముందుంటుంది. అలాగే ఈసారి కూడా ఎలాంటి సహాయసహకారాలు చేస్తే బాగుంటుంది అనేదానిపై చర్చించాము. ఫిల్మ్ ఛాంబర్ తరపున ఏపీకి రూ.25 లక్షలు, తెలంగాణకు రూ.25 లక్షలు, అలాగే తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ తరపున ఏపీకి 10 లక్షలు, తెలంగాణకు 10 లక్షలు, అలాగే ఫెడరేషన్ తరపున చెరో 5 లక్షలు విరాళంగా ప్రకటిస్తున్నాం. రెండు రాష్ట్రాల సీఎం రిలీఫ్ ఫండ్స్‌కు సంబంధించి అకౌంట్ నంబర్స్ అలాగే, ఛాంబర్ నుంచి ఒక అకౌంట్ నంబర్ ఇస్తున్నాం. సహాయం ఇవ్వాలనుకునేవారు ఈ అకౌంట్స్‌కు డబ్బులు పంపించవచ్చు" అని తెలిపారు.

## నా కెరీర్ లో ఏ సినిమాకి రానంత రెస్పాన్స్, లవ్ 'సరిపోదా శనివారం'కి వచ్చింది: జేక్స్ బెజాయ్



నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ బ్లాక్ బస్టర్ మూవీ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా, సూర్య పవర్ ఫుల్ రోల్ నటించిన ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్‌తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా సినిమాకి చార్ట్ బస్టర్ మ్యూజిక్ అందించిన సెన్సేషనల్ కంపోజర్ జేక్స్ బెజాయ్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకు న్నారు. మలయాళం, తమిళ్, హిందీ, తెలుగు భాషల్లో ఇప్పటివరకూ అర వైకి పైగా సినిమాలు చేశాను. ఏ సినిమాకి రానంత ప్రేమ, రెస్పాన్స్ ఇప్పుడు ఈ సినిమాతో వచ్చింది. కంటిన్యూగా మెసేజులు వస్తున్నానే వున్నాయి. అద్భుతంగా వుందని చెబుతున్నారు. ప్రేక్షకులని ఎంటర్ టైనర్ చేస్తే ఎంత లవ్ ఇస్తారో ఈ సినిమాతో చూశాను. ఈ సక్సెస్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. దుల్కర్‌తో చేసిన 'కింగ్ ఆఫ్ కొత్త తర్వాత ఈ సినిమా కథ విన్నాను. నాని గారికి, డైరెక్టర్ వివేక్ ఆత్రేయకి ఆ సినిమా ట్రాక్స్ నచ్చాయి. వివేక్ 'సరిపోదా శనివారం' కథ చెప్పినప్పుడు చాలా కొత్తగా ఎక్సైటింగ్‌గా అనిపిం చింది. చాలా బ్యూటిఫుల్ కమర్షియల్ లైన్ ఇది. ముఖ్యంగా విలన్ క్యారెక్టర్ ఆర్క్ వండర్ఫుల్ గా ఉంది. కథ విన్నప్పుడే అదిరిపోయిందనిపించింది. వివేక్ కన్విక్షన్ నన్ను ఎక్సయిట్ చేసింది. మొదట అనౌన్స్ మెంట్ వీడియోగా అన్ అన్ చైన్డ్ ట్రాక్ చేశాం. దానికి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అదొక సూపర్ హీరో మూడ్ వచ్చింది. తర్వాత నాని గారు, సూర్య బర్త్ డేస్‌కి రిలీజైన స్పెషల్ ట్రాక్స్‌కి కూడా చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ థీమ్స్ ఈ సినిమా ఎలా వుంటుందో ప్రజెంట్ చేశాయి. ఇవన్నీ ఆడియన్స్‌కి ముందే రిజిస్టర్ అయ్యాయి. దీంతో నా వర్క్ ఇంకా ఈజీ అయ్యింది. గరం గరం, ఉల్లాసం, సరిమప, భగ భగ నెంబర్స్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. మదర్ సెంటిమెంట్, ఫాదర్ సెంటిమెంట్, సిస్టర్ సెంటిమెంట్, విలన్ బ్రదర్స్ సెంటిమెంట్.. ఇవన్నీ చక్కగా బ్లెండ్ అయ్యాయి.

## హైడ్ న్ సిక్ ట్రయిలర్ లాంచ్



సహస్ర ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై నిశాంత్, ఎంఎన్ఓపీ సమర్పణలో.. నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డిగారి, దర్శకుడు బసిరెడ్డి రానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం హైడ్ న్ సిక్ ట్రయిలర్ విడుదల అయింది. తిరుపతి ఎస్ఐటీ కాలేజీలో ఘనంగా హైడ్ న్ సిక్ ట్రయిలర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిత్రం కాస్ట్ అండ్ క్రూ, కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత నరేంద్ర బుచ్చి రెడ్డిగారి మాట్లాడుతూ.. ఇంత మంచి అవకాశం ఇచ్చిన కాలేజీ యాజమాన్యానికి ముందుగా ధన్యవాదాలు తెలిపారు. చిత్రం అందరిని అలరించే ఓ సస్పెన్స్ అవుతుందని.. అందరూ కచ్చితంగా సెప్టెంబర్ 13న థియేటర్లో ఆదరించాలని పేర్కొన్నారు. హీరో విశ్వంత్ మాట్లాడుతూ.. హైడ్ న్ సిక్ చిత్రంతో మీ ముందుకు వస్తున్నాము అని, ఇలాంటి ఎనర్జీనే ఈ చిత్రానికి అవసరం అని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఎక్కడ చూసినా చిత్రం పట్ల చాలా పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని, ఆ వైబ్ తోనే సెప్టెంబర్ 13న థియేటర్లో కలుద్దామని.. ఈ సందర్భంగా దర్శకుడు బాసిరెడ్డి రానా, నిర్మాత నరేంద్ర బుచ్చిరెడ్డిగారి, అలాగే కాలేజీ మేనేజ్ మెంట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044